


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :138 గురువారం , సెప్టెంబర్ 04, 2025, పేజీలు -20 వెల :5/-




నేను ప్రజల వెనకే ఉన్నా
నేనెవరి వెనకా లేనన్న సిఎం రేవంత్

## పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

- ఎంపిగా గెలిపించినా పట్టించుకోని నేత
- తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందని మోసపోయాం
- గ్రీన్ ఛానల్ ద్వారా ప్రజెక్టులకు నిధులు మంజూరు
- మూసాపేట కార్నింగ్కంపెనీలో రెండో యూనిట్ ప్రారంభం
- అవకాశాలను అంది పుచ్చుకోవాలని సిఎం రేవంత్ పిలుపు

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి :

ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక ఏ కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ ఎస్సీ,ఎస్టీలకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. - మిగతా2లో

## బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

-రేపు కెటిఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది
-నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు
-కెసిఆర్ ఇది గుర్తించి ముందుకు సాగాలి
-గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త
-రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్ రీవు - మిగతా2లో



## రెండు దశాబ్దాలు పార్టీ కోసం కష్టపడ్డా

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి :

బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. - మిగతా2లో

## పేదోడి కలలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం
పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ స్థానం సంపాదించుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక

చంద్రుగొండ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, మెహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వేంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగామయి తదితరులు ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి ముందుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బచ్చల నరసమ్మ, రమణల గృహాలను ప్రారంభించి వారితో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం సభలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్వంత గృహం కల్పించేందుకు ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 2 లక్షల 5 వేల 297 ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతోందని వివరించారు.ఇప్పటికే 1 లక్ష 5 వేల లబ్ధిదారుల ఖాతాలలో నేరుగా ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయాన్ని జమ చేసినట్లు తెలిపారు.- మిగతా2లో

## కెసిఆర్ విదిలిన బాణం కవిత

-పిసిస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్,సెప్టెంబర్3:

కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు తిట్టుకుంటున్నారని టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత చెప్పిన విషయాలన్నీ వాస్తవమేనని, రాష్ట్రంలో పదేళ్లపాటు- యథేచ్ఛగా దోపిడీ జరిగిందన్నారు. పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు. వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు. కవిత ఇన్ని రోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు. అకస్మాత్తుగా ఆ బాణాన్ని హరీశ్‌రావు మీదకు తిప్పారు. అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది. కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం. కేసీఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం అని అన్నారు.

## కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

ఫోన్ ట్యాపింగంంపై ఎందుకు అడగడం లేదు

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి :



మీడియాతో మంత్రి బండి సంజయ్

కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారనికేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ - మిగతా2లో



## హరీష్ రావు, రేవంత్ కుమ్మక్కు నిజమే

-గతంలోనే తాను ఈ విషయం చెప్పా -ఇప్పుడు కవిత కొత్తగా చెప్పిందేమీ లేదు -పోచంపల్లి, నవీన్‌రావు అక్రమాలపై విచారణ జరపాలి -మీడియాతో ఎంపి రఘునందన్ రావు డిమాండ్

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి :ఆమె ఇప్పుడు మీడియాతో కొత్తగా చెప్పింది ఏం లేదని పేర్కొన్నారు. వాళ్ల పార్టీ వ్యవహారాల గురించి మాట్లాడదల్చుకోలేదని 2లో

## కెసిఆర్‌కు కూతురుకన్నా పార్టీయే ముఖ్యం

మాజీమంత్రి మల్లారెడ్డి వ్యాఖ్య

(తెలంగాణ పత్రిక) ప్రతినిది

కెసిఆర్‌కు కూతురుకన్నా, పార్టీ ముఖ్యమని, అందుకే సస్పెండ్ చేశారని భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై ఆ పార్టీ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. పార్టీని ధిక్కరించిన ఆమెపై వేటు- వేయడం సరైన నిర్ణయమేనని చెప్పారు. బోయిన్‌పల్లిలో శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. - మిగతా2లో



## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

కొరత అందుకేనని వెల్లడించిన కేంద్రం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి : యుద్ధాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందువల్లనే కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో యూరియా సరైన సమయంలో ఉత్పత్తి చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా పీడిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియాలో కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నులు సరఫరా చేయలేదు. - మిగతా2లో

## నా ఆరోగ్యం బాగానే ఉంది..



పుకార్లను నమ్మకండి..
మీడియా ముందు ప్రత్యక్షమైన ట్రంప్

న్యూయార్క్,సెప్టెంబర్3 :

ట్రంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. - మిగతా2లో

## పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన టీఆర్ఎఫ్‌కు నిధులు అందించినది వీరే

12లో



## చైనా పర్యటన బుల్లెట్ ప్రూఫ్ రైల్లో బయలుదేరిన ఉత్తర కొరియా అధ్యక్షుడు

12లో



## అఫ్గాన్‌లో 1,400కు పెరిగిన మృతుల సంఖ్య

అఫ్గానిస్థాన్‌లో సంభవించిన భారీ భూకంపం కారణంగా మరణించిన వారి సంఖ్య మంగళవారం నాటికి 1,400కు చేరుకుంది. మూడువేల మందికి పైగా గాయపడ్డారు. ఈ విషయాన్ని తాలిబాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి ఎక్స్ ద్వారా తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. - మిగతా12లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

-మొదటి పేజీ తరువాయి

బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీ-ఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు- చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు- కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీసీల అంశంపై మాట్లాడుతుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు- చిలువలు పలువలుగా ప్రచారం చేశారు. సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని చెప్పాను. దానిలో తప్పేముంది? నా తండ్రి కేసీఆర్ చిటికెన వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్నా. ఆయన స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ అని మాట్లాడా. స్వతంత్ర భారతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. చెప్పింది చెప్పినట్లు- ఆయన చేశారు. ప్రతి కులాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అది సామాజిక తెలంగాణ కాదా? నేనేమైనా తప్పు మాట్లాడానా? సామాజిక తెలంగాణ భారత రాష్ట్ర సమితికి అవసరం లేదా? భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా? బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా?సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ అవుతుందని అంటూ అనేక విషయాలన మీడియాముందుంచారు. తనపై ఎలా కుట్రలు సాగించారో సోదాహరణంగా వివరించారు. నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా.. నాకైతే అనుమానమే. హరీశ్‌రావు, సంతోష్ గురించి ఆలోచించాలని కేసీఆర్‌కు బిడ్డగా చెబుతున్నా. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న అంటూ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్‌లు భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలని కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి హరీష్ రావే కారణమన్నారు. తుమ్మడిహట్టి నుంచి మార్చిందే హరీష్ రావని అన్నారు. హరీష్ రావు మీద ఆరోపణలు వచ్చిన పాల సరఫరా, ఫామ్ హౌజ్ గురించి మరుసటి రోజే మాయం అయ్యాయని అన్నారు. ఆనో ట్రబుల్ షూటర్ కాదు...ట్రబుల్ క్రియేటర్ అని ఘాటు విమర్శలు చేశారు. మెగా కాంట్రాక్టర్‌తో పోచంపల్లి మోకిల్లాలో 750 కోట్ల విల్లా ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. ఇవన్‌ఈన గుర్తించి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఈ ఇద్దరిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పార్టీకి కూడా ఇదో హెచ్చరిక అన్నారు.

# పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

-మొదటి పేజీ తరువాయి

మహబూబ్‌నగర్ జిల్లా మూసపేటలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డల భాగస్వామ్యం లేకుండా ఏ ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని పేర్కొన్నారు. చదువు, నీళ్లు జిల్లా ప్రజలకు అందుబాటు-లో లేక వలసలు పోయారు. కృష్ణా జలాలు పక్క నుంచి వెళ్తున్నా తాగు, సాగు నీటి సమస్యలు ఉన్నాయి. సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేయలేదు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా అండగా నిలిచింది. కెసిఆర్ మహబూబ్‌నగర్ ఎంపిగా గెలిపించారని సిఎం అన్నారు. కెసిఆర్‌ను ఎంపిగా గెలిపించినా తమ ప్రాంతానికి సముచిత న్యాయం జరగలేదని సిఎం రేవంత్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పలు ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. పేరుకే పాలమూరు వర్సిటీ- అయినా.. పిజి కాలేజీగానే మిగిలింది. చదువు, ఉపాధి, నీటిపారుదలలో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలి. ప్రణాళికలు రచించుకోకపోతే జిల్లాకు శాశ్వతంగా అన్యాయం జరుగుతుంది. జిల్లాకు ట్రిపుల్ ఐటీని మంజూరు చేసుకున్నాం. 14 అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు- చేస్తున్నాం. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి జిల్లా వేదిక కాబోతోందని సిఎం స్పష్టం చేశారు.కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. ఫిర్యాదు చేస్తున్నారుని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు- రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు దశాబ్దాలు పార్టీ కోసం కష్టపడ్డా

-మొదటి పేజీ తరువాయి

రెండు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పని చేస్తే చివరకు తనకు సస్పెన్షన్ దక్కిందంటూ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత విలేకర్లతో మాట్లాడుతూ వివరణ కూడా కోరకుండా తనపై సస్పెన్షన్ వేటు- వేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో తాను పార్టీ కోసం, తెలంగాణ కోసం మాత్రమే కష్టపడ్డానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. బిడ్డను చంకన వేసుకుని వచ్చి తెలంగాణ కోసం కష్టపడడ్డానని అన్నారు. అమ్మకు కూడా దూరంగా ఉండాల్సి రావడం బాధగా ఉందన్నారు. అయితే తాను ఏ పార్టీలో చేరనన్నారు. తనకు ఏ పార్టీతో పనిలేదని కుండ బద్దలు కొట్టారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడిన తర్వాతే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానన్నారు. పార్టీని హస్తగతం చేసుకోవాలనే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని తాను అనలేదన్నారు. కేసీఆర్‌కు నష్టం చేసే పార్టీ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన శరీరం బీఆర్ఎస్ అయితే.. తన ఆత్మ జాగృతి అని అభివర్ణించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా తాను పని చేశానన్నారు. బీఆర్ఎస్‌లో తన భాగస్వామ్యం ఏం లేదా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్‌రావు, సంతోష్‌రావు భాగస్వామ్యం మాత్రమే ఉందా? అని అడిగారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్టుగా ప్రచారం చేశాయని మండిపడ్డారు. కేసీఆర్ దగ్గరకు వెళ్తే గన్‌మెన్లు తనను అడ్డుకున్నట్టు రాయించారన్నారు. లేఖ లీక్ చేసిన వ్యక్తులపై ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ బీఆర్ఎస్ అగ్రనేతలను ఆమె ప్రశ్నించారు. పార్టీ తనపై సస్పెన్షన్ వేటు- వేయడంతో.. తన పుట్టింటికి వెళ్లే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో తనకు అమ్మ అంటే చాలా ఇష్టమన్నారు. ఆమెను కలవ లేక పోతున్నట్లు కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

# పేదోడి కలలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

-మొదటి పేజీ తరువాయి

లబ్ధిదారులకు మొత్తం రూ. 5 లక్షలు నాలుగు విడతల్లో మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.గతంలో వైఎస్ఆర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహాలు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ తర్వాత పది సంవత్సరాల పాటు ఆగిపోయిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం సన్నబియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. నూతన గృహప్రవేశాల సందర్భంగా గ్రామంలో అడుగుపెట్టగానే చిరు జల్లులు కురవడం దేవుని ఆశీర్వాదాలుగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. బెండలపాడు గ్రామానికి మొత్తం 312 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దామచర్ల బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చైతన్యానికి మారుపేరు ఇది ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సమావేశం కాదు..పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సభ .ఆనాడు పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇందిరాగాంధీ రోటీ, కప్డా ఔర్ మకాన్ నినాదం తీసుకున్నారు. వైఎస్ హయాంలో పేదోడి సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు పదేళ్లలో 25 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిది హనుమాండ్ల గుడి లేని గూడెం, గ్రామం ఉందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవు ఎన్నికల సమయంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చాం ఇందిరమ్మ రాజ్యంలో ఆ హామీని నెరవేరుస్తున్నాం పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని గృహ నిర్మాణ శాఖ బాధ్యత పొంగులేటి శ్రీనన్నకు ఇచ్చాం సరిగ్గా పని చేసే మంత్రి ఉండాలని ఆయనకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలు అప్పగించాం నా అంచనా తప్పలేదు.ఆయన శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు ధరణిని బొందపెట్టి భూభారతిని తెచ్చినా పేదోడి సొంతింటి కలను నిజం చేసినా సమర్థవంతంగా చేశారు పేదోడి సొంతింటి కలను నిజం చేయడంకంటే సంతోషం మాకు ఇంకేం ఉంటుంది పేదరికం మాకు ఎక్స్ కర్షన్ కాదు.. అది మా జీవన విధానం పేదరికాన్ని పారద్రోలడమే మా ప్రభుత్వ లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ స్థానం సంపాదించుకున్నారు రేషన్ కార్డులు ఇచ్చాం.. రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం లక్ష కోట్లు దోచుకున్నాయన కుటుంబ సభ్యులు ఒకరికొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు బావ, బామ్మర్ది, అన్న చెల్లి ఇంటిల్లిపాది ఎవరికి వారు కత్తులు బల్లాలు తీసుకుని వీపులో పొడుచుకుంటున్నారు ఎంత సంపాదిస్తే ఏం లాభం.. దోపిడీకి సొమ్ము వాళ్ల కుటుంబంలో చిచ్చు పెట్టింది ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు.. వాళ్లు వాళ్లు కొట్టుకుని మన పేర్లు తీసుకున్నరు మేమేదో వాళ్ల వెనక, వీళ్ల వెనక ఉన్నామని అంటున్నారు 2023 లోనే ఆ కాల నాగును కట్టెతో కొట్టి చంపేశా..ఇప్పుడు ఆ చచ్చిన పామును చంపాల్సిన అవసరం నాకుందా? బీఆరెస్ అనే కాలకూట విషం ఉన్న కాలనాగును ప్రజలు డిసెంబర్ 3, 2023 న బండరాయితో మోది బొంద పెట్టారు.మీ పంపకాల్లో పంచాయతీ వస్తే కుటుంబ పెద్ద దగ్గరకు వెళ్లండి తెగకపోతే కులపెద్ద దగ్గరికి పోండి అక్కడ కూడా తెగకపోతే మంత్రగాడి దగ్గరకు పోండి అంతే తప్ప మీ కుటుంబ పంచాయతీలో మమ్మల్ని లాగకండి మాకు రేషన్ కార్డులు ఇచ్చే పని ఉంది.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే పని ఉంది.. సన్న బియ్యం ఇచ్చే పని ఉంది. మన తలరాతను మార్చేది విద్య ఒక్కటే.. విద్య మాత్రమే మన జీవితాలను బాగుచేస్తుంది 20 వేల కోట్లు పాఠశాలల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నాం 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం ప్రతీ నియోజకవర్గంలో ఒక ఏటీసీ ఏర్పాటు చేసే బాధ్యత నాది చదువుకోండి.. చదువుకు ఏం కావాలో నన్ను అడగండి ఎవరో సాయం చేయాలని ఎదురుచూసే స్థాయి నుంచి ఒకరికి సహాయం చేసే స్థాయికి ఎదగాలి ఆ స్థాయికి ఎదగాలంటే చదువుకోవాలి కీలక శాఖలన్నీ ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి ఖమ్మం జిల్లా ప్రాధాన్యత ఎప్పుడూ తగ్గదు పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది.. పేదోడి సొంతింటి కలను నిజం చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్ ఐఎఎస్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, ట్రైనింగ్ కలెక్టర్ సౌరభ్ శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి లబ్ధిదారులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# కెసిఆర్‌కు కూతురుకన్నా పార్టీయే ముఖ్యం

-మొదటి పేజీ తరువాయి

కేసీఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదు.. ఆయనకు పార్టీయే ముఖ్యం. దేశవ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలో జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి కోసం పార్టీని ఆయన నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సీబీఐ మాత్రమే కాదు.. ఎవరూ ఏమీ చేయలేరు. సీబీఐ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనుకోవడం సరికాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండటం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోందని మల్లారెడ్డి విమర్శించారు.

# కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

-మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐతో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కేసీఆర్ బిడ్డ రాజీనామా చేస్తే ఏమవుతుందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఎం? చేయకపోతే ఎం? అంటూ అభిప్రాయపడ్డారు. పార్టీ అంతర్గత వ్యవహారాన్ని కావాలనే బయటకు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిని డైవర్ట్ చేయడానికే.. తెరపైకి కవిత అంశం తీసుకు వచ్చారని కేంద్ర మంత్రి సంజయ్ విశ్లేషించారు. కవిత ఎపిసోడ్‌తో తెలంగాణకు ఏమైనా లాభం ఉందా? అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

# హరీష్ రావు, రేవంత్ కుమ్మక్కు నిజమే

-మొదటి పేజీ తరువాయి

జడ్పీ అధ్యక్షుడిగా నన్ను ఎవరు ఓడించారో గతంలో కేసీఆర్‌కు చెప్పాను. ఆరోజు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో ఇబ్బందిపెట్టాలని చూసినట్లు- గతంలోనే చెప్పా. కవిత ఇంకా వేరే విషయాలు కూడా మాట్లాడితే బాగుండేది. ఆమె మాటలతో భారత రాష్ట్ర సమితి అవినీతి పునాదుల మీద విస్తరించబడిందని తేలింది. మళ్లీ వచ్చే ఎపిసోడ్‌లో భారత రాష్ట్ర సమితి పెద్దలు చేసిన అవినీతిని బయటపెడితే బాగుంటుంది. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాల మీద మీరు పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని రఘునందన్‌రావు కవితను ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో తాజాగా చోటు- చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు. మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉండేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హోదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్‌మెంట్లు చేసేవారన్నారు.

# విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

-మొదటి పేజీ తరువాయి

ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారు. అన్ని పంటలకు సెప్టెంబర్‌లో యూరియా చివరి కోటా వేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల భారీ వర్షాల వల్ల ఆరేడు జిల్లాల్లో అన్ని శాఖల్లో తీవ్ర నష్టం సంభవించింది. రాష్ట్రంలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు దెబ్బతిన్నాయి. చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఆయిల్‌పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారంతో తమకు సంబంధం లేని వ్యవహారం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం వ్యవహారాన్ని సీబీఐ విచారణకు ఇచ్చినట్లు- తెలిపారు. ఏది ఉన్నా.. వాళ్లే చూసుకుంటారన్నారు. ఇదిలావుంటే ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ. 25000 కనీస మద్ధతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి విజ్ఞప్తి.చేశారు. తెలంగాణలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ యంత్రాలపై, మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జిఎస్టీని మినహాంచాలని విజ్ఞప్తి చేశారు. పాస్పరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలని మంత్రి తుమ్మల కోరారు.

# నా ఆరోగ్యం బాగానే ఉంది..

-మొదటి పేజీ తరువాయి

వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు. తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు. చాలా రోజుల తర్వాత మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చిన ట్రంప్‌ను కొంతమంది రిపోర్టర్లు ఆయన ఆరోగ్యంపై ప్రశ్నించారు.మీరు చనిపోయారని సోషల్‌మీడియాలో వార్తలు వచ్చాయి.' వాటి గురించి తెలుసా అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ.. అవునా, నేను చనిపోయానని వార్తలు వస్తున్నాయా? నాకు తెలియదు అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. అవన్నీ వట్టి పుకార్లే అని అని గుర్తించారుగా అని సమాధానం ఇచ్చారు. ఈ వీకెండ్‌లో చాలా ఆరోగ్యంగా ఉన్నానని, వర్జీనియా గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడానని చెప్పారు. అంతేకాదు 'ట్రూత్' సోషల్‌లో శనివారం నుంచి సోమవారం వరకు 90కి పైగా పోస్టులు కూడా చేశానని వివరించారు. రెండు రోజుల పాటు- తాను ఎలాంటి మీటింగ్‌లు పెట్టలేదని అందుకే ఇలాంటి వదంతులు వచ్చాయని పేర్కొన్నారు. గత వారంలో చాలా ప్రెస్‌మీట్‌లు పెట్టాను.. అవన్నీ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత రెండు రోజుల పాటు- మీటింగ్‌లు పెట్టకపోవడంతో ఏదో జరిగిందని అనుకున్నారని వివరించారు. ఇక గత అధ్యక్షుడు జో బైడెన్‌ను కూడా ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. బైడెన్ అయితే నెలల తరబడి పబ్లిక్ మీటింగ్‌లు పెట్టకుండా ఉండేవాడని.. అయినా ఎవరూ ఆయన ఆరోగ్యం గురించి ఏమీ అనలేదని అన్నారు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదని చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై వైట్‌హౌస్ వైద్యులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. ట్రంప్ చేతిపై కనిపిస్తున్న మచ్చకు ఆయన తీసుకుంటు-న్న ఆస్పిరిన్ మందే కారణమని తెలిపారు. హ్యాండ్‌షేక్ ఎక్కువగా ఇవ్వడం వల్ల ఆయనకు ఆ మచ్చలు వస్తాయని అవి మళ్లీ మాయమవుతాయని పేర్కొన్నారు. ఇక క్రానిక్ వీనస్ ఇన్‌సఫీషియన్సీ కారణంగా ఆయనకు కాళ్ల వాపులు వచ్చాయని చెప్పారు. అవన్నీ సర్దుకున్నాయని చెప్పారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్

-ఆధునిక వసతులతో..విశాలమైన ప్రాంగణాలతో నూతన

-ఆడిటోరియం, ఇంజనీరింగ్ భవనం

-ఒకే భవనంలో నాలుగు ఇంజనీరింగ్ శాఖలు.

-త్వరలో సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు..

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక:

ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరులో ఆధునిక వసతులతో.. విశాలమైన ప్రాంగణాలలో శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో 16 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న పీవీ నరసింహారావు ఆడిటోరియం, రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఇంజనీరింగ్ బిల్డింగ్ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏకీకృత భవనంలో సేవలు అందించేలా..పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి, గ్రామీణ నీటిపారుదల శాఖల కార్యాలయాల కోసం రెండు కోట్ల రూపాయలతో జి ప్లస్ వన్ పద్ధతిలో ఐదువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపడుతున్న భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్





శాఖలకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట ఒకే భవనంలో ప్రజలకు సేవలు అందిస్తాయని తెలిపారు. 16 కోట్ల రూపాయలతో అత్యాధునిక వసతులతో నిర్మిస్తున్న పీవీ నరసింహారావు ఆడిటోరియం నిర్మాణ పనులను ఎమ్మెల్యే జీఎంఆర్ పరిశీలించారు. నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో సభలు, సమావేశాలు, సమీక్ష సమావేశాలు, సదస్సులు నిర్వహించుకునేందుకు వీలుగా రెండు అంతస్తులో ఆధునిక వసతులతో ఆడిటోరియం నిర్మిస్తున్నామని తెలిపారు. ఒకేసారి రెండు అంతస్తుల్లో రెండు వేల మంది ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఆడిటోరియం ఎదురుగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ ఆడిటోరియం నియోజకవర్గానికి తలమానికంగా మారుతుందని తెలిపారు. అనంతరం గౌతమ్ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పరిశీలించారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అనుగుణంగా నూతన భవనం నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెల రోజుల్లోగా ఆడిటోరియం, ఇంజనీరింగ్ భవనం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం డిఈ సురేష్, నీటిపారుదల శాఖ డి ఈ రామస్వామి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్,. డిఈ కృష్ణవేణి, ఏఈ శివకుమార్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దండుగుల స్వామి జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3:

గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంఘం అధ్యక్షులు, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, దండుగుల స్వామి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే అభిమానులు, అనుచరులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని దండుగుల స్వామి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్,



మాజీ కార్పోరేటర్ సుజాత లను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ దండుగుల స్వామికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దండుగుల స్వామి మాట్లాడుతూ –



“తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని, వడ్డెర సంఘం అభివృద్ధికి, ప్రగతి నగర్ లో మౌలిక వసతుల మెరుగుదల, స్థానిక సమస్యల పరిష్కారానికి తన కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# కేసీఆర్ నిర్ణయం చారిత్రాత్మకం

-కేసీఆర్ ధైర్య నిర్ణయానికి స్వాగతం బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూం సెప్టెంబర్ 3:

బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలు ఎవరు చేసినా ఉపేక్షించబోమని మరోసారి నిరూపించారని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న కీలక నిర్ణయాన్ని బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతిస్తున్నాయని బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రశంసిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ, గత కొద్దిరోజులుగా పార్టీకి ప్రతికూలంగా మారుతున్న పరిణామాలు, ముఖ్యంగా ఎమ్మెల్సీ కవిత ప్రవర్తన వలన నాయకులు, కార్యకర్తలు అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు. పార్టీకి నష్టం కలిగించే వ్యక్తి ఎవరైనా ఉపేక్షించేది లేదని నిరూపిస్తూ కేసీఆర్ తీసుకున్న ఈ ధైర్య నిర్ణయం ప్రతి ఒక్క కార్యకర్తలో నూతనోత్సాహం నింపిందని ఆయన అన్నారు. ఉబీఆర్ఎస్ అనేది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అని, ఈ పార్టీ వెనుక 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు బలమైన సైన్యంలా ఉన్నారని వివేకానంద్ స్పష్టం



చేశారు. కేసీఆర్ గతంలోనే తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా క్షమించబోమని స్పష్టంగా చెప్పారని, ఆ మాటకు నిలబెట్టుకున్నట్టే పార్టీ కంటే ఎవరూ గొప్పవారు కాదని ఈ నిర్ణయం మరోసారి నిరూపించిందని గుర్తుచేశారు. కన్నకూతురు కంటే పార్టీ కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రతి కార్యకర్త గుండెను హత్తుకునేలా ఉందని వివేకానంద్ అన్నారు. ఇది ప్రతి ఒక్కరిని పార్టీ చుట్టూ మరింతగా ఐక్యమవ్వడానికి ప్రేరణనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన కేసీఆర్, ఈ రోజు పార్టీ ప్రతిష్ట కోసం కన్నబిడ్డను కూడా వదులుకోవడంలో వెనుకాడలేదని ఎమ్మెల్యే కొనియాడారు. నాయకత్వం అంటే పదవి కాదు, త్యాగం అని, ఈ రోజు కేసీఆర్ తీసుకున్న నిర్ణయం ఆయనను మరింత గొప్ప నాయకుడిగా నిలబెట్టిందని వివేకానంద్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవిష్యత్తుపై ఎలాంటి సందేహం అవసరం లేదని, కేసీఆర్ నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ప్రజలే పార్టీకి శక్తి, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, కేసీఆర్ తీసుకున్న ఈ ధైర్య నిర్ణయం భవిష్యత్తులో బీఆర్ఎస్‌ను మరింత కట్టిపడేస్తుందని ఎమ్మెల్యే వివేకానంద్ స్పష్టం చేశారు.

# పాలజ్ కర్ర గణపతిని దర్శించుకున్న బీజేపీ ఎమ్మెల్యే దన్ పాల్

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక)

తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో కొలువుదీరిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాలజ్ కర్ర గణపతిని ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ దర్శించుకొన్నారు.. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.. ఈ సందర్భంగా సార్వజనిక్ గణేష్ మండలి ఆలయ పూజరులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే దన్ పాల్ మాట్లాడుతు కర్ర గణపతి ఆలయం నేటికీ ఎన్నో తరాలుగా భక్తుల నమ్మకానికి కేంద్ర బిందువుగా నిలుస్తుందని చెప్పారు. ఏడు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పవిత్ర క్షేత్రం భక్తుల ఆకాంక్షలను కోరికలను తీరుస్తుందని అన్నారు.. పాలజ్ ప్రాంతంలో



ఏడు దశబ్దాల క్రితం విషవ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే నిర్మల్ జిల్లా కొయ్యబొమ్మల కళాకారుడుచే ఒకే చెక్కతో గణపతి తయారు చేసి పూజించడం అది దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందడం గర్వకారణం అని చెప్పుకొచ్చారు.. కర్ర గణపతి ఆలయానికి గొప్ప చరిత్ర ఉందని అన్నారు గణపతిని 11 రోజులు భక్తి శ్రద్దలతో పూజిస్తే ఎటువంటి విషవ్యాధులు దరికి చేరవణి ప్రజల విశ్వాసం అన్నారు. ప్రజలు భక్తి శ్రద్దలతో కర్రగణపతిని



పూజించి నిమజ్జనం చేయకుండా ఊరేగించి ఒక గదిలో భద్రపరచడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కర్ర గణపతి ఆశీర్వాదంతో దేశ రాష్ట్ర ప్రజలదరు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని రైతులకు అనుకూల వర్షాలు పడి పాడి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## హెూప్ న్యూరో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తలారి కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు



సంగారెడ్డి సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి పట్టణంలోని హెూప్నూరు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తలారి కృష్ణమూర్తి సార్ గారి జన్మదిన సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని మంగళవారం సాయంత్రం చౌరస్తాలో గల హాస్పిటల్ లో శాలువా పూలమాలతో సత్కరించడం జరిగినది. వట్టిపల్లి మండలం తిరు గ్రామానికి చెందినటువంటి బి ఆర్ ఎస్ మండల ప్రెసిడెంట్ మరియు కేరళ యువకులు పాల్గొనడం జరిగినది. డాక్టర్ కృష్ణమూర్తి గారికి శుభాకాంక్షలు తెలిపి పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని తెలిపారు. కృష్ణమూర్తి డాక్టర్ గారు అనేక ఉచిత పథకాలతో క్యాంపులు పెట్టి ప్రజలలో ఒక రకమైన డాక్టర్గా పేరుపొందినటువంటి కృష్ణమూర్తి గారిని సత్కరించడం మంచిదనే భావిస్తున్నట్లుగా వారు తెలిపారు. ప్రతి మండలంలో ఇలాంటి డాక్టర్లు ఉంటే మండలం బాగుపడుతుందని తెలిపారు.

## జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గడ్డం నాగరాజు

భువనగిరి టౌన్ తెలంగాణ పత్రిక ప్రతినిధి:

జాతీయ మానవ హక్కుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరు మండలానికి చెందిన గడ్డం నాగరాజు నియమిస్తూ జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన



జాతీయ అధ్యక్షులు ఎండి యాసీన్ రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మానవ హక్కుల కోసం నిరంతర కృషి చేస్తానని తెలిపారు.

## సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించిన టి జి ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలారెడ్డి



సంగారెడ్డి సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:

సంగారెడ్డి ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో వాసవి మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని బుధవారం టి జి ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలారెడ్డి, అదనపు కలెక్టర్ మాధురి ఆవిష్కరించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళా కళాశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించడం గర్వంగా ఉందని మా ఇల్లు సంస్థ వాసవి వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. విద్య రంగంలో ఇలాంటివి కూడా వాసవి మాయలో సమస్త వారు ఏర్పాటు చేయడం సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం విద్యార్థులకు మెరుగైన సేవలు అందించడంలో ఒక భాగమని ఆమె తెలిపారు. మంచి ఆలోచనలతో మంచి మంచి ప్రోగ్రామ్స్ చేయడం వంటి వాసవి మ ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ మాధురి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి మాయలు సంస్థ వ్యవస్థాపకులు తోపాజీ అనంత కిషన్, కార్యదర్శి పుల్లూరి ప్రకాష్, సహకార కార్యదర్శి తో పాజి హరీష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలి

-జిల్లా పాలనాధికారి: వెంకటేష్ ధోత్రె

వాంకిడి సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను వెంకటేష్ ధోత్రె మంగళవారం సందర్శించి పాఠశాల రికార్డులను ఇతర రికార్డులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో



ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, తరగతి గదులు పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా పరిశీలించారు. పిల్లలకు , మెను ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వంట వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. జిల్లా గిరిజన శాఖ అధికారి రమాదేవి మండల నయబ్ తహశీల్దార్ రాం లాల్ , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదానం



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక:

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్‌లో శ్రీ కోదండ రామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను 26 సంవత్సరాలుగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు బిజెపి డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్ తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా స్థానికుడు భరత్ గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా నర్సింగ్ గౌడ్ మాట్లాడుతూ, ఉత్సవాలను కాలనీవాసుల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ నెల 6న 9వ రోజు వివిధ కళాబృందాల సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలతో గణనాథుడి శోభాయాత్ర ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలకు గత 26 సంవత్సరాలుగా సహకరిస్తున్న కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మీయ సమ్మేళనానికి బయలుదేరిన బిజెపి శ్రేణులు

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3:



బుధవారం రోజున నిర్వహించిన భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనానికి మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో తరలి వెళ్లిన కథలాపూర్ మండల పోలింగ్ బూత్ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు,నాయకులు, కార్యకర్తలు....

## ముమ్మరంగా కొనసాగుతున్న రోడ్డు పనులు

మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, "తెలంగాణ పత్రిక" సెప్టెంబర్3:



జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామం నుంచి కవ్వాల్ గ్రామం వరకు ప్రధాన రహదారిపై రోడ్డు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా గుంతలమయంగా మారిన ఈ రోడ్డుపై ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డు మరమ్మతులు చేపట్టడం వల్ల ప్రయాణికులకు ఉపశమనం కలగనుంది. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ 10 గ్రామాలను కలుపుతూ సుమారు 10 కిలోమీటర్ల దూరం ఉన్న రోడ్డు నిర్మాణం చేపడుతామని ఉమ్మడి పాలకులు అనేకసార్లు హామీలు ఇచ్చి నెరవేర్చలేకపోయారు. ఈ కష్టాల నుంచి ప్రజలను గట్టెక్కించడానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రత్యేక కృషి చేశారు. రోడ్డు నిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టేందుకు అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరువతో ఈ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ 10 గ్రామాల రవాణా కష్టాలు తీరనున్నాయి. ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

## నేడు 4 వా తేదీ సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించనున్నారు

సంగారెడ్డి సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:



సంగారెడ్డి జిల్లాలో అందోల్ నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించనున్నారు. చౌట్కూర్ మండలం సుల్తాన్పూర్, అందోల్ మండలం నేరేడు గుంట గ్రామాల్లో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేస్తారు, ఈ భవన నిర్మాణాలకు 2.60 కోట్ల నిధులు మంజూరైనట్లు క్యాంపు కార్యాలయంలో బుధవారం తెలిపారు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ

సంగారెడ్డి సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:




సంగారెడ్డి జిల్లారాయికోడు మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద నూతనంగా రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు బుధవారం పంపిణి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్, ఎమ్మార్వో ఆశాజ్యోతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యేసయ్య, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, దేవాలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, వైస్ చైర్మన్ భీమన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, రాష్ట్ర నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.500 కోట్లతో సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు సుందరీకరణ

-పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్.

సంగారెడ్డి సెప్టెంబర్ 03(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....





సుందరీకరణ పనులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన హెచ్ఎండిఏ అధికారులు. ఏడాదిలోపు పనులు పూర్తిచేయాలని నిర్ణయం. మహబూబ్ సాగర్ సుందరీకరణ పనులకు త్వరలో ముఖ్యమంత్రితో శంకుస్థాపన: నిర్మల జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్. సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు సుందరి కరణ పనులను 500 కోట్లతో చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. బుధవారం సంగారెడ్డి కలెక్టర్ ఛాంబర్ లో టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, లతో కలిసి మహబూబ్ సాగర్ చెరువు సుందరీకరణ పనులపై హెచ్ఎండిఏ, మున్సిపల్ నీటిపారుదల శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ సాగర్ చెరువులో చేపట్టబోయే సుందరీకరణ పనులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ హెచ్ఎండిఏ అధికారులు ప్రదర్శించారు. రూ . 500 కోట్లతో మెహబూబ్ సాగర్ చెరువును అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్టును రూపకల్పన చేసినట్లు కలెక్టర్కు హెచ్ఎండి అధికారులు వివరించారు. సుందరీకరణలో భాగంగా మహబూబ్ సాగర్ చెరువు మధ్యలో భారీ శివుడి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో నుండి వచ్చే డ్రైనేజీ వాటర్ నేరుగా మహబూబ్ సాగర్ చెరువులోకి కలవకుండా రానున్న 25 సంవత్సరాలకు సరిపోయేలా 23.5 %ఎశ్రీఎ% ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేసేలా డిజైన్ సిద్ధం చేసినట్లు కలెక్టర్కు హెచ్ఎండి అధికారులు వివరించారు. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు .మహబూబ్ సాగర్ చెరువు నీటి నాణ్యతను పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు . మహబూబ్ సాగర్ చెరువును టూరిజం, రిక్రియేషన్ సెంటర్ గా తీర్చిదిద్దాలన్నారు. హైవే నుండి ఐఐటి పక్కనుండి మహబూబ్ సాగర్ చెరువు వరకు 100 ఫీట్ల లింక్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్కు నిర్మలా జగ్గారెడ్డి వివరించారు. ప్రాజెక్టు రెండో దశలో 265 కోట్లతో డిసిల్టింగ్ చేసేలా ప్రణాళిక ఉందని హెచ్ఎండి అధికారులు తెలిపారు. చెరువు మధ్యలో ఉన్న సోమేశ్వరాలయం ను అభివృద్ధి చేయనున్నట్లు మెహబూబ్ సాగర్ కట్ట వెడల్పు సైక్లింగ్ ట్రాక్ రెండు లైన్ల బిటి రోడ్డు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. చెరువు మధ్యలో రూ.20 కోట్లతో భారీ శివుడి విగ్రహం ఏర్పాటు కట్ట నుండి విగ్రహం వరకు కేబుల్ బ్రిడ్జి ఏర్పాటు చేయనున్నట్లు చెరువు మధ్యలో వాచ్ టవర్ ను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మహబూబ్ సాగర్ చెరువు సమీపంలో ఉన్న సంగమేశ్వర ఆలయం ను రూ.9 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. సుందరీకరణలో భాగంగా రెండో దశ పనులలో చెరువులో ఐలాండ్ లు, వాటర్ థీమ్ పార్క్, బోటింగ్ డెక్ ల ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. రూ.9 కోట్ల తో బతుకమ్మ ఘాట్, చిల్డ్రన్ ప్లే ఏరియా ఏర్పాటుకు ప్రాజెక్టులు రూపకల్పన చేసినట్టు అధికారులు వివరించారు. వికలాంగులు వయోవృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

త్వరలో ముఖ్యమంత్రితో మహబూబ్ సాగర్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన: నిర్మల జగ్గారెడ్డి, టీ జి ఐ సి చైర్మన్. రూ .500 కోట్లతో చేపట్టబోయే మహబూబ్ సాగర్ చెరువు సుందరీకరణ పనులకు త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ౦– మహబూబ్ సాగర్ చెరువు అభివృద్ధి కోసం లాండ్ ఆక్విజేషన్ కోసం రైతుల నుండి భూమిని తీసుకునే సమయంలో ప్రైవేట్ మార్కెట్ రేట్ ను పరిగణలోకి తీసుకొని ప్రతి పనులు సిద్ధం చేయాలని సంగారెడ్డి ఆర్డీవోకు సూచించారు. సమీక్ష అనంతరం కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి సాగర్ చెరువును టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లు మహబూబ్ సాగర్ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా కట్టపై తిరుగుతూ కలెక్టర్ కు గతంలో తాను చేసిన అభివృద్ధి పనులను జగ్గారెడ్డి వివరించారు గతంలో నిధులు లేకుంటే తన సొంత నిధులు 50 లక్షల రూపాయలతో మున్సిపల్ డ్రైనేజీ వాటర్ కలవకుండా సోమేశ్వర ఆలయం చేరుకునేలా రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు కలెక్టర్కు జగ్గారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ,ప్రజాప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు

# రైతులకు నష్టపరిహారం ప్రకటించకుంటే ఉద్యమిస్తాం

-రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పురు భూమయ్య

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక):





అఖిల భారత రైతు కూలీ సంఘం ఏ ఐ కే ఎం ఎస్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాలూర మండలంలో నేతలు పర్యటించారు. మంజీరా పరివాహక ప్రాంతమైన ఖాజాపూర్, హున్స , మందన్న గ్రామాలలో వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల మూలంగా జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతులతో పంట నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. భారీ వరదల మూలంగా సోయా పంట, వరి , చెరుకు , అరటి కూరగాయలు తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.. లేకపోతే రైతుల తరపున ఉద్యమిస్తామని హెచ్చరించారు..

# భక్తి - సేవల సమ్మేళనమే అన్నదాన కార్యక్రమం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3:



సోమయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమాజ సేవ, భక్తి పరమార్థంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. జగద్గిరిగుట్ట డివిజన్ ఎస్సై వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం వినయ్ కుమార్, యువ నాయకులు కొలుకుల జైహింద్ లు మాట్లాడుతూ సామాజిక సేవలో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరుగడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. మానవతా దృక్పథంతో, సమాజం పట్ల బాధ్యతతో ముందుకు వచ్చే ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ, యువత కూడా సేవా కార్యక్రమాలలో చురుకుగా పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి సందర్భంగా కాలనీలో అన్నదానాన్ని సంప్రదాయంగా నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. సామాజిక సేవతో పాటు కాలనీలో ఐక్యత, సఖ్యత పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్, నరసింహారెడ్డి, ప్రకాష్, వెంకటేష్, గౌడ్ హనుమయ్య, నాగేష్, శ్రీనివాస్ గౌడ్, బాబురావు, ఆంజనేయులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 3:



మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి గత పది సంవత్సరాలలో ఒక్క ఇల్లు నిర్మాణం చేయలేదు. ఇంటి నిర్మాణ కార్యక్రమానికి 3 లక్షల కాగితం ఇచ్చిన అది కాగితంగానే మిగిలి పోయింది అమలు జరగలేదు.ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో స్యాచరేషన్ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేయడం జరిగింది.మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఎక్కడ లేని విదంగా ఇంటి నిర్మాణాలకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుంది.గ్రామీణ ప్రాంతాలలో ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వడం లేదు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3,500 ఇండ్లు రాష్ట్రంలో 4 లక్షల ఇండ్లు గ్రామీణ ప్రాంతాలలో ఇంటి నిర్మాణం 20,000 కోట్ల నిధులతో ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుంది అని అన్నారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విదంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం అమలు చేసి ప్రతి ఒక్కరు సన్నబియ్యం తినేలాగ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది అని అన్నారు.కల్లెడ గీత కార్మికుల కోసం యశ్వంత్ రావు పేట్ రోడ్ మట్టి గుట్టకు ఈత వనం ఏర్పాటు చేశానని అన్నారు.ఈత వనానికి కావాల్సిన చెట్లు ఇంకా ఎం కావాలి అన్న నేను చేస్తానని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంది అన్నారు. ఇప్పుడు అందరూ కాంగ్రెస్ పార్టీ చెట్టు నీడలో నిలబడడమే కాకుండా చెట్టును చెట్టు వేర్లను కతం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు జాగ్రత్త ప్రజలు తెలివి అయిన వారు అన్ని గమనిస్తున్నారు జాగ్రత్త అని అన్నారు.నా శేష జీవితం దళిత గిరిజన బీసీ బలహీన వర్గాలతో పాటు ఆర్థిక వెనుకబడిన ప్రజలు అందరికి తోడుగా ఉంటా మీ సేవలోనే ఉంటా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు చేరే విదంగా కృషి చేస్తానని అన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కోటగిరిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా, రాస్తారోకో

**కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3 :**

కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు కోటగిరిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు, తెల్ల రవికుమార్ మాట్లాడుతూ......కాళేశ్వరానికి సంబంధించిన కేసును రాష్ట్ర ప్రభుత్వం చేతగానితనంతో సిబిఐ అధికారులకు అప్పగించడం పై బీఆర్ఎస్ నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటిదాకా





సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడని వారు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ అధికారుల నుండి వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో ధర్నాలు రాస్తరోకోలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఏంపిపి వల్లేపల్లి శ్రీనివాసరావు తెల్ల రవికుమార్ మోరే కిషన్ మాజీ ఎంపీటీసీ ఫారుక్ బొట్టే గజేందర్ సమీర్ దేవేందర్ మోరే గౌతమ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అయిన అమలు కాని నరేంద్ర మోడీ హామీలు

**– కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి):**

బిజెపి పార్టీ చేపట్టిన నిరహార దీక్షలపై కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి విమర్శించారు , విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ఇచ్చిన హామీలు అమలు చేయాలి, కేంద్రంలో అధికారం కి వచ్చి 12 సంవత్సరాలు అయినా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు, ప్రజలకు నిత్యం అవసరమయ్యే మౌలిక వసతులు ఏర్పాటు చేయలేక, కేవలం ఓట్ల సందర్భంగా హిందూ-ముస్లింల సెంటిమెంటు రాజేస్తూ ఓట్లు అడుగుతున్నారని,ప్రధాని మోడీ కిందిస్థాయి వర్గాలు అభివృద్ధి దిశలో వెళ్లే ఆలోచనలు ఎన్నడైనా చేశాడా, ప్రతి పేదవాడి బ్యాంకు ఖాతాలో 15 లక్షలు



వేస్తానన్న మోడీ, విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొస్తానన్న మోడీ, 12 సంవత్సరాలుగా ఎందుకు తేలేదు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం 20 నెలలు మాత్రమే అయింది, అప్పుడే ఏది ఇవ్వలేదు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయలేదు అంటున్నారని,బిజెపి నాయకులు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కళ్ళకు కనిపించడం లేదా, గతంలో 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకున్నా మాట్లాడని బిజెపి నాయకులు, నాడు మౌనంగా ఎందుకు కూర్చున్నారు, నేడు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి గ్యారెంటీని చేస్తుంది, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,భూమిలేని రైతులకు సంవత్సరానికి 12000,ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం,మరెన్నో పథకాలు అమలు చేస్తున్నామని ,స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కొరకు నిరసనలు చేపట్టిన బిజెపి, రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదు ప్రజలకు బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని,ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు తన మనుగడ కోసమే బిజెపి చేస్తున్న నిరసనలు ప్రజలు పెద్దగా పట్టించుకోరు, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తెలంగాణలో మరో పార్టీకి అవకాశం రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని

ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి,పుస్తకాల రాహుల్, చంద్రకాంత్ రెడ్డి,గణేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

**ఊరుకొండ సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక) :**

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేటలో బుధవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటుటకు గుంతలు తీయిస్తున్న పనులను పరిశీలించడం జరిగింది. పాఠశాల ప్రాంగాణంలో పండ్ల మొక్కలు, పూల మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, పంచాయతీ కార్యదర్శి కి సూచించడం జరిగింది. ఈ విషయమై చర్చించుటకు గ్రామస్థులతో ఈ వారంలో ఒక సమావేశం ఏర్పాటు చేయుటకు సూచించడం జరిగింది. తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థుల



ద్వారా ఉపాధ్యాయులు క్రమం తప్పకుండ వస్తున్నారా, రోజువారీ అన్ని క్లాసులు జరుగుతున్నాయా, అర్థం అయ్యే రీతిలో విద్యా బోధన చేస్తున్నారా అనే వివరాలను తెలుసుకోవడం జరిగింది. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా అని వంట వారిని, ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం అందరు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్యార్థులకు కావలసిన మౌళిక వసతులు సక్రమ నిర్వహణ జరగాలని, పాఠశాల విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుటకు వ్యక్తిగత శ్రద్ద వహించాలని ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందానికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓతో పాటు అబ్దుల్ రహీం ప్రధానోపాధ్యాయులు, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, ఇబ్రహీం పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొనడం జరిగింది.

# అల్ఫోర్స్ టెక్నో పాఠశాలలో మహా గణపతికి నైవేద్యం పుష్పార్చన

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 3:**

గణపతిని ఆరాధించడం వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు అధికంగా సిద్ధిస్తాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల నిర్వాహకురాలు డాక్టర్ వనజా నరేందర్ రెడ్డి స్థానిక శివ వీధిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో నిర్వహిస్తున్న విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసినటువంటి మహా గణపతికి మహా నైవేద్యం సమర్పణ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరై వారు మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఆనందాన్ని స్థాయిని ముఖ్యంగా సమాజంలో నూతన ఉత్సాహం వస్తుందని వారు తెలిపారు ప్రతి ఒక్కరూ గణపతిని నిత్యం ఆరాధించాలని మరియు ఎదురవుతున్నటువంటి సమస్యలకు మార్గాన్ని



చూపెటటువంటి దేవుడు ఆ మహాగణపతి అని గుర్తు చేశారు. భగవంతుని పూజ చేయడం వలన ఎన్నో సత్ఫలితాలు వస్తాయని ముఖ్యంగా ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటామని వారు అభిప్రాయపడ్డారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆరంభం నాటి నుండి సాంప్రదాయ బద్ధంగా మట్టి గణపతిని ప్రతిష్టిస్తూ విద్యార్థుల్లో భక్తి శ్రద్ధలను పెంపొందించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. కార్యక్రమములో భాగంగా గణనాథునికి సుమారు 100 పైగా వివిధ ప్రసాదాలతో మహా నైవేద్యం సమర్పించడం జరిగిందని వారు చెప్పారు. అదేవిధంగా మహా గణపతికి సుమారు 30 రకాల పుష్పాలతో మహా పుష్పాభిషేకం కార్యక్రమాన్ని వేడుకగా వేద మంత్రోచ్చారణ మధ్య వేడుకగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి వినాయకుని వైభవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## భారతి నగర్ - రామచంద్రాపురం డివిజన్‌లలో గణనాథుడి ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్న కార్పొరేటర్లు

**పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక :**

వినాయక చవితి వేడుకల సందడి నడుమ భారతి నగర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన మండపాలను కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సందర్శించారు. గణనాథుని ప్రత్యేక దర్శనం చేసి, ఎల్ఐజీ బ్రిలియంట్ స్కూల్ సమీపంలోని పార్కు ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొని భక్తులతో కలిసి మహాగణపతి ఆశీస్సులు పొందారు. రామచంద్రాపురం డివిజన్‌లోని సాయి జ్యోతి నగర్, శ్రీనివాస్ నగర్ కాలనీ, భారతి



నగర్ డివిజన్‌లోని ఎల్ఐజీ ప్రాంతాల్లో నెలకొల్పిన గణపతి మండపాలను రామచంద్రాపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి



స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ సందర్శించారు. విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన సేవలో పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదానం

**సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక):-**



వాంకిడి మండల కేంద్రంలోని ఇంద్ర నగర్ లో గల హనుమాన్ ఆలయం ప్రాంగణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. మండల కాంగ్రెస్ యువ నాయకులు ముండే దీపక్ పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దేవుని ప్రసాదాన్ని అందించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ం

## రామచంద్రాపురం సండే మార్కెట్ శుభ్రత

**– తెలంగాణ పత్రిక ఎఫెక్ట్**




తెలంగాణ పత్రిక
చెత్తాచెదారానికి నిలయంగా రామచంద్రాపురం సండే మార్కెట్

**పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక:**



సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలోని సండే మార్కెట్ చెత్తాచెదారంతో నిండిపోవడంపై తెలంగాణ పత్రికలో వార్త ప్రచురితమైన వెంటనే అధికారులు చర్యల్లోకి దిగారు. మార్కెట్ ప్రాంగణంలో పోసిన రోడ్డు వేస్టేజ్, చెత్తను తొలగించి పూర్తిగా శుభ్రపరిచారు. ఇప్పటివరకు దుర్వాసనతో దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్న వ్యాపారులు, కొనుగోలుదారులు ఇప్పుడు సుఖంగా మార్కెట్‌లో తిరగగలుగుతున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం సాధించడంలో పాత్ర పోషించిన తెలంగాణ పత్రికకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. రామచంద్రాపురం సండే మార్కెట్‌లో చెత్త సమస్యను తెలంగాణ పత్రికలో ప్రచురించడంతో అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నేత కృష్ణ కాంత్ తెలంగాణ పత్రికకు ధన్యవాదాలు తెలిపారు.

## వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి



**జన్నారం భోజనపు సురేందర్ సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక):**

జన్నారంలో వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రాంతాన్ని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు పరిశీలించారు. బుధవారం ఆయన జన్నారం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వాగు ప్రాంతాన్ని పరిశీలించి నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జలంధర్, ఈవో రాహుల్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# కొత్త రేషన్ కార్డులు మంజూరుతో లబ్ధిదారుల్లో ఆనందం

**-ఎమ్మెల్యే మట్టా దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**



**కల్లూరు, సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక):**

కల్లూరు మున్సిపాలిటీ పరిధి లోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చొరవతో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మహిళలు పది సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డు తీసుకొని రేషన్ షాపులో బియ్యాన్ని తీసుకుంటున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధి లోని రేషన్ షాప్ 3లో మహిళలు రేషన్ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే మట్టా దంపతుల ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని మహిళలు ఆనందంతో జై మట్టా, జై కాంగ్రెస్ అని హర్షద్వానాలు చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## నంబాల గ్రామంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3 దండేపల్లి :



దండపల్లి మండలంలోని నంబాల గ్రామంలో శ్రీ వినాయక భక్తి మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద బుధవారం మహిళలు కుంకుమ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, గణనాధుని ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథులు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మండప నిర్వాహకులు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరంగా ఈ వినాయక విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నామని, ప్రతి సంవత్సరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు,

## సోయా పంటను పరిశీలించిన ఏఈవో

ముధోల్,03సెప్టెంబర్(తెలంగాణ పత్రిక ):



ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన సోయా పంటలను ఏఈవో సందేశ్ బుధవారం పరిశీలించారు. మండల కేంద్రమైన ముధోల్ లోని ఎల్వత్ రోడ్డు సమీపంలో గలబ్రిడ్జి వాగు పరివాహక ప్రాంతాల్లోని వందల ఎకరాల్లో పంట చేనులలో నీళ్లు భారీగా నిలిచాయి. దీంతో సోయా పం ట పూర్తిగా దెబ్బతినడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయా రు. పంట చేతికి వచ్చే సమ యంలోనే వర్షంతో నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంట వివరాలను ఏఈవో నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ పరంగా ఎకరానికి రూ. 30 వేలు నష్టపరిహారం అందించాలని రైతు లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిజెపి నాయకులు



వాంకిడి, సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని డొంగర్ గావ్ కి గ్రామానికి చెందిన మడావి దావు బాయ్ అనే బాలింత ఈ మధ్యకాలంలో ఒక అమ్మాయిని జన్మనిచ్చిన అనంతరం రక్తహీనత సమస్య తో బాద పడుతు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో వారం రోజులు పాటు చికిత్స పొందుతూ మరణించినట్లు అందరికీ తెలిసిన విషయమె. ఈ విషయం జిల్లా ,మండల వాసులను దిగ్భ్రాంతికి గురిచేసింది. నిరుపేద కుటుంబానికి చెందిన వారి పరిస్థితి తెలుసుకొని బిజెపి కొమురం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లికార్జున్ ఆదేశాల మేరకు 2000 నగదు 25 కిలోల బియ్యం బస్తాను, రెండు కిలోల నూనె ప్యాకెట్లను, రెండు పాల పౌడర్ ప్యాకెట్లను దావు బాయి అన్న అయ్యు కు తక్షణ సహాయం కింద వాంకిడి మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు వనపర్తి సదశివ్ అందించారు. నంతరం ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబం నిరుపేదలని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని, కుటుంబ సభ్యులకు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రానికి చెందిన దుర్గం పెంటు మాజీ ఆర్.టి. సి.కండక్టర్ వారికి తన ఇంట్లో భోజన సదుపాయం కల్పించి, తన వంతు కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు.

## శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వినాయకుడికి సామూహిక కుంకుమ పూజ



కొడిమ్యాల, సెప్టెంబర్ 03: తెలంగాణ పత్రిక:

ఓం గణేశాయ నమః, శ్రీ మాత్రే నమః పలుకుతూ, కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో గల బాలాజీ నగర్ యూత్ వినాయక మండపంలో మంగళవారం మహిళలచే సామూహిక కుంకుమార్చన ఘనంగా నిర్వహించబడింది. గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ నేతృత్వంలో నిర్వహించారు. పూజ అనంతరం భక్త మహిళలకు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు, మంగళాశాసనాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆధ్యాత్మికతతో నిండిన ఈ కార్యక్రమం మండలంలో సాంస్కృతిక వేడుకగా నిలిచింది.

# కొత్తపల్లిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

-కొత్తపల్లి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక సెంబర్ 3:

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన వ్యవస్థాపకులు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కొత్తపల్లి పవర్ స్టార్ ఫ్యాన్స్ అధ్యక్షుడు రేణి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ యువసేన బోధన్ డివిజన్ అధ్యక్షులు ముఖ్య అతిథిగా పవన్ శివ పాల్గొని కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా డివిజన్ అధ్యక్షులు పవన్ శివ మాట్లాడుతూ..... ఆయన నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యలతో సుఖ సంతోషాలతో ఉండాలని పవన్



కళ్యాణ్ యువసేన తరపున ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జీవించాలని దేవుని వేడుకుంటున్నామన్నారు. అనంతరం కొత్తపల్లి ప్రాథమికున్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పండ్లు



బిస్కెట్ పాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పవన్ శివ కొత్తపల్లి పవర్ స్టార్ ఫ్యాన్స్ అధ్యక్షుడు సంజీవ్ కుమార్ రేణి సాయిలు పుప్పల సునీల్ రవికుమార్ సాయికుమార్ శరత్ దెగ్లూర్ నవీన్ నాగిరెడ్డి కార్తీక్ (బబ్లు) వాల్మీకి కృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

– భక్తులకు మహా అన్నదాన వితరణ కార్యక్రమం.

హుజరాబాద్ సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక):

జమ్మికుంట పట్టణ లోని మున్సిపల్ పరిధి పాత వ్యవసాయ మార్కెట్ రోడ్డులో గల శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తనునాధునికి ప్రత్యేక పూజలు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వినాయక మండపంలో మహిళా మణులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వారు మాట్లాడుతూ.. ప్రతి ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వివిధ రకాల పూజ కార్యక్రమాల ను, నిర్వహించారు అలాగే ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని, వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మహిళా పూజలు నిర్వహించి గణపయ్యను వేడుకున్నారు. అనంతరం అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



విగ్రహాదాత ఆగినపల్లి రేవతి రాజకుమార్, మద్ది శివప్రసాద్,మద్ది రవీకుమార్, రావికంటి సత్యనారాయణ, బొమ్మిశెట్టి శ్రీనివాస్, యాద శ్రీధర్,



గుడివాడ సతీష్, యాంసాని రవీందర్, గుండా రవీందర్, శంకర్ లింగం, కొండ్ల సురేష్, ఆకుల బాలు, పురండ్ల శ్రావణ్, వంశీ, ముఖ్యంగా మహిళలు, భక్తులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# పద్మశాలి సేవా సంఘం వినాయక మండపంలో ఘనంగా కుంకుమ పూజలు

కొడిమ్యాల, సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక):

కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘం భవనంలో ప్రతిష్ఠితమైన వినాయకుడి విగ్రహం వద్ద బుధవారం నాడు మహిళలు కుంకుమ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ పూజా కార్యక్రమాన్ని సంఘ అధ్యక్షులు రాజేశం తన ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గణనాధుని ఆశీస్సులు పొందారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు నిర్వహించారు. దాదాపు 100 మంది మహిళలు పురోహితుల నేతృత్వంలో ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా,కుంకుమ పూజలో పాల్గొన్న ప్రతి మహిళకు సంగం తరపున లక్ష్మీదేవి ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, సమృద్ధిగా పంటలు



పండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉండాలని మనసారా పూజలు చేశామన్నారు. భక్తి పారవశ్యంలో పూజలు నిర్వహించిన మహిళలు, కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడంలో సహకరించిన సంఘ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంఘ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పద్మశాలి సేవా సంఘం తరపున



నిర్వహించిన ఈ కార్యక్రమం మండలంలో ఆధ్యాత్మికతతో నిండిన విశిష్టమైన వేడుకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యవర్గం సభ్యులు యువకులు మహిళలు కుల సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని ACP కి ఏబీవీపీ వినతి

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక. 03:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ %సాజా% సదానందం గారికి మహిళా విద్యార్థులకు ఆకతాయిలు పోకిరిల నుండి రక్షణ కల్పించాలని విన్నతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంసాని రాకేష్ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల మరియు మాడల్ జూనియర్ కళాశాల విద్యార్థినులను ఆకతాయిల నుండిరక్షించుటకొరకై హుస్నాబాద్ నగరంలోని స్థానిక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల మరియు మోడల్ జూనియర్



కళాశాల విద్యార్థినిలు పోకిరీల వలన అభద్రతాగా భావిస్తున్నారని మరియు హుస్నాబాద్ నగరానికి నగర నలుమూలల నుంచి వందల సంఖ్యలో విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నటువంటి పరిస్థితి అందులో ఎక్కువ సంఖ్యలో మహిళా విద్యార్థినులే కావున స్థానిక గ్రామ పంచాయతీ బస్టాండ్ నుండి హుస్నాబాద్ బస్టాండ్ కు విద్యార్థులు కళాశాలకు వెళ్లే సమయంలో మరియు తిరిగి ఇంటికి వెళ్లే సమయాలలో ఆకతాయిల వేధింపులకు గురవుతున్నందున మహిళా విద్యార్థినుల రక్షణకై పెట్రోలింగ్ పోలీస్ బృందం వారితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకొని మహిళా విద్యార్థినలను ఆకతాయిల నుండి రక్షించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చరణ్,నగర ఉపాధ్యక్షులు రాజు. రాహుల్,నగర సంయుక్త కార్యదర్శి అంజి, మరియు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# సింగపూర్ తెలుగు సమాజం 50వ వార్షికోత్సవంలో

-ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన ప్రవాస భారతీయులు

కోడిమ్యాల, సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక):

సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు సమాజం 50వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లారెడ్డి బుధవారం ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయులు మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వాస భారతీయులు భైరి రవి మాట్లాడుతూ,“మూడు రోజుల



పర్యటనలో భాగంగా మల్లారెడ్డిని కలవడం ఆనందంగా ఉంది” అని తెలిపారు. వీరి తిరుగు ప్రయాణ సమయంలో ఎయిర్‌పోర్టులో ఎస్‌టీఎస్ కమిటీ సభ్యులు, తెలుగు అభిమానులు ఎమ్మెల్యే మల్లారెడ్డికి హార్దికంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మానసికంగా అనుబంధాలు పునరుద్ధరించుకుంటూ, సామాజిక అంశాలపై



చర్చలు జరిగినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్‌టీఎస్ అధ్యక్షుడు కోటిరెడ్డి, జ్యోతిశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, భైరి రవి, పెద్ద శేఖర్ రెడ్డి, నవీన్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. సింగపూర్‌లోని తెలుగు సమాజం నిర్వహించిన ఈ వేడుకలు ప్రవాస భారతీయుల అనుబంధాలను మరింత బలపరిచిన సందర్భంగా నిలిచాయి.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గ్రామ పంచాయితీ సిబ్బంది వేతనాలు చెల్లించాలి

**-జీవో నెంబర్ 51ని సవరించాలి**

**మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక):**



గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కు పలు డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేస్తామని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని అనేక హామీలను తమ ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిందని అన్నారు. 2025 జనవరిలో కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా నేరుగా ప్రభుత్వమే కార్మికులకు అకౌంట్లో వేతనాలు వేస్తామని చెప్పడం జరిగింది అది ఇప్పటికీ సరిగా అమలుకు నోచుకోలేదన్నారు. పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని కారోబార్ బిల్ కలెక్టర్ ను సహాయ కార్యదర్శులుగా నియమించాలని అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర స్వరాజ్యం, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ బండారు గురవమ్మ, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ నాగార్జున, మామిడి వెంకన్న, కమిటీ సభ్యులు వి వెంకటేశ్వర్లు, పి నరసయ్య, ఎస్ రఘు, ఎం ముత్తయ్య, సాగర్, ఎస్ నాగరాజు, ఎం మరియమ్మ, విమల, కుమారి, డి రవి, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వరక్షకుడు మహాగణపతి పూజలో కడ్తాల్ మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి):**



కడ్తాల్ గ్రామంలో వివిధ కుల సంఘాలు మరియు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ మండపాలను గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి స్థానిక నేతలతో కలిసి మంగళవారం సందర్శించారు. మండపాలలో ఏర్పాటు చేసిన మహాగణపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా వివిధ మండపాల దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి దగ్గర అన్నదానం నిర్వహించిన మాలె శ్రీను గౌడ్, మాలె శేఖర్ గౌడ్ లను, స్కై బ్లూ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి దగ్గర అన్నదానం నిర్వహించిన చెన్నమోని వర్ష శేఖర్ దంపతులను, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శివాజీ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నిర్వాహకులను అభినందించారు. గణేశ నవరాత్రుల సందర్భంగా గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. ఇది భక్తి, ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. యువత భవిష్యత్తులో ఇలానే సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలి అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, సీఐ సిహెచ్ గంగాధర్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ వార్డు సభ్యులు మాలే మల్లేష్ గౌడ్, మూడ అశోక్, నాయకులు చేగురి రాములు, మూడ బాలరాజ్, ఎల్గా మౌని సత్యం, క్యామ వెంకటేష్, కార్తీక్ గౌడ్, కేశని యాదయ్య, బోసు వెంకటేష్, రేపని యాదయ్య, చెన్న వెంకటేష్, జగదీష్, గ్రామస్థులు, భక్తులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# గణనాథుల ఆశీస్సులు పొందిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్‌లో గణపతి ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గణనాథుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు లభించాలని ప్రార్థించారు. అనంతరం భక్తుల సేవార్థం కోసం ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మా రెడ్డి, జిన్నారం వెంకటేష్, భాస్కర్ రెడ్డి, ఆకుల బాబు, నిజాంపేట్ మాజీ కోఆప్షన్ సభ్యులు అభిషేక్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి తో పాటు స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను లైసెన్సుడ్ సర్వేయర్లు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి. ఏ .ఐనేష్

**-మొదటి విడత శిక్షణలో ఉత్తీర్ణులైన లైసెన్స్ సర్వేయర్లకు సర్టిఫికెట్ లు అందజేత**

**సంగారెడ్డి సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి :**





తెలంగాణ ప్రభుత్వం నూతన రెవెన్యూ సంస్కరణలలో భాగంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సర్వేయర్లకు సంబంధించిన స్థానం కల్పించిందని జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఏ. ఐనేష్ అన్నారు. బుధవారం జిల్లా కార్యాలయంలో మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఉత్తీర్ణులైన లైసెన్స్ సర్వేయర్లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వేయర్లకు పెద్ద ఎత్తున అవకాశం ఇవ్వడం జరుగుతుందని మొదటి విడత ఉత్తీర్ణులైన సర్వేర్లు ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . భూములకు సంబంధించి క్రయవిక్రయాలు జరిగిన లేదా ఇతర ఎలాంటి లావాదేవీలు జరిగిన సంబంధిత భూములకు సంబంధించి సర్వే, సర్వే మ్యాప్ లను ఆధారంగా చేసుకుని ఇక మీదట భూభారతి చట్టంలో జరిగేలా ప్రభుత్వం నూతన చట్టం తీసుకువచ్చింది అన్నారు. దీంతో సర్వేయర్లకు, లైసెన్స్ సర్వేయర్లకు అనేక అవకాశాలు ఏర్పడతాయన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను లైసెన్సుడ్ సర్వేయర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తప్పులకు అవకాశం లేకుండా భూములకు సంబంధించిన కొలతలు మ్యాపులను రైతులకు అందించాలని సూచించారు. శిక్షణలో ఉత్తీర్ణులు కానీ సర్వేయర్లకు ఈనెల 13 ,14 తేదీలలో మళ్లీ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఏ. ఐనేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్లు ఎం రాజు, శ్రీనివాస్, బిక్షపతి, రుహుల్ల, కార్యాలయ సూపరిండెంట్ ఇందిరా ట్రైనింగ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు యూరియా కష్టాలను తీర్చాలి

**-తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 03(తెలంగాణ పత్రిక):-**



ప్రభుత్వం రైతులకు యూరియా కష్టాలను తీర్చి ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా వారికి కావలసిన యూరియాను సరఫరా చేయక చేతులెత్తేసి రైతులను తమ పని తాము చేసుకోకుండా సొసైటీ బ్యాంకు, ప్రజావేదిక దగ్గర లైన్లో చెప్పులు, ఆధార్ కార్డులు పెట్టి వాళ్ళ పని వాళ్ళని చేసుకోనివ్వకుండా ఎండనక వాననక లైన్లో నిలబెట్టి నానా ఇబ్బందులకు గురి అవుతున్న సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లో రైతులకు యూరియా కష్టాలు తీర్చాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తా ఉన్నాం అన్నారు. యూరియా వచ్చేంతవరకు తెలుగుదేశం పార్టీ రైతుల తరపున పోరాడుతుందని, అవసరమనుకుంటే ధర్నాలు కూడా చేయడానికి వెనకాడబోధని కాబట్టి ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే రైతులకు సరిపడా యూరియా కేంద్రం నుంచి మాట్లాడి తెప్పించి రైతులకు సరఫగా చేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తా ఉంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మొండి వైఖరిని ఇలాగే కొనసాగిస్తే రాబోయే స్థానిక ఎన్నికలలో రైతులు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు.

# రెండవ దశ యూనిఫాం పంపిణీ



**చిగురుమామిడి, సెప్టెంబర్ 3(తెలంగాణ పత్రిక):**

చిగురుమామిడి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సుందరగిరి గ్రామంలో బుధవారం రెండవ దశ ఉచిత యూనిఫాం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు కొత్త యూనిఫామ్ తీసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో అంకిత భావాలు కలిగి ఉండాలని పిల్లలు యూనిఫామ్ ఎలా అయితే ఒకే రంగు కలిగి ఉంటుందో మీరు కూడా ఒకే స్వచ్ఛమైన మనసు తత్వాన్ని, సమానత్వాన్ని, భేద అభిప్రాయాలు లేకుండా ఉండాలని కోరారు. చదువుల్లో ముందుండి తల్లిదండ్రుల కు మంచి పేరు తేవాలని మంచి మార్కులు సాధించి ఆటపాటల్లో చురుగ్గా పాల్గొనాలని మన సుందరగిరి గ్రామానికి కాకుండా ఇంకా పైపైకి ఎదగాలని ఇంకా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని కోరారు. పిల్లలకు మంచి చదువును, క్రమశిక్షణను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం. గోనె శివరామను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సుందరగిరి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి, కుతుబ్ ఉద్దీన్, హెచ్ఎం గోనె శివరాం, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సరల, మంగ, మహేశ్వరి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి కుటుంబాలకు దోమతెరలు వితరణ




**పినపాక, సెప్టెంబర్ 03, (తెలంగాణ పత్రిక):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు పినపాక మండలంలో తెల్లాపూర్, పిట్టతోగులో 68 ఆదివాసి కుటుంబాలకు దాతలు సహకారంతో దోమతెరలు పంపిణీ చేశారు. దోమతెరల దాతలు విద్యుత్ శాఖ డిప్యూటీ సెక్రటరీ గణేష్ రావు, జయమ్మ, గణేష్ ఆదివాసీలకు దోమతెరలను అందజేశారు. ఆదివాసీలు వర్షాకాలంలో దోమల బారిన పడకుండా దోమతెరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలికాలంలో దుప్పట్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తోలెన్ శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు, ఆదివాసీలు పాల్గొన్నారు.

## జన్నారం మండలం లోని వీధి కుక్కల బెడద

**"తెలంగాణ పత్రిక" జిల్లా ఆర్సి తుడుం జితేందర్, సెప్టెంబర్ 3:**



జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో జన్నారం పొన్కల్ మందపల్లి చింతగూడ దేవుని గూడెం కవ్వాల్ చర్లపల్లి దండేపల్లి లక్సెట్టిపేట్ ముత్యంపేట్ రెబ్బనపల్లి మేదర్ పేట్ తాళ్లపెట్ ఇంధన్ పెల్లి దవడపల్లి ఇలా మండలాలలో గ్రామాలలో సమస్యగా మారిన వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కుక్కల సంచారం వల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. వీధుల్లో వెళ్లే ప్రజలపై, వాహనదారులపై కుక్కలు దాడి చేస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, వృద్ధులు మరింత ఆందోళన చెందుతున్నారు. వీధి కుక్కల బెడద రోజు రోజుకు తీవ్రమవుతోంది. ప్రజలు భయంతో బహిరంగ ప్రదేశాల్లో సంచరించలేని పరిస్థితి ఏర్పడింది. చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు రహదారిపై వెళ్లడం కూడా ప్రమాదకరంగా మారింది. ఎందుకంటే వీధి కుక్కలు ఆకస్మికంగా దాడి చేస్తుండటంతో అనేకమంది గాయపడుతున్నారు. ఇటీవలే రేబిస్ సోకిన కుక్కలు పలువురిపై దాడి చేసి, తీవ్ర గాయాలేర్పరిచాయి. ఈ కారణంగా ప్రజల్లో భయం పెరుగుతోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని, వీధి కుక్కలను పట్టి టీకాలు వేయించాలని, రోగగ్రస్తమైన కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి కుక్కలను నియంత్రించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ (తుపాకులగూడెం బ్యారేజి )దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమతంగా ఉండాలి, ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం

**ములుగు తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3,(జిల్లా బ్యూరో )**

ములుగు జిల్లా లొ సమ్మక్క సాగర్ (తుపాకుల గూడెం బ్యారేజి )పోలీస్, రెవిన్యూ అధికారులకు, మరియు ప్రజలకు, తెలియజేయునది, ఏమనగా, శ్రీరామ సాగర్ ప్రాజెక్టు, కడెం ప్రాజెక్టు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, లక్ష్మి బ్యారేజి, (మెడిగడ్డ బ్యారేజి )వరద గేట్లా నుండి బారిగాఇళ్లు ఈసాయంత్రం వరకు సుమారు 8లక్ష ల పైగా నీరు వరదనీరు వదలవలసి వున్నాది, కావున, సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం బ్యారేజి )దిగువన, గోదావరి నది పరిసర ప్రాతాల ప్రజలు, నదిలోనికి, దిగవద్దు, ఎత్తకోట్టవద్దు, చాపలు పట్టేవారు, గాని, పశువుల కాపరులు గాని, గొర్రెల కాపరులు గాని, రైతులు, మరియు, సామాన్య ప్రజలు నది దాటే ప్రయత్నం చేయవద్దని, విజ్ఞప్తి, ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం,

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## హనుమాన్ నగర్ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన:ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ ముద్దం



**సికింద్రాబాద్/కంటోన్మెంట్/కూకట్ పల్లి మల్కాజ్ గిరి/మలుపు సెప్టెంబర్ 03 :**

గణపతి నవరాత్రులని పురస్కరించుకునిఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానం మేరకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, మక్కల నరసింగరావు,నరేంద్ర గౌడ్,కర్రే జంగయ్య ముఖ్యఅతిథిగా హాజరై వినాయక మండపాన్ని సందర్శించిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్,పోచయ్య, సెక్రెటరీ రవి,అసోసియేషన్ కమిటీ సభ్యులు, మహిళలు,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు..

## మాటూరు గ్రామంలో హనుమాన్ మందిర్ ఏడు రోజుల సత్తా ముగింపు మరియు గజ స్థంభం స్థాపన చేయడం జరిగింది



**సంగారెడ్డి సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి :**

గ్రామం మాటూర్ మండల్ రాయికోడ్ జిల్లా సంగారెడ్డి హనుమాన్ మందిర్ లో ఎడు రోజుల సప్త ముగింపు మరియు గజ స్థంభం స్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు అందరూ కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు వాళ్లకి ఆంజనేయ స్వామి చల్లగా చూసుకోవాలని మరిన్ని కార్యక్రమం చేసుకోవాలని దైవ సాక్షిగా కోరుకుంటున్నాం పూజలు నిర్వహించే గ్రామ పెద్దలు సదాశివ పటేల్ సంగమేశ్వర్ పటే ఈశ్వర్ పటేల్ సిద్దన్న పటేల్ హనుమన్న పటేల్ శ్యామన్న పటేల్ శంకరప్ప పటేల్ తాజా మాజీ ఉప సర్పంచ్ సంగన్న శ్రీశైలం పటేల్ చాకలి లింగన్న వడ్ల మచ్చంధర్ రాజు రెడ్డి ప్రశాంతు సిద్ధారెడ్డి నరసింహారెడ్డి తెలుగు పండరి శివారెడ్డి మంగలి అశోక్ తెలుగు రాజు హనుమాన్ మందిరం ఎడు రోజుల సప్త ముగింపు లో భాగంగా గ్రామంలో హనుమాన్ టెంపుల్ వద్ద అన్నదానం నిర్వహించి భజన పాటలతో భక్తి పర్వశం తొ గ్రామంలోని ప్రతి ఒక్కరు సోదరా భావంతో సప్త నిర్వహించారు ఈయొక్క కార్యక్రమం లో హనుమాన్ మందిరం కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువకులు సోదరా సోదరి మనులు భారీగా పాల్గోని తీర్థ ప్రసాదాలు స్వీకరిచారు

## ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

**బిక్నూర్, సెప్టెంబర్ 3 ( తెలంగాణ దినపత్రిక ):**



బిక్కనూర్ పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు ఘనంగా జరిగాయి. గణేష్ పూజ పూర్తయిన తర్వాత గణేష్ నిమజ్జన యాత్ర పెద్ద ఎత్తున నిర్వహించారు పిల్లలందరూ కలిసి కోలాటాలతో చిందులు వేస్తూ గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు అందరూ కలిసి పిల్లలతో సందడి చేస్తూ క్రమ పద్ధతిలో గణేష్ నిమజ్జనాన్ని కొనసాగించారు. పిల్లలకు పర్యావరణహితాన్ని బోధిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించే గణేష్ ప్రతిమలను పూజించాలని టీచర్లు పిల్లలకు తెలియజేశారు. గత ఆరు సంవత్సరాలుగా సిద్ధార్థ విద్యాలయ ఆధ్వర్యంలో పర్యావరణహితాన్ని కోరే మట్టి గణపతిని మాత్రమే పూజిస్తున్నామని సమాజంలో మేము కూడా మా వంతు పాత్ర పోషిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, మోహన్ రవి బాబు టీచర్లందరూ పాలుపంచుకున్నారు.

## 1160 ఎకరాలలో పంట నష్టం

**జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక):**



జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో కురిసిన భారీ వర్షాలకు సుమారు 1160 ఎకరాలలో పంటలకు నష్టం వచ్చిందని స్థానిక ఏవో సంగీత తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలు కురవడంతో వరి 758 ఎకరాలు, పత్తి 361 ఎకరాలు, మొక్క జొన్న 41 ఎకరాలలో పంటలకు నష్టం వాటిల్లిందన్నారు . పట్టణ స్థలంపై సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక పంపామని ఆమె వివరించారు

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**మంగపేట, సెప్టెంబర్ 03(తెలంగాణ పత్రిక):**

వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి మంగపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఎస్పీ పోలీస్ స్టేషన్ పరి సరాలను వాటి ప రిశు భ్రతను రిసెప్షన్ సెంటర్ పని తీరును స్టేషన్ రికార్డులను పరిశీలించి క్షుణ్ణంగా పరిశీలించారు.రిసెప్షన్ సిబ్బంది ఫిర్యాదు దారులతో మర్యా దగా వ్యవహరించా లని ఫిర్యాదు అంది న వెంటనే విచారణ అధికారిని నియమిం చి విచారణ అనం తరం ఆలస్యం చేయ కుండా కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రతి వర్టికల్ కు ఒక అధి కారిని కేటాయించి ఎప్పటికప్పుడు రి



కార్డులు పెండింగ్ లే కుండా పని పూర్తి చేయాలని ఆదేశిం చారు.రోడ్డు ప్రమా దాలపై ప్రజలలో అవ గాహన తీసుకురా వాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవా ల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.గంజా యి వంటి మాదక




ద్రవ్యాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు.ఇట్టి తనిఖీలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్,సిఐ శ్రీని వాస్,ఎస్సై ఇన్స్పెక్టర్ శంకర్,ఎస్సై టివిఆర్ సూరి,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొ న్నారు.

# ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే ప్రజాభవన్ ని ముట్టడిస్తాం

-ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే ప్రజాభవన్ ని ముట్టడిస్తాం
-విద్యార్థులకంటే కాంట్రాక్టర్ల మీద ఈ ప్రభుత్వాలకు ప్రేమ ఎందుకు
-యు ఎఫ్ ఎస్ ఐ జిల్లా మహాసభలో గర్జించిన నాయకులు

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 03(తెలంగాణ పత్రిక):**

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి పాలన చేస్తున్నాయని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి అన్నారు, బుధవారం రోజున లక్షెటిపేట పట్టణ కేంద్రంలోని గురునానక్ ఫంక్షన్ హాల్ లో మంచిర్యాల జిల్లా ప్రథమ మహాసభలను ఘనంగా నిర్వహించారు, మొదటగా పట్టణంలో దాదాపుగా 500మంది విద్యార్థులతోని ర్యాలీ నిర్వహించారు, అనంతరం యు ఎస్ ఎఫ్ ఐ జెండాను జిల్లా అధ్యక్షుడు మల్లేష్ ఆవిష్కరించారు, అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల కోసం యూఎస్ఎఫ్ఐ అలుపెరుగని పోరాటాలను చేస్తుందని,సంక్షేమ వసతిగృహాల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల పక్షాన ఎల్లప్పుడు తమ సంఘం ఉంటుందని వారు అన్నారు, ఫీజు బకాయిలు విడుదల కాక రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, చదువు పూర్తి చేసిన్నప్పటికి కూడా రీయంబర్స్ మెంట్ రాకపోవడంతో విద్యార్థులు




ఉన్నత విద్యను చదువలేక తమ భవిష్యత్తు ని పక్కన పెట్టి కూలీ పనులకు పోయే పరిస్థితులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని వెంటనే పెండింగులో ఉన్న స్కాలర్ షిప్స్, రీయంబర్స్ మెంట్ విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ప్రజా భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు, అంతేకాకుండా నూతన జాతీయ విద్యా విధానం వల్ల దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు నష్టం జరిగే అవకాశం ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాలని డిమాండ్ చేశారు, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అద్దె భవనాలలో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు,గురుకులాలకు స్వంత భవనాలను వెంటనే నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కాలేజీల్లో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేసి, విద్యారంగానికి చట్టం ప్రకారం వచ్చే బడ్జెట్ ని రాష్ట్ర ప్రభుత్వం30శాతం, కేంద్ర ప్రభుత్వం 20శాతం నిధులు కేటాయించాలని అన్నారు, మంచిర్యాల జిల్లా సింగరేణి ప్రభావం ఎక్కువ ఉన్న జిల్లా కాబట్టి జిల్లాలో మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే జిల్లా విద్యార్థులకు మంచి అవకాశాలు



ఉంటాయి కాబట్టి యూనివర్సిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వంపై యూఎస్ఎఫ్ఐ తరుపున ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని అన్నారు, దానితో పాటుగా రాష్ట్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్నా కార్పొరేట్ భూతాన్ని రాష్ట్రం నుండి తరిమికొట్టడానికి నాయకులంతా కృషి చేయాలని, సరైన అనుమతులు లేకుండా ఒక్క పర్మిషన్ తో పదుల సంఖ్యలో బ్రాంచిలను ప్రారంభిస్తు, ప్రభుత్వ నిబంధలను పట్టించుకుండా విద్యాసంస్థలను నడిపిస్తున్నా కార్పొరేట్ శ్రీ చైతన్య సంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జాతీయ సలహాదారుడు అరుణ్ కుమార్, సీపీఐఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్ల చంద్ర శేఖర్ రావు, ఎ ఐ కె ఎఫ్ జాతీయ కార్యదర్శి మూర్తి ఆళ్ల చంద్ర శేఖర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మని చరణ్, జిల్లా నాయకులు కార్తీక్, సాయి తేజ, యుఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ గీతాంజలి ,అంజలి, అజయ్, రాజేష్, తదిత విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సాగిన సామూహిక కుమార్చనలు, మహ అన్నదానాలు

-మహ అన్నదానానికి పోటెత్తిన భక్తజనం..

**వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 3 ( తెలంగాణ పత్రిక):**

వీణవంక మండల కేంద్రంలోని యాదవ సంఘం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద బుధవారం సామూహిక కుంకుమార్చనలు, మహిళలు పెద్ద ఎత్తున జరుపుకున్నారు. అనంతరం మహ అన్నదాన కార్యక్రమాన్ని కన్నుల పండుగ గా జరుపుకున్నారు. అలాగే ఎస్బిఐ ముందు గణపతి మండపం ముందు రాయిశెట్టి వేణు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి,అన్న ప్రసాదాలను స్వీకరించారు.



యాదవ సంఘం ఆధ్వర్యంలో మహా ఆన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, రకరకాల అన్న ప్రసాదలను తయారుచేసి గణపతికి నివేదించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, క్యూలైన్ లో నిలబడి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ అన్న ప్రసాద వితరణ



కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, మర్రి రవీందర్, ముష్కే శ్రీనివాస్, గెల్లు సమ్మయ్య, గేల్లు శంకర్, ఐలయ్య, మల్లయ్య, రమేష్, నాగరాజు, రాజయ్య, శ్రీకాంత్, రణధీర్, రాకేష్, సందీప్, రాకేష్, వంశీ యాదవ కులస్తులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# డాక్టరేట్ అందుకోనున్న సీనియర్ జర్నలిస్ట్ బాబురావు

**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**

డాక్టరేట్ పట్టా,అంబేద్కర్ జాతీయ అవార్డు, అందుకోనున్న ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఎం బాబురావు.. సెప్టెంబర్ 5న విశాఖపట్నంలోని ప్రముఖుల సమక్షంలో డాక్టరేట్,అవార్డుప్రధానం..పలు సేవా కార్యక్రమాల పట్ల గుర్తించిన ఇంటర్నేషనల్ యూనివర్సిటీలు ఇవ్వనున్న గౌరవం. కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామానికి చెందిన నిరుపేద సన్న కారు రైతు కుటుంబంలో పుట్టినప్రముఖ సీనియర్ జర్నలిస్ట్,ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఆంధ్రప్రభ రిపోర్టర్ మోటపోతుల బాబురావుకుఅరుదైన గౌరవ పురస్కారాలు దక్కనున్నట్లు బుధవారం తెలియజేశారు.డేస్ప్రింగ్ఇంటర్నేషనల్ యూనివర్సిటీ,అమెరికా,ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి సహకారంతోడాక్టరేట్ పట్టా తో పాటు,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ మహనీయుని యొక్క జాతీయ సేవా రత్న అవార్డు పురస్కారంప్రముఖుల సమక్షంలో వారి చేతుల మీదగా అందుకోవటం జరుగుతుందని బాబురావు తెలిపారు.సెప్టెంబర్ 5నఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో పబ్లిక్ లైబ్రరీలో అంగరంగ వైభవంగా జరగనున్న కార్యక్రమంలో అందుకోవటం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని చెప్పారు.గతంలోస్వర్గీయ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం,నోబెల్ బహుమతి గ్రహీత లోకమాతగా గుర్తింపు పొందిన మదర్ తెరిసా జాతీయ అవార్డులను కూడా అందుకున్న విషయాన్ని సందర్భంగా వారు గుర్తు చేశారు.గత 24 సంవత్సరాలుగా పత్రిక రంగంలో వివిధ పత్రికల్లో పని చేస్తూ నీతి నిజాయితీ నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వ పక్షాన ప్రజల పక్షాన వారిదిగా ఉంటూ పత్రిక రంగంలో మంచి గుర్తింపు పొందడం జరిగిందని చెప్పారు.పత్రికా రంగంలో పని చేస్తూ వివిధ సేవా కార్యక్రమాల్లో తమకున్న శక్తి మేర నిరుపేద విద్యార్థులు,వృద్ధులు,అందులో విధి వక్రీకరించి అంగవైకల్యం కలిగిన వారికి నిరుపేదలకు తమ సహకారం అందించడం జరిగిందని చెప్పారు.తమ సేవలను పత్రిక రంగంలో తమ నిబద్ధత నీతి నిజాయితీలను గుర్తించినటువంటి యూనివర్సిటీలు తమకు ఈ గౌరవాలు పురస్కారాలు అందిస్తున్నారని చెప్పారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా పత్రిక రంగంలో పని చేస్తూ పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న నాకుఇంత గొప్ప అవకాశం భాగ్యం రావడం తన పునర్జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు.మారుమూల ప్రాంతమైన సింగరాయపాలెంలో మోటపోతుల చిన్న పెద్దలు పిచ్చమ్మ దంపతులకు ఐదో సంతానంగా జన్మించిన నేను ఎన్నో కష్టనష్టాలు ఇబ్బందులు అవరోధాలు ఆర్థిక పరిస్థితులను



దాటుకొనిఇటువంటి గొప్ప అవకాశాలు రావడానికి నన్ను కన్న నా తల్లిదండ్రులకు,నా కుటుంబ సభ్యులకు,నేను పుట్టిన నా గ్రామానికి ఎప్పుడు రుణపడి ఉంటానని బాబురావు చెప్పారు. ఈ అవార్డులతో నా బాధ్యత మరింత పెరిగిందని రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు పత్రిక రంగంలో మరింత నీతి నిజాయితీతో పనిచేసి ఎందరికో మేలు జరిగే విధంగా అనేకమైనటువంటి కథనాలు రాసి ఈ సమాజాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తానని నాకు ఇంతటి అవకాశం రావడానికి సహకరించినటువంటి అనేకమంది ప్రముఖులకు బంధువులకు మిత్రులకు స్నేహితులకు పుర ప్రముఖులకు నా శ్రేయోభిలాషులకు నా హృదయపూర్వక మైనటువంటి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు చెప్పారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# లక్షట్ పేట డిగ్రీ కళాశాల లో రెగ్యులర్ ప్రిన్సిపాల్ ని వెంటనే నియమించాలి

**-పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం**

తెలంగాణ పత్రిక, జిల్లా ఆర్సి తుడుం జితేందర్, సెప్టెంబర్ 3 :




లక్షట్ పేట మోడల్ డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ ప్రిన్సిపాల్ ని వెంటనే నియమించాలి అని పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్ చేశారు. లక్షట్ పేట డిగ్రీ కళాశాల లో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయి బోధనలు సరిగ్గా ఉండడం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కామర్స్ లెక్చరర్ అయినా సంతోష్ కి ప్రిన్సిపాల్ బాధ్యతలు అప్పజెప్పడం వల్ల కామర్స్ సబ్జెక్టు బోధించడంలో వైఫల్యం చెందుతున్నాడు. చాలామంది విద్యార్థులు కామర్స్ లో ఫెయిల్ అయ్యారు. విద్యార్థులు ఇటు కాలేజీ లోపల జరిగే సమస్యలు కాలేజీ గ్రౌండ్లలో జరిగే సమస్యలు చెప్పుకున్నప్పటికీ ఇన్చార్జి ప్రిన్సిపల్ పరిష్కరించడంలో వైఫల్యం చెందుతున్నాడు అని విమర్శించారు. డిగ్రీ కళాశాల విద్యార్థులు తీవ్ర అసహనానికి లోనవుతూ ఇబ్బందులు పడుతున్నారు, ఇది విద్యార్థుల భవిష్యత్తు మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది కాబట్టి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే మోడల్ డిగ్రీ కళాశాలకి రెగ్యులర్ ప్రిన్సిపాల్ ని నియమించాలి అని పి డి ఎస్ యు ఆధ్వర్యంలో స్టూడెంట్స్ డిమాండ్ చేశారు.

# జాతీయ బాడ్మింటన్ ఛాంపియన్ కేదాసును సన్మానించిన మున్నూరుకాపు ప్రముఖులు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):



జాతీయ బాడ్మింటన్ పోటీలలో బంగారు పతకాన్ని గెల్చుకున్న ఖమ్మం జిల్లాకు ప్రముఖ క్రీడాకారుడు, రిటైర్డ్ డీఎస్పీ కేదాసు నర్సయ్యను మున్నూరుకాపు ప్రముఖులు ఘనంగా సత్కరించారు.గోవాలో ఇటీవల జరిగిన YONEX-SUNRISE 47వ ఇండియన్ మాస్టర్స్ (వెటరన్)నేషనల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ -2024-25 పోటీలలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించిన నర్సయ్య థాయ్ ల్యాండ్ లో జరిగే వరల్డ్ సీనియర్ సిటిజన్స్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ -2025 పోటీలలో మన దేశం నుంచి ఎంపికయ్యారు.ఈనెల 7 నుంచి 14వతేదీ వరకు జరిగే టోర్నమెంట్స్ లో పాల్గొనేందుకు గాను నర్సయ్య 5వతేదీ శుక్రవారం బయలుదేరి థాయ్ ల్యాండ్ వెళ్లనున్నారు.ఈ సందర్భంగా కేదాసు నర్సయ్యను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,సంఘం రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్,మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం,కార్పోరేటర్ చామకూరి వెంకటనారాయణ,పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి కర్నాటి సోమయ్య,సంఘం ప్రముఖులు సుంకరి రమేష్,ప్రతాపని నాగయ్య,ఎర్రంశెట్టి సోమయ్య, ముత్యాల గోవర్థన్,ద్రాక్షపల్లి రామచందర్ రావు,సంగం శ్రీనివాసరావు,ఆకుల సురేష్, లింగాల పద్మారావు, బొగ్గారపు మల్లేశ్వరరావు,గోగం సురేష్ కుమార్,కోనేటి నారాయణ తదితరులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు నర్సయ్యకు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పి,థాయ్ ల్యాండ్ ప్రయాణం శుభప్రదం కావాలని, బంగారు పతకాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యల పై సిపిఐ పాదయాత్ర విషజ్వరలు అంటువ్యాధులతో ప్రజలు గగ్గోలు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):





ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 30వ డివిజన్ సుందరాయ నగర్లో సిపిఐ ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలను నాయకులు దృష్టికి తీసుకోవచ్చారు ప్రధానంగా విషజ్వరాలు,అంటువ్యాధులు, దోమలు స్వచ్ఛమైన మంచి నీరు రోడ్ల ప్రక్కన నిలిచివున్న నీటిని తొలిగించాలని కాలి ప్లాంటులల్లో వున్నా చెత్తను తొలిగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం 3టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శేశిధర్ దృష్టికి తీస్కోచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం మాట్లాడుతూ అనేక సార్లు అధికారుల దృష్టికి తీస్కోరావటం జరిగిందని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేయటం జరిగిందని తక్షణమే అధికారులు రోడ్ల ప్రక్కన నీటిని తొలిగించి మలేరియా మందులను పిచికారీ చెయ్యాలని సున్నం కాకుండా బ్లీచింగ్ ని చెల్లాలని కాళీ ప్లాట్లల్లో ఉన్న చెట్లను తొలిగించాలని నగరంలో స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని సలాం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 3 టౌన్ ఏరియా కార్యదర్శి నూనెశేశిధర్ మాట్లాడుతూ 3 టౌన్ ప్రాంతంలో మున్నేరు పరివాహక ప్రాంతం అన్ని స్లామ్ ఏరియా లు వున్నాయి అని నిత్యం వ్యాపారుల లావాదేవీల కోసం వేల మంది వస్తూ పోతూ వుంటున్నారని ఈ ప్రాంతం ఎట్లా వుందో ఒక సారి అధికారులు పర్యవేక్షించాలని తక్షణమే అక్కడ వున్న సమస్యలను పరిష్కరించాలని శేశిధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చల్ల శ్రీను, నూనె నాగమణి, రాజేశ్వారి, గోపి, అజయ్ తదితరులు పాల్గున్నారు.

# బచ్చోడు తండాు గ్రామపంచాయతీకి ఎప్పుడూ తాళం

**-నిర్లక్ష్య కార్యదర్శిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)






మండలంలోని బచ్చోడు తండా గ్రామంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. భారీ వర్షాల కారణంగా రోడ్లు చెరువులను తలపించేలా మారి, డ్రైనేజీలు పూర్తిగా మూసుకుపోవడంతో గ్రామం చెత్తలో మునిగిపోయింది. ప్రతిచోటా మురుగు పేరుకుపోవటం, దోమలు విపరీతంగా పెరిగిపోవటం గ్రామ ప్రజల జీవనానికి పెద్ద ముప్పుగా మారింది. గతేడాది డెంగ్యూ వైరస్ తీవ్రంగా వ్యాపించి గ్రామం వణికించగా, ఈ ఏడాది కూడా అదే పరిస్థితి పునరావృతం కానున్నదన్న భయం ప్రజల్లో నెలకొంది.గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎప్పుడూ తాళం వేసి ఉండటం, గ్రామ కార్యదర్శి ఎప్పుడూ కనిపించకపోవటం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. శుభ్రతా కార్యక్రమాలు నామమాత్రంగానే జరుగుతున్నాయి. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ఆటలాడుతున్న ఈ కార్యదర్శిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తండావాసులు గట్టిగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో శుభ్రత, ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ప్రత్యేక చర్యలు లేకపోతే ప్రజల జీవన స్థాయి పూర్తిగా ప్రమాదంలో పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చాలి. ఉన్నత అధికారులు నిర్లక్ష్య కార్యదర్శి పై గట్టి చర్యలు తీసుకోవాలని ఘాటుగా హెచ్చరిస్తున్నారు.

# భద్రాచలంలో వినాయక పూజ ఘనంగా

తెలంగాణ పత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 3



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం కామ్రేడ్ బాయ్స్ యూత్ అధ్యక్షుడు శ్రీ సునీల్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో, శ్రీ విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణనాథుని ప్రతిష్ఠాపన అనంతరం ప్రత్యేక పూజలు, హారతులు జరిపి భక్తులు నిండుగా పాల్గొన్నారు. ఈ వేడుకకు గౌరవ అతిథిగా టీపీసీసీ ఎన్ఆర్ఐ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బర్మవత్ సాయి తేజ గారు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ – "గణనాథుని ఆరాధనతో ప్రతి పనికి ఆరంభం శుభంగా జరుగుతుంది. యువత సమాజ సేవ, సాంప్రదాయ పరిరక్షణలో ముందుండాలని" పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సాయి, వర ప్రసాద్, సుమంత్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు అధిక సంఖ్యలో హాజరై, "గణపతి బప్పా మోరియా" నినాదాలతో ఆ ప్రాంతాన్ని మారుమ్రోగించారు. పూజా ప్రాంగణం మొత్తం విద్యుద్దీపాలతో, పుష్పాలతో అలంకరించబడగా, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించటం విశేషం. వినాయక పూజ కార్యక్రమం ఆధ్యాత్మికత, ఉత్సాహం, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచింది.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన - రాణా ప్రతాప్ రెడ్డి

నల్లబెల్లి సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక



నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లి గ్రామం బీజేపీ నల్లబెల్లి మండల కార్యదర్శి పున్నం కృష్ణ మూర్తి తల్లి పున్నం నర్సమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి నర్సమ్మ మృతి పట్ల సంతాపం తెలిపి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి వెంట మండల అధ్యక్షులు తడుక వినయ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు,మండల ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి,కోశాధికారి మురికి మనోహర్,సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు,వల్లే పర్వాతలు,బూత్ అధ్యక్షులు దేస్లా, మండల నాయకులు సాంబయ్య, సారయ్య,నాగిరెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్‌నగర్‌లో వ్యక్తి ఆత్మహత్య

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక:



కొల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ విద్యుత్ నగర్ కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా H.No. 3442లో నివాసముంటున్న మహేష్ (37) అనే వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న మహేష్, కొంతకాలంగా కుటుంబ కలహాలతో బాధపడుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే అతడు ఆత్మహత్యకు పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ సైతం ఆధారాలు సేకరించింది. కుటుంబ సభ్యులను పోలీసులు విచారిస్తున్నారు.

# ఖానాపురం హవేలీ ఎస్ఐ ఔదార్యం

**-దహన సంస్కారాలకు ఆర్థిక సాయం**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2, ఖమ్మం జిల్లా క్రైమ్



పాలేరు నియోజకవర్గంలోని 59వ డివిజన్ దానవాయిగూడెం కాలనీలో విషాదం నెలకొంది. స్థానికుడు బొడ్డు కృష్ణ (40) సోమవారం ఉదయం నడుస్తుండగా జారి పడిపోయాడు. తలకు రాయి తగలడంతో గాయాలు తీవ్రంగా ఉండటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ మృతితో గ్రామమంతా దిగ్భ్రాంతికి గురైంది. దినసరి కూలీగా పనిచేసే కృష్ణ కుటుంబ పరిస్థితులు చాలా దయనీయంగా ఉన్నాయని తెలిసిన ఖానాపురం హవేలీ ఎస్ఐ శ్రావణ్, పంచనామా నిర్వహణ అనంతరం మానవత్వం చాటుకున్నారు. దహన సంస్కారాలకు తనవంతుగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు చల్లా కృష్ణ, కాలనీ పెద్దలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. గ్రామస్థులు మాట్లాడుతూ – "పోలీసులు సాధారణంగా చట్టపరమైన చర్యలకే పరిమితం అవుతారని అనుకుంటాం. కానీ శ్రావణ్ గారు చూపిన మానవతా గుణం మాకు స్ఫూర్తి కలిగించింది. ఇలాంటి అధికారులు సమాజానికి ఆదర్శం" అని ప్రశంసించారు. కృష్ణకు భార్యతో పాటు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని, తండ్రి ఆకస్మిక మృతితో వారు భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారని గ్రామస్థులు వెల్లడించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎస్ఐ అందించిన సాయం వారికి కొంత ఆత్మస్థైర్యం కలిగించిందని వారు కృతజ్ఞతలు తెలిపారు.

# గణేష్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన వితరణ



చిట్యాల, తెలంగాణ పత్రిక :

మండల కేంద్రంలోని గణేష్ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం కుంకుమార్చన, మహా అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కుంకుమార్చన కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పిండివంటలను నైవేద్యంగా సమర్పించి విఘ్నేశ్వరుడికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సుమారు 1000 మంది భక్తులకు అన్న ప్రసాదమును అందించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత ఈగ రాజేందర్, కమిటీ అధ్యక్షుడు తాటిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వల్లాల ప్రవీణ్, ఉపాధ్యక్షులు మేడిపల్లి శ్రీనివాస్, క్యాతరాజు మల్లేష్, ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, సహాయ కార్యదర్శి ఉయ్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# నేడు ఉచిత కిడ్నీ వైద్య శిబిరం

**-గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డా,, ఎల్ వి రెడ్డి**

నర్సంపేట సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక



గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ వారి ఆధ్వర్యంలో నేడు గురువారం రోజు ఉచిత కిడ్నీ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్య సాగర్ రెడ్డి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కిడ్నీలో రాళ్లు కిడ్నీ ఇన్ఫెక్షన్ యూరిన్ ఇన్ఫెక్షన్ లాంటి అన్ని రకాల కిడ్నీ సమస్యలు ఉచితంగా పరీక్షలు చేసి చూడబడును కావున నర్సంపేట ప్రాంత ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రజలందరికీ ఉచిత ఓపి లాంటి సౌకర్యం ల్యాబ్ పరీక్షలలో రాయితీలాంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నినాదం



## పనులు పరిశీలించిన సుడా చైర్మన్



కరీంనగర్ టౌన్,సెప్టెంబర్3(తెలంగాణ పత్రిక): గణేష్ విగ్రహాలు నిమజ్జనానికై తరలి వెళ్తున్న క్రమంలో రోడ్డులల్లో గుంతలు పూడ్చడానికి వివిధ నిమజ్జన ప్రాంతాలలో చదును చేసి మొరం డస్ట్ పోయడానికి సిసి రోడ్డు లలో కూడా గుంతలు పూడ్చడానికి మున్సిపల్ సాధారణ నిధులనుండి అత్యవసరంగా టెండర్లు పిలిచి కేటాయించిన ఆరవై లక్షల డెబ్బై అయిదువేల రూపాయల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు.విద్యానగర్ శ్రీరాంనగర్ కాలనీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. సమయం తక్కువ ఉన్నందున రాత్రి పగలు అని చూడకుండా వెంటనే పూర్తి చేయాలని పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లను ఫోన్ ద్వారా పురమాయించారు.

## ముక్తేశ్వరం మేజర్ సిక్సెల్ మైనర్ కాలువ కూలిన పిల్లర్ ను పరిశీలించిన అధికారులు.

కోదాడ : సెప్టెంబర్ 03



ముక్తేశ్వరం మేజర్ సిక్స్ ఎల్ మైనర్ కాలువ పిల్లర్ కూలడం మూలాన నీళు స్టోరేజ్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల ఆదేశానుసారం బుధవారం డివిజనల్ ఇంజనీర్ సురేఖ, మరియు సూపర్వైజర్ వర్క్ ఇన్స్పెక్టర్ అధికారులు కాలువలో పగిలిన సిక్స్ సెల్ పిల్లర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ. కాలువ పై రైతులు పంట పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని కాలువపై రెండు కిలోమీటర్ల మేర బిటి రోడ్డు నిర్మాణం, 6,వ కాలువ పూడిక పనులు చేయాలని రైతుల పక్షాన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నలజాల రామారావు, మండాది శీను వీరేపల్లి నాగమోహన్రావు శ్రీను మరియు తదితరులు రైతులు ఉన్నారు.

## వినాయకుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

-కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా

నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్.3(తెలంగాణ దినపత్రిక)



మండల కేంద్రమైన పి ఎన్ జి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మంగళవారం రాత్రి కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా ఆర్ఎంపీ డాక్టర్ రవి అన్నసంతర్పణ నిర్వహించారు తొమ్మిది రోజులపాటు వినాయకుని వద్ద నియమనిష్టలతో పూజలందుకున్న వినాయకుని వద్ద భక్తుల రద్దీ నెలకొంది. తొమ్మిది రోజులపాటు నిత్య పూజలు అందుకున్న గణేశుడు 9వ రోజు నిమజ్జనం ఉన్నందున 9 రోజులలో ఒకరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ప్రతియేటా జరుగుతుంది. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ వినాయకుని కృపా కటాక్షంతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సతీష్, శేఖర్, ప్రవీణ్, రాజు, ధన్ రుత్ ఉన్నారు.

## విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన



నర్సంపేట సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలోని 15వ వార్డు తెలంగాణ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులతో సామూహిక కుంకుమార్చన ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున వచ్చి మహాలక్ష్మి దేవిని ఆరాధించారు, ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పవన్ శర్మ అయ్యగారు హాజరై కుంకుమార్చన ద్వారా ఆధ్యాత్మిక శోభ వెల్లువిరుస్తుంది అన్నారు. కేవలం నవరాత్రుల్లోనే కాకుండా నిజ జీవితంలో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక,ధార్మికత, ప్రవృత్తి , సాంస్కృతి, జీవన విధానాలలో మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల భక్తులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు..

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక)





పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం రోజున వినాయక నిమజ్జనం సందర్భంగా అయ్యప్ప స్వామి గుడి నుండి అమర్ నగర్,మజీద్ చౌరస్తా,జెండా చౌరస్తా మీదుగా మినీ ట్యాంక్ బండ్ వరకు శోభాయాత్ర ఏర్పాట్లను బుధవారం వివిధ శాఖల అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను, ఎలక్ట్రిసిటీ,జియో ఫైబర్ డిష్ వైర్లను గుర్తించి సంబంధిత అధికారులకు తొలగించవలసిందిగా ఆదేశించారు.అలాగే శు క్రవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని దుకాణదారులు వారి దుకాణాల ముందు ఉన్నటువంటి సామాన్లను,వాహనాలను పెట్టరాదని పెట్టిన యెడల ట్రాఫిక్ పోలీసు వారు తీసుకువెళ్లడం జరుగుతుందని కావున దుకాణ యజమానులు గమనించవలసిందిగా తెలియజేశారు.ప్రతి మండప నిర్వాహకులు పోలీసు వారు తెలియజేసిన విధంగా శుక్రవారం రోజు రాత్రి 12 గంటల వరకు ఆహ్లాదకరమైన వాతావరణంలో గణనాథుల నిమజ్జనం చేసుకోవాలని అలాగే ఎలక్ట్రిసిటీ వైర్ల పట్ల చాల జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలను వెంట తీసుకురాకూడదని విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ ఆధ్వర్యంలో మినీ ట్యాంక్ బండ్ వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని రెండు భారీ క్రేన్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని ప్రతిఒక్కరు మున్సిపల్ పోలీస్ వారికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశం ఆర్. డి.ఓ.గంగయ్య,ఏ.సీ.పీ.గజ్జి కృష్ణ,సి.ఐ. ప్రవీణ్ కుమార్,ట్రాఫిక్ సి.ఐ.అనిల్ కుమార్ ఎలక్ట్రిసిటీ డి.ఈ.మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్,వినయ్ మున్సిపల్ సిబ్బంది,పోలీసు సిబ్బంది ఎలక్ట్రిసిటీ సిబ్బంది పాల్గొన్నారు.

### బిబీజేపీ తెలంగాణ రాష్ట్ర రథసారథి శ్రీ ఎన్. రామచందర్ రావు గారు అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారి

అక్కన్నపేట . మండల్ తెలంగాణ పత్రిక.03



కరీంనగర్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా బూత్ స్థాయి సమ్మేళనకు బయలుదేరిన అక్కన్నపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామాంచ మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో,అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్, మడక రవికుమార్, మాజీ %ర్% మోర్చా జిల్లా అధ్యక్షులు సునావత్ మోహన్ నాయక్, జిల్లా కౌన్సిల్ నెంబర్ కర్ణాకంటి నరేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరచారి, సందవేనా కుమార్, మాలోత్ రాజు,, సలేంద్ర తిరుపతి,సాంక్రా సంతోష్,కుంట స్వప్న, బాబు రావు,అనిల్, రైనా, సిరం రాజయ్య,జిల్లా కనుకయ్య, లకపతి, రాజకుమార్ చంద్రం, రాజశేఖర్, రవీందర్,గారు ,నాయకులు మరియు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య సన్నిధిలో అన్నదానం

-హాజరైన అశేష భక్తజనం.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





రామన్నగూడెం గ్రామంలోని గంగమ్మ తల్లి ఒడికి అనుకోని ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున శివాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని భక్త మహాశయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా వినాయక మండపానికి చేరుకొని పూజ కార్యక్రమాలు ముగించుకొని అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు.ఈ అన్నదాన కార్యక్రమంలో శివాలయం ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాణా ప్రతాప్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

సదాశివపేట, ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక)





రాణా ప్రతాప్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం యూత్ అధ్యక్షుడు అయినటువంటి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ పిల్లోడి విశ్వనాథం దంపతులు వేద పండితుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో గణపతి హొమం మరియు గణపతి పూజ నిర్వహించారు. తదనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూత్ సభ్యులు గణపతి మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. మండపాన్ని చూడడానికి ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పిల్లోడి జయమ్మ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు పిల్లోడి రామ్ కుమార్, పిల్లోడి లక్ష్మణ్ కుమార్ మరియు యూత్ సభ్యులు రాజు, శివ, శ్రీకాంత్, మహాలింగం, కిరణ్, గాండ్ల మల్లన్న, సిద్ధూ, చీల విషు, బొంతపల్లి శ్రీనివాస్, వెంకట్, గంట రవి, రాము మరియు అల్లోల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గోపలగిరి - చర్లపాలెంలో మహా అన్నదానం

తొర్రూరు, (తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



మండలం గోపలగిరి, చర్లపాలెం గ్రామాల్లో బుధవారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గోపలగిరిలో జరిగిన అన్నదానంలో గ్రామస్తులు విస్తృతంగా పాల్గొన్నారు.అనంతరం చర్లపాలెం గ్రామానికి చేరుకున్న చైర్మన్‌కు మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. యువకులు డప్పులు మోగిస్తూ ఊరంతా ర్యాలీగా తీసుకెళ్లి గణపతి మండపానికి చేర్చారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దైవచింతనతోనే మనిషిలో మార్పు వస్తుంది. దైవం - ధర్మం నమ్మినవారు ఎప్పుడూ సన్మార్గంలో నడుస్తారు. గణపయ్య ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం , సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, చిట్టిమల్ల మహేష్, ఎద్దు మహేష్ యాదవ్, యనమాల రాకేష్, రవి, అంజయ్య, బుచ్చిరెడ్డి, హరికృష్ణ, మురళి, రామ్మోహన్ రెడ్డి, గజ్జి యాకయ్య, పులి గుజ్జ రామచంద్రు, సింగారపు యాకన్న తదితరులు పాల్గొన్నారు. మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చికుర్తి విద్యార్థులకు మండల స్థాయి కబడ్డీ ప్రథమ బహుమతి

సంగారెడ్డి(తెలంగాణ పత్రిక ) న్యూస్ ప్రతినిధి...సెప్టెంబర్ 03



న్యాల్ కల్. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హద్నూర్ లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ మండల స్థాయి కబడ్డీ లో చీకుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థుల కు ప్రథమ బహుమతి వచ్చిందని ఎచ్ ఏం రేష్మ యాస్మిన్ తెలిపారు. బహుమతి నీ మండల విద్యాధికారి మారుతి రాథోడ్ అందజేయడం జరిగిందని ఆమె అన్నారు. విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు హంస, రాజేశ్వరి ఉన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి మండల స్థాయి కబడ్డీ గెలవడం ఆనందంగా ఉందని విద్యార్థులు అన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# దివాలా కోరు విధానాలతో పత్తి రైతుల ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్న కేంద్ర ప్రభుత్వం

**-పత్తి దిగుమతులపై ఎత్తివేసిన పన్నులను పునరుద్ధరించాలి**

**-పత్తికి కనీస మద్దతు ధర క్వింటాకు 10,075 రూపాయలు ప్రకటించాలి**

**-ఎస్ కె ఎం ఆధ్వర్యంలో తాహసిల్దార్ ధర్నాలో జిల్లా కన్వీనర్ కుసుంబ బాబురావు**

నర్సంపేట సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక

కేంద్ర ప్రభుత్వ దివాలా కోరు విధానాలతో దేశీయ పత్తి రైతులు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) జిల్లా కన్వీనర్ కుసుంబా బాబురావు అన్నారు. ఈరోజు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) పిలుపుమేరకు రైతు సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట తాహాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి కార్యాలయ అధికారికి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్కేయం డివిజన్ కన్వీనర్ కోరబోయిన కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఆందోళనలో జిల్లా కన్వీనర్ కుసుంబ బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ



ప్రభుత్వం స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చి విదేశీ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ మన దేశ రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టుకున్నదని ఈ క్రమంలో విదేశీ పత్తి దిగుమతులపై 11% సుంకాలను ఎత్తివేయడం ఆందోళనకరమని ఇప్పటికే ఆత్మహత్యలలో పత్తి రైతులు సంఖ్య వేలాదిగా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగానికి అండగా పండించిన పంటలకు కనీసం మద్దతు ధర కల్పించాల్సింది పోయి కార్పోరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు దళారులకు మార్కెట్ వ్యవస్థను ధారధత్త0 చేసి రైతులు వ్యవసాయం చేయలేని స్థితికి నెట్టివేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తక్షణమే పత్తి దిగుమతులపై ఎత్తివేసిన సుంకాలను రద్దుచేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా పత్తికి కనీస మద్దతు ధరను నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు కనీసం 25 లక్షలు ఎక్స్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఎం డివిజన్ కన్వీనర్ కేశెట్టి సదానందం యు పి ఎన్ ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి రైతు సంఘం జిల్లా డివిజన్ నాయకులు నాగెల్లి కొమురయ్య అయిత యాకయ్య ఎస్కే అన్వర్ కట్కూరి శ్రీనివాసరెడ్డి కర్నే సాంబయ్య అనుమాల రమేష్ పిట్టల సతీష్ పాత్కాల సుధాకర్ జిలకర సుదర్శన్ నీరటి బాల కొమురు బానోతు సమ్మయ్య గౌరబోయిన అశోక్ వెంకన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాతూరి కి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి కిరీటం

సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 3(తెలంగాణ పత్రిక )

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం అందుకున్నారు. నేడు హైదరాబాద్ లో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో చైర్మన్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నిత్యానందరావు చేతుల మీదుగా సిరిసిల్ల ప్రభుత్వ ఉపాధ్యాయులు పాతూరి మహేందర్ రెడ్డి అందుకున్నారు. సిరిసిల్ల పట్టణములోని కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో ఆంగ్లం ఉపాధ్యాయులు పనిచేస్తున్న మహేందర్ రెడ్డి1996లో ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. పని చేసిన ప్రతి పాఠశాలలో అంకితభావంతో పనిచేసి విద్యార్థుల సంఖ్యను పెంచారు. పాఠశాల మౌళిక వసతుల పట్ల శ్రద్ధను చూపి విరాళాలు సేకరించి విద్యార్థులకు అన్ని వసతులను ఏర్పాటు చేసి పాఠశాలను తీర్చిదిద్దారు. పాఠశాలకు స్వయంగా ఆర్థిక వనరులను అందించి పిల్లలను ప్రోత్సహించి వారిలో ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపే ఉద్దేశంతో తన తండ్రి పేరు మీద పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్,సిల్వర్ మెడల్స్ అందిస్తున్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం స్టడీ మెటీరియల్ను ఉచితంగా అందించేవారు. బాల సభ,ఇంకుడు



గుంతల నిర్మాణం , కిచెన్ గార్డెన్ సేంద్రీయ ఎరువుల తయారీ, పాఠశాల సుందరీకరణ మొదలగు కార్యక్రమాలను పిల్లల చేత చేయించేవారు. తన బోధనా సబ్జెక్ట్ లో ప్రతి సంవత్సరం 100% ఫలితాలు సాధించేలా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేవారు. వెనకబడిన విద్యార్థులను ప్రోత్సహించి ప్రత్యేక తరగతులను తీసుకునేవారు. పాఠశాలలో పిల్లలకు వినూత్న కార్యక్రమాలను పరిచయం చేస్తూ చదవడమే కాకుండా విద్యార్థులలో మానవతా విలువలను మంచి లక్షణాలను పెంపొందించే ఉద్దేశంతో నిజాయితి దుకాణం ,మానవత్వపు గోడ ,పెన్ బ్యాంకులను పాఠశాలల్లో కొత్తగా ప్రవేశపెట్టి పిల్లలను ప్రోత్సహించేవారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని పాఠశాలలో వాటిని ప్రవేశపెట్టి ప్రత్యేక వెబ్సైటు, బల్క్ ఎస్ ఎం ఎస్, సిస్టం నిర్వహణ మొదలగు కార్యక్రమాలను నిర్వహించేవారు. పాఠశాల కార్యక్రమాల్లో భాగంగా బడిబాట,హరిత హారం ప్రచార రథాలు , వన విజ్ఞానం,డిజిటల్ విద్యా భోధన మొదలగు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని అమలు చేసారు. కరోనా సమయంలో ఖాళీగా కూర్చోక ఆన్లైన్ కోర్సులు రాసి రాష్టంలో అత్యదికంగా 1791 ప్రశంశా పత్రాలు అందుకని రికార్డును సృష్టించారు. ఉపాధ్యాయుడిగా 29 సంవత్సరాల ఆయన అకుంఠిత దీక్షకు అంకిత భావానికి గుర్తుగా జిల్లా ఉత్తమ ఉపాద్యాయ అవార్డ్, స్వచ్ఛ విద్యాలయ రాష్ట్ర అవార్డు,టూటర్స్ ప్రైడ్ ఐడియల్ టీచర్ రాష్ట అవార్డ్,రాష్ట్ర ఉత్తమ ఉపాద్యాయ అవార్డ్,అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు,నేషనల్ ఇంటిగ్రటేడ్ అవార్డ్, రాష్ట్ర గురుబ్రహ్మ అవార్డు, విద్యా బూషణ్ రాష్ట్ర అవార్డు, సేవారత్న రాష్ట్ర స్థాయి అవార్డ్, వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ గోల్డ్ మెడల్, సావిత్రిబాయి పులే విశిష్ట సేవా పురస్కారం, కరోనా వారియర్ రాష్ట్ర స్థాయి పురస్కారం, గ్లోబల్ టీచర్ అవార్డు, విశ్వగురు ఇంటర్నేషనల్ అవార్డు, ప్రైడ్ అఫ్ ఇండియా నంది అవార్డు, ఎక్సుక్లుసివ్ వరల్డ్ రికార్డు అవార్డు, విద్యారత్న జాతీయ పురస్కారం మొదలగు అనేక అవార్డులను అందుకున్నారు.

# యువత స్వయంకృషితో ఎదగాలి...

**-కద్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

యువత స్వయంకృషితో ఎదగాలని రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను



వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. బుధవారం మండలంలోని కడ్తాల్ గ్రామంలో శారద చందర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఇరానీ టీ స్టాల్ ను దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎవరి మీద ఆధారపడకుండా స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా శారద చందర్ దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భిక్య నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయకులు పాండు లక్ పతి రామచందర్ హరియా శ్రీను లక్ష్మణ్ కోటియా మహేష్ నరేష్ మల్లేష్ శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకునికి వినతి పత్రం అందించిన brs పార్టీ జిల్లా అధ్యక్షురాలు

**-ఈ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి మేలుకొలుపు దేవుడా**

**-రైతులు యూరియాకోసం పడే కష్టాలను వారికి కనువింపు అయ్యేలాగా చూడు**

చిట్యాల, తెలంగాణ పత్రిక:

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో రైతులకు వెంటనే యూరియా అందించాలని రహదారిపై ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కోసం ఎంతగానో ఇబ్బంది పడుతున్న రైతులను పట్టించుకోకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో కాళేశ్వరాన్ని కట్టిన కేసీఆర్



గారి పై అక్రమంగా కేసులు పెట్టడం సిగ్గుచేటు సకాలంలో రైతులకు యూరియా అందించకుండా కేవలం కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా ప్రభుత్వం ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు మానుకొని రైతులకు సకాలంలో



యూరియా అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి గారి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో 800 మంది పోలీసులతో బందోబస్తు జిల్లా ఎస్పీ

సంగారెడ్డి సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

జిల్లాలో వినాయక నిమజ్జనానికి 8 00మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ బుధవారం తెలిపారు. ఈనెల 4వ తేదీ నుంచి ఆరవ తేదీ వరకు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. నిమజ్జన వేడుకల్లో డిజె సౌండ్ వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి మంటప నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరి పాటించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులకు విరుద్ధంగా ఏ పనులు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని నిమజ్జన వేడుకల్లో ఎలాంటి పరిస్థితులు తలెత్తకుండా సామరస్యంగా వినాయక నిమజ్జనం చేసుకోవాలని ఆయన తెలిపారు.



# పద్మావతి మోటార్స్ షోరూంను ప్రారంభించిన...ఎమ్మెల్యే విజయ రమణారావు..

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పద్మావతి మోటార్స్ ఈవి స్కూటీ షోరూంను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన అనంతరం యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పూసాల భక్త మార్కండేయ స్వామి ఆలయంలో గోమాత పూజలు



పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక)

నవరాత్రులలో భాగంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పూసాలలో గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏకాదశి ని పురస్కరించుకొని భక్త మార్కండేయ స్వామి ఆలయంలో గోమాత పూజ మహోత్సవమును భక్తుల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు.గోమాతలో 33 వేల దేవతలు కొలువై ఉన్నాయని పురాణాలు చెబుతున్నాయని వాటిని ప్రసన్నం చేసుకొని గోమాత ఆశీర్వచనం పొందడం ద్వారా చక్కటి ఫలితం లభిస్తుందని పూజారులు పేర్కొన్నారు.పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు గోమాతకు పూజలు నిర్వహించి గాసం అందించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఛైర్మెన్ వల్స నీలయ్య, బుర్ర శ్రీధర్,ఒడ్నాల రమేష్,బుర్ర సునీల్,జూలూరి రాజమౌళి,సత్తయ్య,మేడిశెట్టి లక్ష్మీకాంతం లతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న... పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక)

వినాయక నవత్రులను పురస్కరించుకొని బుధవారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ మున్సిపల్ పరిధిలో పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు తదుపరి ఆయా గణేష్ మండపాల నిర్వహకులు ఎమ్మెల్యే కు ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ,గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగే గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా మండపాల కమిటీ సభ్యులు,మహిళలు,భక్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నేత మేకల హరినాథ్ ఏర్పాటు చేసిన వినాయకుని సందర్శించిన:ఎమ్మెల్యే, కార్పొరేటర్

**-నాయకులను శాలువాతో సన్మానించిన మేకల హరినాథ్..**



సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 03 తెలంగాణ పత్రిక :

వినాయక నవరాత్రుల పురస్కరించుకొని,ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ ఎల్బీనగర్ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి మంగళవారం రాత్రి మేకల హరినాథ్ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ నరేంద్ర గౌడ్,మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు, సీనియర్ నాయకుడు జంగయ్య ముఖ్య అతిథిగా హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భం గా మండప నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలవాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లోమట్టి శీను,బుర్రి యాదగిరి,కుమ్మరి బాలరాజు,పిట్ల రాజు ముదిరాజ్,గణేష్,గుడి రాజు,అశోక్,చాకలి వెంకటేష్,మహిళా నాయకులు మహిళా అధ్యక్షురాలు లలిత,దేవి,కాలనీ వాసులు వేణు,లక్ష్మణ్, రాములు,మహేష్,శేఖర్,వాసుచారి,మల్లి, దుబాయ్ యాదగిరి,శీను తదితరులు పాల్గొన్నారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కుటుంబ కలహాలతో కూతురు మృతి

నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 3, (తెలంగాణ దినపత్రిక)



తల్లిదండ్రులు సంసార విషయంలో తరచూ గొడవలు పడుతుండడంతో మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన బండల మైసయ్య, అతని భార్య సమంత, తరచూ గొడవలు పడుతున్నారని ఈ క్రమంలో ఈ నెల 2వ తారీకు మంగళవారం రోజు సాయంత్రం ఇంటి బయట తల్లిదండ్రులు గొడవ పడుతుండగా వారి కూతురు బండల అక్షిత, (21) తల్లిదండ్రుల వద్దకు వెళ్లి మీరు ఎందుకు గొడవ పడుతున్నారని అడిగి ఇంట్లోకి వెళ్లి తన చున్నితో ఇంట్లో ఉన్న దూలానికి ఉరి వేసుకుంది. కొద్దిసేపటికి తల్లిదండ్రులు ఇంట్లోకి వచ్చి చూసేసరికి కూతురు అక్షిత ఉరివేసుకొని ఉంది. కొన ఊపిరితో ఉన్న అక్షితను వారు కిందికి దింపారు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న అక్షిత కొద్దిసేపటి తర్వాత అక్షిత ఇంట్లోనే మరణించింది. మృతురాలి తండ్రి మైసయ్య బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోస్టుమార్టం నిమిత్తం అక్షిత అమృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

# అఫ్గాన్‌లో 1,400కు పెరిగిన మృతుల సంఖ్య

-మొదటి పేజీ తరువాయి

మారుమూల కొండ ప్రాంతాలకు సహాయ బృందాలు వెళ్లే వీలు లేకపోవడంతో అక్కడి పరిస్థితి తెలియరావడం లేదు. ఇళ్లన్నీ మట్టి, కలపతో నిర్మించినవి కావడంతో భూకంపం కారణంగా అవన్నీ నేలమట్టమయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో తప్పించుకునే అవకాశం లేకపోయింది. తాలిబన్ ప్రభుత్వాన్ని ఒక రష్యా మినహా మిగతా దేశాలేవీ గుర్తించకపోవడంతో అంతర్జాతీయ సాయం అంతగా అందడం లేదు.

# పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన టీఆర్‌ఎఫ్‌కు నిధులు అందించినది వీరే

-మొదటి పేజీ తరువాయి

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టుల ప్రాణాలు తీసిన లష్కరే ముసుగు సంస్థ 'ది రెసిస్టెంట్ ఫ్రంట్'కు ఏయే దేశాల నుంచి నిధులు అందుతున్నాయనే కీలక వివరాలను ఎన్‌ఐఏ తాజాగా వెలికితీసింది. పాకిస్థాన్, గల్ఫ్, మలేసియా నుంచి టీఆర్‌ఎఫ్‌కు నిధులు అందినట్టు ఎన్‌ఐఏ గుర్తించింది. లష్కరే తొయిబా ముసుగు సంస్థగా టీఆర్‌ఎఫ్ ఉగ్రసంస్థను పాకిస్థాన్ ఏర్పాటు చేసింది. దీనిని జమ్మూకశ్మీర్‌లో వేళ్లూనుకునేలా చేసి స్థానిక సంస్థగా ప్రాజెక్ట్ చేసింది. తద్వారా జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులు కొనసాగించడం, ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్‌ఏటీఎఫ్) స్క్రూటినీలోకి రాకుండా చూసుకోవడం పాక్ వ్యూహంగా ఉన్నట్టు ఎన్‌ఐఏ పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం టీఆర్‌ఎఫ్ ఆపరేషన్‌పై ఎన్‌ఐఏ దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ క్రమంలో ముఖ్యంగా మలేసియా, గల్ఫ్ దేశాల నుంచి టీఆర్‌ఎఫ్‌కు నిధులు అందినట్టు గుర్తించింది. ఇందుకోసం 463 ఫోన్ కాల్స్‌ను విశ్లేషించింది. మలేసియాకు చెందిన యాసిర్ హయత్ అనే వ్యక్తి టీఆర్‌ఎఫ్‌కు రూ.9 లక్షలు ఇచ్చినట్టు గుర్తించింది. ఇతనికి లష్కరే మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది సాజిద్ మిర్ నెట్‌వర్క్‌కు చెందిన సంస్థలతో సంబంధం ఉందని వెలికితీసింది. ఫండ్స్ ఎరేంజ్ చేసేందుకు హయత్ పలుమార్లు మలేసియా వెళ్లినట్టు గుర్తించింది. ఇటీవల శ్రీనగర్, హంద్వార్‌లో జరిగిన దాడుల్లో టీఆర్‌ఎఫ్ విదేశీ నిధులకు సంబంబంధించిన కీలక పత్రాలు బయటకు రావడంతో టీఆర్‌ఎఫ్‌కు అందుతున్న టెర్రర్ ఫండింగ్‌పై మరింత లోతుగా విశ్లేషిస్తోంది ఎన్‌ఐఏ వెలికితీసిన తాజా సమాచారంతో పాక్‌ను ఎఫ్‌ఏటీఎఫ్ గ్రే లిస్ట్‌లో పెట్టాలని భారత్ బలంగా వాదించే అవకాశాలున్నాయి. 2018లో పాకిస్థాన్‌ను ఎఫ్‌ఏటీఎఫ్ గ్రేలిస్ట్‌లో చేర్చగా.. 2022లో ఎఫ్‌ఏటీఎఫ్ యాక్షన్ ప్లాన్ అమలు చేయడం ద్వారా గ్రేలిస్ట్ నుంచి పాక్ బయటపడిది. దీనిపై భారత్ గట్టి అభ్యంతరం తెలియజేసింది.

# చైనా పర్యటన బుల్లెట్ ప్రూఫ్ రైల్లో బయలుదేరిన ఉత్తరకొరియా అధ్యక్షుడు

-మొదటి పేజీ తరువాయి

సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచే ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ తాజాగా బుల్లెట్ ప్రూఫ్ రైల్లో చైనా పర్యటనకు వెళ్లారు. తన ప్రత్యేకమైన ప్రేవేటు రైల్లో ఆయన సోమవారం సాయంత్రం చైనాకు బయలుదేరారు. రెండో ప్రపంచయుద్ధం ముగిసి 80 సంవత్సరాలు అయిన నేపథ్యంలో చైనాలో జరుగుతున్న మిలిటరీ పరేడ్‌లో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన నేటి సాయంత్రం అక్కడకు చేరుకుంటారు. గతేడాది రష్యాలో పర్యటించిన కిమ్ తాజాగా చైనా పర్యటన చేపట్టారు. కిమ్ వెంట ఉత్తర కొరియా విదేశాంగ మంత్రి, ఇతర సీనియర్ అధికారులు కూడా ఉన్నారు. ఇక 2019లో చివరిసారిగా కిమ్, జీ సమావేశమయ్యారు. తాజా పర్యటనలో ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి పరేడ్‌ను వీక్షించనున్నారు. శక్తిమంతమైన ఇద్దరు దేశాధినేతలతో కిమ్ వేదిక పంచుకోవడం ఉత్తర కొరియా ప్రాధాన్యత పెరగడానికి సంకేతమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక కిమ్ కుటుంబం కూడా ఇదే రైలును వినియోగించింది. ఉత్తర కొరియాను ఏలిన కిమ్ తండ్రి కూడా ఇదే రైల్లో ప్రయాణించేవారు. భద్రతతో పాటు జర్నీని ఎంజాయ్ చేసేందుకు ఈ రైలును కిమ్ ఇష్టపడతారని సమాచారం. గతంలో రష్యా పర్యటనకు కూడా ఇదే రైల్లో కిమ్ వెళ్లారు. ఉత్తరకొరియాకు చైనా ఎప్పటి నుంచో అండగా ఉంటున్న విషయం తెలిసిందే. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల ఆంక్షలతో ఇక్కట్ల పాలైన ఉత్తర కొరియాకు ఒకే ఒక దిక్కుగా చైనా నిలుస్తోంది. ఇటీవల కాలంలో కిమ్ రష్యాకు కూడా దగ్గరయ్యారు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆయుధాలు, సైనికులను ఉత్తర కొరియా సమకూరు స్తోందని అమెరికా ఆరోపించింది. రష్యా, చైనా, ఉత్తర కొరియా మధ్య బంధం మరింతగా బలోపేతం అవుతోందనేందుకు కిమ్ చైనా పర్యటన ప్రధాన సంకేతమని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. దౌత్య సంబంధాల్లో కిమ్ ప్రాముఖ్యత తాజా పర్యటనతో మరింత పెరిగిందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇక 2019లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఉత్తరకొరియాలో పర్యటించారు. కొరియా ద్వీకల్పంలో అణ్వా యుధాలు ఉండకూడదని ఆ సందర్భంగా పిలుపునిచ్చారు. అంతకుముందు పది నెలల కాలంలో కిమ్ ఏకంగా నాలుగు సార్లు చైనాలో పర్యటించారు. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలతో సఖ్యత పెంపొందించుకునేందుకు చైనా సహకరించాలని కోరారు.

# మద్యం టెండర్లో గౌడులకు 25 శాతం వాటా ఇవ్వాలి

-మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్

నర్సంపేట సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక



కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 25 శాతం వాటా ఇవ్వాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ డిమాండ్ చేశారు.పట్టణంలో బుదవారం మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుఖాణాలలో 15 శాతంకెటాయించడం జరిగిందన్నారు. కామారెడ్డి లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టోలో గౌడ కులస్తులకు మద్యం దుఃఖణాల కేటాయింపులో 25 శాతం ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో గౌడ్స్ కు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. కామారెడ్డి లో కాంగ్రెస్ ఇచ్చిన ప్రకారంగా 25 శాతం వాటా డిక్లరేషన్ విస్మరించడం సరికాదన్నారు.మద్యం టెండర్లలో 3 లక్షలు కాకుండా 2 లక్షలు కుదించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలన్నారు. రెండేళ్లుగా తాటి చెట్ల పైనుంచి పడి చనిపోయిన, గాయపడిన 7 వందల మంది గీత కార్మికులకు పెండింగ్ లో 7 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని, జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, 50 సంహాత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి పింఛన్ మంజూరు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

మోకుదెబ్బ జిల్లా ప్రచార కార్యదర్శి గా శ్యామ్ సుందర్ గౌడ్

దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొమ్మగాని శ్యామ్ సుందర్ గౌడ్ ను మోకుదెబ్బ హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. గత రెండేళ్లుగా శ్యామ్ కుమార్ గౌడ్ గౌడ కులస్తులకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించిన ట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి బోడిగే మల్లేశంగౌడ్, మేరుగు మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుని గుట్ట తండాలో అన్నదాన కార్యక్రమం

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3.



కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండాలో సేవాలాల్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సేవలల్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించి గణేశునికి తాండవాసులందరూ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . తాండవాసులందరికీ గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేశుని కృప దీవెనలను ఎల్లవేళలా ఉండాలని వారు దీవించారు. రైతుల యొక్క పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఉత్సవ కమిటీ వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో తాండ నాయక్ గూగులోత్ దేవుల ఏ ఐ బి ఎస్ ఎస్ మండల అధ్యక్షులు కోలా ఫాకీరా నాయక్ మాజీ సర్పంచ్ గుగులోత్ తుకారం గ్రామ పెద్దలు కొర్ర విట్టల్ బధ్యానాయక్ సర్దార్ సింగ్ పాకిరనాయక్ రమేష్ కిషన్ సురేష్ రవి గణేష్ ఉత్సాహ కమిటీ అధ్యక్షులు పవన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గోపాల్ కిషన్ సేవాలాల్ కమిటీ దేవుని గుట్ట అధ్యక్షులు సీతారాం నాయక్ నిజాంబాద్ జిల్లా సేవాలాల్ సేన కమిటీ కార్యవర్గ సభ్యులు తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటా - ఎం ఎల్ ఏ ప్రేమ్ సాగర్ రావు

-చెప్పింది చేసి తీరుతా ఎం ఎల్ ఏ ప్రేమ్ సాగర్ రావు

-రెండు, మూడు రోజుల్లో ఎరువుల పంపిణీ

సెప్టెంబర్ 03,లక్షెట్టిపేట(తెలంగాణ పత్రిక )





మంచిర్యాల నియోజకవర్గం రైతులకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తీపి కబురు చెప్పారు. రెండు, మూడు రోజుల్లో ఎరువులు పంపిణీ జరుగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. బుధవారం లక్షెట్టిపేటలో దండెపల్లి, హాజీపూర్, లక్షెట్టిపేట మండలాల రైతుల సమావేశంలో హైదరాబాద్ నుంచి వీడియో కాల్ లో మాట్లాడారు. సంబంధిత మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ లతో మాట్లాడి 400 టన్నుల ఎరువులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. 8,800 బస్తాలలో నాలుగు వేల బస్తాలు దండెపల్లి మండలం, మూడు వేలు లక్సెట్టిపేట మండలంకు, 1200 హాజీపూర్ మండలం, 500 బస్తాలు మంచిర్యాల, నస్పూర్ మండలాలకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈనెల 9,10 తేదీల లోపు పూర్తి కోట 72 వేల బస్తాలు సరఫరా అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఎరువుల కోసం ఆందోళన చెంది భారీ క్యూలై న్ లో నిలుచుని ఇబ్బంది పడవద్దని కోరారు. గ్రామానికి ఎరువులు తీసుకువచ్చి రైతులకు ఇంటి సమీపంలో నే పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎరువులు అందక ఎకరం పంటకు నష్టం జరిగినా నాదే బాధ్యత అని స్పష్టం చేశారు. రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు.

## పంట నష్టం ఇప్పిస్తా

వర్షాల వలన పంట నష్టపోయిన రైతులకు పరిహారం అక్టోబర్ మాసం ముగింపు లోపు ఇప్పిస్తానని ప్రేమ్ సాగర్ రావు భరోసా ఇచ్చారు. పంట నష్టం సర్వే జరిగితే తప్ప కేంద్రం పరిహారం విడుదల చేయదని అన్నారు. నీరు ఇంకిపోయిన తర్వాత కేంద్ర, రాష్ట్ర అధికార యంత్రాంగం పంటలు, రహదారులు ఇతర ప్రకృతి నష్టాన్ని పర్యటనలో అంచనా వేస్తారని తెలిపారు.

## 20 ఏండ్లు ఏమి చేశారు

20 ఏండ్లు అధికారం అనుభవించిన వ్యక్తి రైతులకు ఏమి మేలు చేశాడని ప్రశ్నించారు. వరద నష్టం ఇవ్వడం లేదని కపట ప్రేమ ఒలకపోసే నాయకునికి పంట నష్టం ఎప్పుడు, ఎలా వస్తుందో తెలియకపోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవాచేశారు. నన్ను నమ్మిన రైతులు, ప్రజానీకానికి ఎలాంటి కష్టాలు రానివ్వనని పునరుద్ఘాటించారు. పూటకో మాట మాట్లాడనని చెప్పింది చేసి తీరుతానని ప్రేమ్ సాగర్ రావు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా అర్జీపిస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ ప్రేమ్ చెంద్, పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, మాజీ మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేలా రాజు, డీసీసీ అధికార ప్రతినిధి పూర్ణ చెందర్ రావు, బియ్యల తిరుపతి, దండేపల్లి మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు, మడిపెల్లి స్వామి మరియు మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, మాజీ కౌన్సిలర్ మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు...

# భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రులు నిర్వహించడం అభినందనీయం: జంపన ప్రతాప్







సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 03 తెలంగాణ పత్రిక :

కంటోన్మెంట్ బోర్డు పలు వార్డులో సిక్కు విలేజ్,లబేరర్స్ లైన్ యూత్ అసోసియేషన్, ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వర మండపంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేసారు.ఈ సందర్బంగా నిర్వాహకులు జంపన ప్రతాప్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ గత 87 సంవత్సరాలుగా యువజన సంఘం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వాతావరణం లో. భక్తిశ్రద్దలతో వినాయక నవరాత్రులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలోమహేందర్,బండి శ్రీనివాస్, ప్రభు గౌడ్,యస్వంత్,కుశల,గిరి,రాకేష్, ప్రవీణ్,అనిల్ సాయి తదితరులు పాల్గొన్నారు..

## నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలి: జంపన ప్రతాప్...

న్యూ బోయిన్ పల్లి నూతన్ కాలనీ సంజీవయ్య సొసైటీ లోని బోయినపల్లి రెడ్ టైగర్స్,మారుతి నగర్,మలాని కాలనీల లో నెలకొల్పిన గణేష్ మండపాలను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి మహెూత్సవం అనంతరం నిమజ్జన ఊరేగింపు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని మండప నిర్వాహకులకు జంపన ప్రతాప్ సూచించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ ను మండపాల నిర్వహకులు శాలువాతో సన్మానించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని జంపన ప్రతాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాకేష్,యాదగిరి,చిన్న, శివ,నిఖిల్,నిశాంత్,అరుణ్,హరి కృష్ణ, నవీన్,దినేష్,మణికంఠ,చిట్టెమ్మ,లక్ష్మీ హేమలత తదితరులు పాల్గొన్నారు..

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు ప్రాధాన్యమివ్వాలి

-నియోజకవర్గ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్

నర్సంపేట సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20% శాతం సీట్లు కేటాయించి అధిక ప్రాధాన్యమివ్వాలని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ని హన్మకొండలోని వారి సగృహంలో కలిసి వినతి పత్రాన్ని అందించిన నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ , వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరవి పరమేష్ ..ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్



మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు 20% శాతం సీట్లు ఇవ్వాలని కోరడం జరిగిందని అన్నారు..ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్దలు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న నేను తప్పక అమలు చేస్తామని అన్నారు, యూత్ కాంగ్రెస్ తోనే కాంగ్రెస్ పార్టీకి, దేశానికి బంగారు భవిష్యత్ అని కొనియాడారు, యువత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు కష్టపడి పని చేసే ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలోనే అధిక ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లా గౌడ్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్కె షఫిక్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నరిగె ప్రవీణ్, శ్రీకాంత్, అవినాష్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు..

# చికుర్తి విద్యార్థులకు మండల స్థాయి కబడ్డీ ప్రథమ బహుమతి

సంగారెడ్డి(తెలంగాణ పత్రిక ) న్యూస్ ప్రతినిధి...సెప్టెంబర్ 03



న్యాల్ కల్. మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హద్నూర్ లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ మండల స్థాయి కబడ్డీ లో చీకుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థుల కు ప్రథమ బహుమతి వచ్చిందని ఎచ్ ఏం రేష్మ యాస్మిన్ తెలిపారు. బహుమతి నీ మండల విద్యాధికారి మారుతి రాథోడ్ అందజేయడం జరిగిందని ఆమె అన్నారు. విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు హంస, రాజేశ్వరి ఉన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి మండల స్థాయి కబడ్డీ గెలవడం ఆనందంగా ఉందని విద్యార్థులు అన్నారు.

# కొడిమ్యాలలో వినాయకుల దర్శనానికి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

కొడిమ్యాల, సెప్టెంబర్ 03: తెలంగాణ పత్రిక.:



కొడిమ్యాల మండల కేంద్రంలోని వివిధ గణేశ మండపాలను మాజీ శాసనసభ్యులు సుంకే రవి శంకర్ మంగళవారం సందర్శించారు.పద్మశాలి సేవా సంఘం, రెడ్ స్టార్ యూత్ సంఘం, గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలోని వినాయకులను ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ గణనాథుడిని అభ్యర్థించి ప్రజల శాంతి, సౌభాగ్యం కోరారు.వారి వెంట టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొత్తూరు స్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, నాయకులు అంకం రాజేశం, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, పర్లపల్లి ప్రభుదాస్, బైరి వెంకటి, నేరెళ్ల మహేష్, బల్కం మల్లేశం, సుకూర్, మొగిలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్వాసింగ్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల మహా అన్నదానం

కోదాడ : సెప్టెంబర్ 03 ( తెలంగాణ పత్రిక )

కాన్వాసింగ్ గణేష్ ఉత్సవ కమిటీ గణేష్ నవరాత్రుల సందర్భంగా బుధవారం కోదాడ పట్టణ వర్తక సంఘం వీధిలో గణేష్ నవరాత్రుల అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్ లు పాల్గొని గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్ లు అన్నారు.ఈ సందర్భంగా కాన్వాసింగ్ అసోసియేషన్ మహా అన్నదాన కార్యక్రమానికి నాయకులు పాల్గొని ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అన్నదానం సందర్భంగా కమిటీ సభ్యులు స్వామివారి లడ్డూను



వేలంపాట వేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ, మధుసూదన్, మాజీ ఎంపీపీ చింతా కవితా రెడ్డి, అనంతగిరి మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, గట్ల కోటేశ్వరరావు, అసోసియేషన్



అధ్యక్షులు అర్వపల్లి హనుమంతరావు, ఉపాధ్యక్షులు చాప గోవిందరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, సహాయ కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాసరావు, కోశాధికారి సముద్రాల బద్రిష్, బొడ్ల నాగేశ్వరరావు, ఆగిర్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# మండల ఫైనల్ ఓటర్ జాబితా విడుదల

-ఎంపీడీవో స్వరూప తెలిపిన వివరాలు

కొడిమ్యాల, సెప్టెంబర్ 03. (పత్రిక):

కొత్తగా జరుగనున్న 2025 గ్రామపంచాయతీ ఎన్నికల నిమిత్తంగా, కొడిమ్యాల మండలంలోని 24 గ్రామపంచాయతీలకు సంబంధించిన ఫైనల్ ఓటర్ జాబితాను మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) స్వరూప మంగళవారం విడుదల చేశారు.మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మొత్తం 216 వార్డులకు సంబంధించి ఓటర్ల సంఖ్య 38,422. వీరిలో పురుషులు 19,854 మంది కాగా,మహిళలు 18,568 మంది ఉన్నారు,"అని తెలిపారు.ఈ



సందర్భంగా మండలంలోని అన్ని 24 గ్రామపంచాయతీల్లో ఓటర్ల తుది జాబితాను కూడా ప్రకటించామని ఆమె వివరించారు.ఓటర్ల వివరణ:విభాగం సంఖ్య.మొత్తం ఓటర్లు 38,422.పురుష ఓటర్లు 19,854.మహిళా ఓటర్లు 18,568 గ్రామపంచాయతీలు 24.వార్డులు 216.పోలింగ్ కేంద్రాలు 216.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వి.వెంకటేశ్వర్లు. ఎంపీ ఓ.టీ.చంద్రశేఖర్ ఏ ఈ.బి సురేష్ సీనియర్ అసిస్టెంట్.కే శివకృష్ణ జూనియర్ అసిస్టెంట్.ఏ నిఖిల జూనియర్ అసిస్టెంట్.డి మధుసూదన్ రావు టైపిస్ట్. కార్యాలయ సిబ్బంది లక్ష్మీకాంతం..ప్రశాంత్.తుది ఓటర్ జాబితా ప్రకటన అనంతరం,గ్రామస్థాయిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి తదుపరి కార్యాచరణ ప్రారంభమవుతుందని అధికార వర్గాలు తెలియజేశాయి.

# భక్తిశ్రద్ధల మధ్య గణనాథుడి సన్నిధిలో అన్నదానం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3:

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్, శ్రీరామ్ నగర్ (బి)లో గణపతి మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గణపతికి ప్రత్యేక



పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన వితరణ చేశారు. స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, గుమస్తా మధుసూదన్, రఘు రెడ్డి, సంతోష్, శ్రీరామ్, వజ్రప్ప, లింగప్ప, సాంబన్న, నరసింహ, దేవరాజ్, రాము, రాములు, సాయి, ఆసిఫ్, ముస్తకిం, రజాక్, రాంబాబు, ఉజిరప్ప, రవి మహేష్, విజయ్, బాబు, అజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్ కుక్కలు..... బెంబెల్కు ఎత్తుతున్న ప్రజలు..



రాయికల్ సెప్టెంబర్ 03(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో మరియు మండల వ్యాప్తంగా కుక్కల బెడదతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాల మీదికి ఎగబడుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు, గ్రామంలో కుక్కల స్వైరా విహారంతో చిన్నారులను బయటకు పంపించాలంటేనే భయం అవుతుందని తల్లిదండ్రులు తెలుపుతున్నారు. మండల,గ్రామ అధికారులు స్పందించి తక్షణమే కుక్కల బెడద నుంచి తమ గ్రామ ప్రజలను కాపాడాలని యువకులు కోరుకుంటున్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు



దేవరుప్పుల, సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలం లోని పెద్దమడుర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున గజాణన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిటీ శాశ్వత విగ్రహ దాత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలతో పాటు హోమం జరిపించారు.మొదట గణపతి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గణనాధుడి కృపతో ప్రతి సంవత్సరం జరుగుతున్న ఉత్సవాలు సామాజిక ఐక్యతకు, భక్తి భావనలకు ప్రతీక అన్నారు. ఇలాంటి కార్యక్రమంలో బాగస్వామ్యులు అవ్వడం ఆనందంగా ఉందన్నారు. అన్నదానం అన్నది అత్యుత్తమ దానం అని, భక్తుల సేవలో యువత ముందుకు రావడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు ఈ సందర్భంగా శ్రీకాంత్ దంపతులను శాలువాతో మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మల్లికార్జున గజాణన మండలి సభ్యులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు, మాతృదేవోభవ, పేరిట పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసిన

-నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్, 03(తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తన సొంత ఖర్చులతో గర్భిణీ స్త్రీలకు మాతృదేవోభవ పేరిట పోషకాహారం కిట్లను పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు కావలసిన మందులు, పౌష్టికాహారం ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు బుధవారం కిట్లను పంపిణీ చేశారు. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం , మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ శేఖర్ గౌడ్ ,సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్ ,వెల్దుర్తి టౌన్ అధ్యక్షుడు హౌస్ల మల్లేష్ ,జగ్గ శంకరయ్య గౌడ్, సీతయ్య గారి కృష్ణ,కొత్త ముత్తబాయ్, మైసయ్య, నరసింహారెడ్డి ,పెంటా రెడ్డి, రాజు రెడ్డి, మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# ముధోల్ వైన్స్ లో చోరీ

ముధోల్,03సెప్టెంబర్(తెలంగాణ పత్రిక):



మండల కేంద్రమైన ముధోల్ లోని రాజరాజేశ్వర వైన్స్ లో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. బుధవారం రోజు మాదిరిగా వైన్స్ ను తెరవడా నికి వెళ్ళగ చోరీకి గురైనట్లు వైన్స్ యజమానికి సిబ్బంది సమాచారం అందజేశారు. మంగళవారం రాత్రి గణేష్ నిమజ్జనం ఉండడంతో వైన్స్ వెనుక భాగాన పర్మిట్ రూమ్ లో నుండి గుర్తు తెలియని దుండగుడు చొరబడి ఇనుప రేకులను తొలగించి లోపలికి ప్రవేశించి నగదును ఎత్తుకె ళ్లినట్లు సీసీ టీవీ ఫుటేజ్ లో నమో దైంది. వైన్స్ లో ఉన్న రూ. 13230 దొంగలు ఎత్తుకెళ్లినట్లు యజమాని తెలిపారు. గత మూడు నెలల క్రితం వ్యవధిలో ఇదే వైన్స్ లో రెండుసార్లు చోరీ జరగడం గమనార్హం. చోరీ జ రిగిన విషయాన్ని తెలుసుకు న్న ఎస్సై బిట్ల పెర్సిస్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివ రాలను వైన్స్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# దేవరుప్పులలో జిపి ఉద్యోగ కార్మికుల ధర్నా

దేవరుప్పుల, సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక):



మండలంలోని జిపి కార్మిక ఉద్యోగులు బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జిపి కార్మిక ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నదని సిఐటియు మండల అధ్యక్షుడు బసవ బసవ రామచంద్రు అన్నారు. వెంటనే ప్రభుత్వం పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తాటి సురేష్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ లో వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్సై, అటవీ శాఖ అధికారి



జన్నారం భోజనపు సురేందర్ సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక)

జన్నారం మండలం కవ్వాల్ నేతకాని కాలనీ లో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో జన్నారం మండల ఎస్సై గొల్లపల్లి అనూష మరియు అటవీ శాఖ అధికారి మమత ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.బుధవారం కాలనీ వాసులు వారిని శాలువాలతో సన్మానించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఎస్సై, అటవీ అధికారి పాల్గొని పలువురికి భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమం కోసం ఊర చెరువు పరిశీలన

భీమారం సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక:



గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని భీమారం మండల కేంద్రంలోని కొత్తగూడెంలో గల ఊర చెరువును పరిశీలించిన ఎంపీ ఓ సతీష్ రెడ్డి మరియు ఎస్సై కే శ్వేత. ఈ సందర్భంగా అధికారులు చెరువు చుట్టూ చదును చేయించి అవసరమైన చోట మరమ్మత్తులు జరిపించారు. అనంతరం స్థానిక భీమారం ఏ ఈ శంకర్ లైన్ ఇన్స్పెక్టర్ రాయమల్లు ఆధ్వర్యంలో విద్యుత్ దీపాల పరిశీలన మరియు కరెంటు తీగలు సరి చేయుట గురించి పరిశీలించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు కల్పిస్తామని ఎస్ఐ కే శ్వేత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సతీష్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ అంజమ్మ, ఏ ఈ శంకర్, లైన్ ఇన్స్పెక్టర్ రాయమల్లు, పంచాయతీ సెక్రెటరీ కవిత మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనాడు ప్రెస్ రిపోర్టర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 3.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని.వలిగొండ :- ఈనాడు రిపోర్టర్ మైసయ్య ని పరామర్శించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ సూరకంటి వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు పడమటి మమత రెడ్డి ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,వలిగొండ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ అప్రోజ్, బలుగురి నరేష్, మన్యం ప్రకాష్ రెడ్డి, ఐటిపాముల ప్రభాకర్ , పోలేపాక సత్యనారాయణ, కృష్ణ, కాశమల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి పూజలు అందుకుంటాను..అందరి లోను వినాయకుడు..లారీ అసోసియేషన్44 రాజారెడ్డి

**-లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 6000 మందికి మహా అన్నదానం..**

**-పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి ఎమ్మెల్యేలు,కార్పొరేటర్,మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు,సభ్యుడు..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 03 తెలంగాణ పత్రిక :

శ్రీ వినాయక నవరాత్రులు పురస్కరించుకుని న్యూబోయిన్ పల్లిలో శ్రీ విగ్నేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా శ్రీ వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా శ్రీ విగ్నేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ రాజారెడ్డి ఆహ్వానం మేరకు



మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే,ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ సభ్యుడుపాండు యాదవ్, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సెక్రటరీ దండగుల యాదగిరి హాజరై వినాయకు నికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్యఅతిథు లను శాలువాతో సన్మానించారు.అనంతరం 6000 మందికి మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోప్రెసిడెంట్ 44 రాజారెడ్డి,నందన్ యాదవ్, జగదీశ్ రెడ్డి, శంకర్ రావు,మహేష్,రాంబాబు,మిట్టు,శివ కుమార్,సదానంద్ రెడ్డి,అమరేందర్ యాదవ్, జక్కుల చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఈ నెల 5 వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ :: సీసీఎల్ఏ, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్

**-అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి**

వరంగల్ జిల్లా సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక

గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిసిఎల్ఏ రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ సూచించారు.బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఈ వీసీ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం అమలులో భాగంగా...జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు





అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ**

జిల్లాకు సంబంధించి 165 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని... ఇందుకు తగ్గ పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తు తగు చర్యలు తీసుకొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ విసిలో డి ఆర్ వో విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం రాజ్యాంగ వ్యతిరేకం

కొడకండ్ల సెప్టెంబర్ 3 ( తెలంగాణ పత్రిక):

లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం రాజ్యాంగ వ్యతిరేకమనిలంబాడి హక్కుల పోరాట సమితి జై భారత్ ఎస్టి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు భూక్య శ్రీను నాయక్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులుగా ఉంటూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే వైఖరి తీసుకున్న సోయం బాబురావు,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల తీరుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో బుధవారం నాడు లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుగులోతు వీరేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సోయం బాబురావు,



తెల్లం వెంకట్రావు లు డిమాండ్ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. వీరి వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని లంబాడీలకు స్పష్టంగా అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. అన్నదమ్ముల లెక్క కలిసి మెలిసి ఉంటున్న గిరిజన తెగల మధ్య అల్లర్లు సృష్టించడం సరైనది కాదని హితవు పలికారు. జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి వస్తుందని దీనికి కోసం వర్గీకరణ చేసుకుంటే మంచిదని ఆయన సూచించారు. అంతేకాని లంబాడీలు అసలు ఎస్టీ లు కాదనడం భావ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాహుల్ నాయక్ , నరసింహ నాయక్,బాలు నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మేటి సమ్మిరెడ్డి కి ఘన నివాళులు

**-వారి చిత్రపటానికి నివాళులర్పించిన జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు.**

హుజురాబాద్ సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధికార ప్రతినిధి తుమ్మేటి సమ్మిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని వారి నివాసంలో బుధవారం రోజున జరగగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు హాజరై స్వర్గీయ తుమ్మేటి సమ్మి రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల అంబాల రాజు మాట్లాడుతూ తుమ్మేటి సమ్మిరెడ్డి కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఎన్.ఎస్.యు.ఐ యువజన కాంగ్రెస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ



మీడియా సెల్ కన్వీనర్ గా ఖాదీ బోర్డు వైస్ చైర్మన్ అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రెండు సార్లు గొప్ప అవకాశం కల్పించారని కొనియాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి లు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి స్వర్గీయ మాజీ మంత్రి ఎం సత్యనారాయణ రావు అప్పటి పౌరసరఫరాల శాఖ ప్రస్తుత రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అప్పటి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ప్రస్తుత రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు అప్పటి ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు ప్రస్తుతం మాజీ శాసనమండలి సభ్యులు తానిపర్తి జీవన్ రెడ్డి లతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న పెద్దల సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి పూర్వ కమలాపూర్ నియోజకవర్గంలో పాటు ప్రస్తుత హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ లను అభివృద్ధి చేసి ఈ ప్రాంత రైతు సోదరులకు గుండెల్లో చిరస్థాయిలో తుమ్మేటి సమ్మిరెడ్డి నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, మడిపల్లి ఇందిరమ్మ కమిటి చైర్మన్ మ్యాకమల్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య నగర్ నాయకునికి ప్రత్యేక పూజలు: దండుగులయాదగిరి

**-పాల్గొన్న కార్పొరేటర్ కుమారుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/కూకట్ పల్లి మల్కాజ్ గిరి/మలుపు సెప్టెంబర్ 03 :

గణపతి నవరాత్రులను పురస్కరించుకుని,ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ అంజయ్య నగర్ లో మణికంఠ అసోసియేషన్స్ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టిపిసిసి సెక్రెటరీ దండుగుల యాదగిరి,ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కుమారుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్, చందు యాదవ్,



ఓల్డ్ బోయిన్ పల్లి కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకరాజు ముఖ్య అతిథులుగా హాజరై వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన



కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐలిష్ ,పోచయ్య,అద్దాల శీను, తదితరులు పాల్గొన్నారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# యూరియా కొరతతో రైతులను వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక :

మన తెలంగాణలో ఏ ప్రభుత్వం వచ్చినా రైతే రాజు అని పొగుడుతలే చెబుతారు అని విశిష్ట సేవ నేషనల్ అవార్డు గ్రహీత దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు, తెలంగాణలో చూసుకుంటే గత నెల రోజుల నుండి రైతులు పంటలు వేసి యూరియా లేక ఇబ్బందులు%ప్త% ఎదుర్కొంటున్నారు మరి మహిళలు రాత్రి పగలు అనే తేడా లేకుండా రాత్రి రెండు గంటల నుండి షాపులో గోదాముల ఎదుట నిలబడి వర్షాలను లెక్కచేయకుండా నిలబడి ఉంటే



గోదాములో పనిచేసే ఆఫీసర్లు షాపులలో ఉండే షాపు యజమానులు ఇదిగో వస్తున్నాయి అదిగో వస్తున్నాయిఅని ఒక 20 రోజులు నుండి చెప్పుకుంటూ పోతున్నారు మరి ఇప్పుడు మల్ల కొత్తగా యూరియా గోదాములు దిగుతున్నాయి అని మల్ల స్టేట్మెంట్ ఇస్తున్నారు, ఈ విషయంలో మన తెలంగాణలో అన్ని జిల్లాలో యూరియా గురించి ధర్నాలు చేసే అందరిని చూస్తున్నాము ఇప్పటికైనా ప్రభుత్వం తగుచర్య తీసుకుని యూరియా తీసుకొచ్చి రైతులకు కాపాడాలని దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిమాండ్ చేసినారు

# గణేశుడికి ఘనంగా పూజలు నిర్వహించిన కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

కూకట్‌పల్లి సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి వివేకానందనగర్ డివిజన్ లోని వెంకటేశ్వరనగర్ 35 బ్లాక్ వినాయక ఉత్సవ కమిటీ, మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్, రోడ్ నంబర్ 11 లోని వినాయక మండపాలలోని వినాయకుడిని డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ ఎం.రంగారావు బుధవారం దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 35 బ్లాక్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ దగ్గర, త్రీ టెంపుల్స్ దగ్గర ఆల్విన్ కాలనీ ఫేస్ 1, ఆల్విన్ కాలనీ



ఫేస్ వన్ వినాయక నవోదయ యూత్ అసోసియేషన్, రిక్షాపుల్లర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, రామకృష్ణనగర్ మెయిన్ రోడ్ లో నవీన్, బాలకృష్ణనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి వినాయకుడికి పూజలు నిర్వహించారు. కాలనీవాసులతో కలిసి వారు విఘ్నేశ్వరునికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గణిత, సైన్స్ జిల్లా స్థాయి టాలెంట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

-విజేతలకు సర్టిఫికెట్లు ప్రధానం.

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక)

రాష్ట్రీయ ఆవిష్కార అభయాన్ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పెద్దపల్లి జిల్లా స్థాయి గణిత, సైన్స్ క్విజ్ క్లబ్ కోసం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ బుధవారం పెద్దపల్లి కేంద్రంలోని బాలికల జడ్పి. హెచ్. ఎస్.స్కూల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ పిఎం షేక్, డి.సి.ఈ.బి.సెక్రటరీ డి. హనుమంతు,మండల విద్యాధికారి టి సురేందర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అరుణ పాల్గొని ప్రశ్నా పత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన సుమారు నూట యాభై మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్ పాల్గొన్నారు. పోటీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థుల నుండి ప్రాథమికోన్నత స్థాయిలో



ఐదుగురు, సెకండరీ స్థాయిలో ఐదుగురు విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేశారు.సెకండరీ పాఠశాల స్థాయిలో బి.విక్రాంత్ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని),కే. భువన శ్రీ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పెద్దపల్లి),ఎన్.పరమేష్ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని), ఎస్.చరణ్ పీ.ఎం (జెడ్పిహెచ్ఎస్ పొత్కపల్లి),పి.అఖిల్ (టి.జి.ఎం.ఎస్.లింగాపూర్), ఎలమెంటరీ స్థాయిలో బీ.ఠాగూర్ (జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని), ఎం.సిద్ధార్థ (జడ్పిహెచ్ఎస్ వెంకటరావుపల్లి),ఎండి సాదుల్లా బడా (జెడ్పిహెచ్ఎస్ కనుకుల), సిహెచ్. చైత్ర (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పెద్దపల్లి), సిహెచ్ విజ్ఞ సాయి (టి. జి.ఎం.ఎస్.ధరియాపూర్) రాష్ట్రస్థాయి గణిత,సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి మాధవి అభినందించి,విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,మెమొంటోలు బహుకరించారు.నిర్వహించి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో గణిత ఫోరం సభ్యులు పి.హరి ప్రసాద్, అబ్దుల్ రావు,భరత్ రెడ్డి, జి. మోహన్, భౌతిక శాస్త్ర ఫోరం సభ్యులు జక్కం శ్రీనివాస్,ఆర్. రాజేశ్వరరావు,కే.జగదీశ్వర్ రెడ్డి, వంశీకృష్ణ,జీవశాస్త్ర ఫోరం సభ్యులు జి.అంజన్ కుమార్, సాధన,కె.మహిపాల్ రెడ్డి,డి. శంకరయ్య పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3:

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ బహదూర్ పల్లి, గగిల్లాపూర్ గ్రామాలలో అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు గణనాథులని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు జరుపుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, మహేందర్ యాదవ్, భారత్ కుమార్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు కొర్ర రవీందర్ నాయక్, 27వ వార్డు అధ్యక్షులు అమర్ సింగ్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, దుండిగల్ మునిసిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్, స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ తాసిల్దార్ కార్యాలయంలోని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల పై ప్రత్యేక సమావేశం.



(తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 3,)

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ రంగానికి ఏర్పాటుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం రోజున బోధన్ మండలం తాసిల్దార్ కార్యాలయం నందు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన మండల స్థాయి అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, అందరు హాజరు అయి. గ్రామ పంచాయితీ పట్టణ ఓటర్ల జాబితా సమావేశం నిర్వహించినట్లు బోధన్ తాసిల్దార్ విటల్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా అలాగే పోలింగ్ స్టేషన్ల యొక్క తుది జాబితా ప్రకటన కొరకు ఏమైనా అభ్యంతరాల స్వీకరణ గురించి సమావేశాన్ని ఏర్పాటు చేయడము జరిగిందని ఓటర్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తాసిల్దార్ విటల్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా పెద్దంపల్లి గ్రామంలో మహా అన్నప్రసాద వితరణ

హుజురాబాద్ సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక) :

జమ్మికుంట మండల పరిధిలోని పెద్దంపల్లి గ్రామం నందు గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు బద్దం రవీందర్ రెడ్డి, జిల్లాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబ సమేతంగా అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ అ గణపతి దేవుని ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని వేడుకని మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిత కుమార్, దేవేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీపాల్, అంజి, శ్రీను ,భద్రయ్య, సురేష్ , పెద్దంపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుల ఆశీస్సులు పొందిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్‌లో గణపతి ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గణనాథుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు లభించాలని ప్రార్థించారు. అనంతరం భక్తుల సేవార్థం కోసం ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మా రెడ్డి, జిన్నారం వెంకటేష్, భాస్కర్ రెడ్డి, ఆకుల బాబు, నిజాంపేట్ మాజీ కోఆప్షన్ సభ్యులు అభిషేక్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి తో పాటు స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భార్యను వేధించిన భర్తకు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.10,000/- రూల జరిమానా

ముస్తాబాద్ సెప్టెంబర్ 03(తెలంగాణ పత్రిక)

భార్యను వేధించిన భర్తకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10,000/- రూల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ బుధవారం రోజున తీర్పు వెల్లడించినట్లు ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ%ా% రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సదిమెల రామచంద్రం తన భార్య కనకవ్వను తరచూ మానసికంగా, శారీరకంగా వేధించేవాడని తెలిపారు. మద్యం సేవించి గొడవలు పెట్టడంతో పాటు 2016 డిసెంబర్ 2న ఉదయం 6 గంటల సమయంలో భార్యను దారుణంగా కొట్టాడని,టార్చ్‌లైట్‌తో దాడి చేసి గాయాలు చేశాడని తెలిపారు.వేధింపులు భరించలేక బాధితురాలు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,పోలీసులు నిందితుడు సదిమెల రామచంద్రం పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. అనంతరం అప్పటి ఎస్.ఐలు చిట్టిబాబు,ప్రవీణ్ చార్జ్‌షీట్ దాఖలు చేశారు.ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించగా,ఎస్.ఐ గణేష్,సీఎంస్ ఎస్.ఐ శ్రవణ్,కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ తో పాటు 12 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.నిందితుడు రామచంద్రం పై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి ప్రవీణ్ మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించినట్లు ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ గుంజేడు ముసలమ్మను దర్శించుకున్న ఎంపీ పోరిక బలరాం నాయక్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడా మండల కేంద్రం పరిధిలోని, గుంజేడు గ్రామంలోని శ్రీ గుంజేడు ముసలమ్మ దేవాలయం ను సందర్శించి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న, కేంద్ర మాజీ మంత్రి, మహబుబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. ఈ కార్యక్రమంలో తెలంగాణ రూరల్ డెవలప్ మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, లావణ్య వెంకన్న, నరేందర్, బొల్లు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాముడి అవతారంలో గణనాథుడు దర్శనం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక



రామచంద్రపురం డివిజన్ అశోక్ నగర్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల ఆరో రోజు సందర్భంగా గణనాథుడిని దశావతారాలలో ఒకటైన రాముడి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. రాముడి వేషధారణలో గణనాథుడు భక్తులకు దర్శనమిస్తూ ఆనందభాష్పాలు కురిపించారు.విశేష అలంకరణతో నిండిన గణనాథుని రూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి క్యూలైన్‌లలో నిలబడి స్వామి ఆశీర్వచనాలు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## గణనాధుడి దీవెనలతో మహా అన్నదానం



పాలకుర్తి,తొర్రూరు (తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొనసాగిస్తూ ప్రతి ఏడాది అభివృద్ధి చెందుతున్నట్లు కమిటీ మెంబర్ పవన్ తెలిపారు.కాలనీవాసుల సహకారంతో విజయవంతంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో మహిళలు ప్రతిరోజూ భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యం సమర్పిస్తున్నారు. గణనాధుడి ఆశీర్వాదంతో అందరూ సుఖసంతోషాలతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివేక్,సంజయ్,నవనీత్, రాజేష్,శివరామ్,కార్తీక్,బన్నీ,రామన్, విష్ణు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిలో సమస్య పరిష్కారం



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట. ఆగస్టు. 3 (తెలంగాణ పత్రిక):

చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో భూ సమస్యలు చాలా ఉన్నాయి. రెవిన్యూ సదస్సులో పెట్టుకున్న ఆర్జీలకు పరిష్కార దిశగా బుధవారం ఖాజాపూర్ లో శంకరమ్మ కు చెందిన తొమ్మిది గంటల భూమి. గత ఆరు సంవత్సరాల నుంచి వేరొకరి పేరు మీద.నమోదు కావడంతో రైతుబంధు రాక పోవడంతో ఆ రైతు బాధ వారణాతీతం. గత ప్రభుత్వం హాయంలో ఎన్నిసార్లు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తులు ఇచ్చినప్పటికీ ఫలితం లేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయం లోనైనా తమ సమస్య పరిష్కారం అవుతుందేమోనన్న సందేహంతో భూభారతి గ్రామ గ్రామ సభలు పెట్టగా,తనకున్న 9 గంటల భూమి వేరొకరి పైన పడడంతో, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూభారతి లో ఈ సమస్య పరిష్కారమైందని ఆ కుటుంబం సంతోషం వ్యక్తం చేశారు.ఈ సమస్య పరిష్కారం చూపినందుకు ఆమె ఆనందానికి అవధులు లేవు. నా భూమి నాకు ఇప్పిచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఆర్డీవో రమాదేవికి, చిన్నశంకరంపేట తహసిల్దార్ మాలతికి ఆర్ఐ. రాజుకు. రెవెన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయుల యొక్క సేవలు మార్గదర్శనం

-మండల విద్యాధికారి ప్రభాకర్




వెల్గటూర్ సెప్టెంబర్ 03(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండలంలోని పాశిగామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సంపత్ మరియు ఉపాధ్యాయుడు మహేష్ సొంత ఖర్చులతో (10,000) రూపాయలతో ఏర్పాటు చేసిన పాఠశాల నేమ్ బోర్డు ప్రారంభించి, వారిని అభినందించారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్నమైన కార్యక్రమాలను చేపడుతూ పిల్లలు యొక్క భవిష్యత్తుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ఎంత అభినందించిన తక్కువేనని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నందయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ ,ఉపాధ్యాయులు మహేష్, సిఆర్పి వెంకటేష్, గ్రామ పెద్దలు బార్పాటి జనార్ధన్ గోపతి నరేష్, పందిగిరి రమేష్, అజయ్, అభిషేక్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుపట్ల గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం... డాక్టరు యోషిత, గారి ఆధ్వర్యంలో

వాజేడు తెలంగాణ పత్రిక సెప్టెంబరు 3.

వాజేడు మండల కేంద్రంలో ని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మాతా శిశు సంరక్షణ సంచార వైద్య అధికారి డాక్టర్ యోషిత, గారి ఆధ్వర్యంలో చంద్రుపట్ల

గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ ఆరోగ్య శిబిరం నందు 60 మందిని పరీక్షించి చికిత్స చేయడం జరిగినది వర్షాభావ పరిస్థితులు, తేమ వాతావరణం, గోదావరి వరదలు వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ నీటి కాలుష్యం ఆహార కాలుష్యం ఈగల వలన వచ్చే టైపాయిడ్ వంటి జ్వరాలు రాకుండా కాచి చల్లార్చిన నీరు, వేడి వేడి ఆహార




పదార్థాలు, పండ్లు కూరగాయలు నీటిలో కడిగి తర్వాత మాత్రమే తినాలని తెలియజేశారు మన పరిసర ప్రాంతాలలో అనగా ఇంటి లోపల ఇంటి బయట రోడ్ల వెంట రోడ్డు పక్కన నీటి నిలువలు ఉంటే దోమలు వృద్ధి చెంది మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయి కనుక దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని తెలియజేశారు నలుగురు జరపీడుతలను గుర్తించి చికిత్స చేయడం జరిగినది ఎటువంటి మలేరియాగా నిర్ధారణ కాలేదు గర్భవతులు బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంచి పోషక విలువలు ఆహారం తీసుకోవాలని కాన్పుకు సిద్ధంగా ఉన్న గర్భవతులు సుఖ ప్రసాదం కోసం chc ఎటునాగారం వెళ్లాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ యోషిత గారు, నర్సింగ్ ఆఫీసర్ అనూష గారు, ఏఎన్ఎం సుమలత, గారు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

-శ్రీనగర్ గణేష్ నవరాత్రుల మహా మండపం ఏర్పాటు ఒక ప్రత్యేకత -

కోదాడ : సెప్టెంబర్ 03

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం పుణ్యకార్యం కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు కోదాడ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. బుధవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్నా మాజీ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు



చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, కమిటీ సభ్యులు బత్తినేని హనుమంతరావు, భూసాని మల్లారెడ్డి, కొత్త రఘుపతి, ప్రసాద్, భూపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రసాద్, వీరారెడ్డి, లక్ష్మయ్య, కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల్లో నానో యూరియా వాడాలి

-నానో యూరియా వాడండి.. భూసారాన్ని కాపాడండి: జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద

వరంగల్ జిల్లా సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక

ఉద్యాన పంటల్లో నానో యూరియా వినియోగించి భూసారాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం గీసుగొండ మండలంలో డ్రోన్ ద్వారా తిమ్మాపురం శ్రీకాంత్ వరకాయ తోటలో (నానోయూరియా ) పచికారీ చేయించడం జరిగింది. క్షేత్ర ప్రదర్శనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గోని రైతులకు ఉద్యాన పంటల్లో నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, తీగ జాతి కూరగాయలైన సోర్ట్, బీర్ కాండోర్, దొండ, దోస, పొట్ల, బోడకాకర్ తదితర పంటల్లో ఈదశలో నేలపై మొత్తం పరుచుకొని ఉండడం వల్ల డ్రోన్ సాయంతో నానోయూరియా స్ప్రే చేయడం వల్ల నత్రజని వినియోగ సామర్థ్యం పెరిగి మొక్క ఎదుగుదల జరిగి అధిక దిగుబడులు పొందవచ్చని, దీనికి బదులుగా "ఘన రూపంలో ఉన్న యూరియా బస్తాలు వాడితే



మొక్కకు సరిగా అందక ఎక్కువగా పృథా అవుతుందని అన్నారు. శాశ్వత్ తీగజాతి కూరగాయల సాగులో పందిళ్ళా పైన పోషకాలు పురుగు మందుల పిచికారీ చేయడం, సాధారాణ స్ప్రేయర్స్ తో కష్టంతో కూడిన పనియని, అదే డ్రోన్ ద్వారా సులభంగా ఎకర విస్తీర్ణంనకు 10 నిమిషాల్లో పిచికారి చేయచ్చునని అన్నారు.అరటి, బొప్పాయి, మొనగ లాంటి ఎక్కువ ఎత్తి పెరిగే ఉద్యాన పంటల్లో డ్రోన్ ద్వారా పోషకారమైన నానో యారియా పిచికారి చేసుకోవచ్చునని అన్నారు . నానో యూరియా అనేది నత్రజనిని మొక్కలకు మరింత సమర్థవంతంగా అందించే అంజనే ద్రవ ఎరువని, దీన్ని సమర్థవంతంగా పంటల చురుకైన పెరుగుదల దశలో లీటర్ మీటర్ నీటికి 2–4మి.లీ. చొప్పున కలిపి ఆకులపై పాచికారి చేయాలి. నానో యూరియా చిన్న కణాల రూపంలో ఉడటం వల్ల మొక్కలు వేగంగా, సులభంగా గ్రహిస్తాయని, మొక్కలు బాగా ఎదిగి నాణ్యమైన దిగుబడులు వస్తాయని,. ఇంతే కాకుండా వాము, భూ కాలుష్యం పర్యావరణానికి ఎటువంటి నష్టం ఉండదని అన్నారు.ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే నానో యూరియా వాడిన రైతులు మిగిలిన రైతులతో వారి అనుభవాలను పంచుకొని ఉద్యాన పంటల సాగులో పెద్దఎత్తున నానోయూరియా వాడకాన్ని ప్రోత్సహించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, తహసీల్దార్ రియాజుద్దీన్, ఉద్యాన అధికారి తిరుపతి, ఎంఈఓ హరిప్రసాద్, హెచ్ఈఓ వేణు, ఏఈఓ రజని, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండల అధికారులపై ఎంపీ బలరాం నాయక్ ఆగ్రహం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం భూపతిపేట, గుంజేడు గ్రామాలమధ్య గత నాలుగు సంవత్సరాల క్రితం రోడ్ మధ్యలో నిర్మించిన బ్రిడ్జి, పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేయక పోవడం, చేసిన పనులు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రయాణికులకు, అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని, మానుకోట పార్లమెంట్ సభ్యులు పోరిక బాలరాం నాయక్ దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన పార్లమెంట్



సభ్యులు అట్టి బ్రిడ్జ్ ను సందర్శించి, సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరితగతిగా పనులు పూర్తిచేయవలసిందిగా ఆదేశాలు జారి చేశారు. అధికారులు సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభిస్తామని, ప్రజలందరికి అందుబాటులోకి వచ్చేలా రోడ్, బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్, జిల్లా నాయకులు అమరేందర్ రెడ్డి, వెంగంపేట, భూపతిపేట మాజీ సర్పంచ్లు కట్ల భవాని విష్ణు, ఆవుల కవిత అశోక్, మండల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెసరి శివ, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, హెచ్చు శివ, మండల మల్లేష్, వాంకుడోత్ చందులాల్, వాడిక వెంకన్న, బొంత ముత్తయ్య, గుగులోత్ రమేష్ పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లిస్తాం

- రైతులు అధైర్య పడొద్దంటూ భరోసా ఇచ్చిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక):

రైతులు అధైర్య పడవద్దని నష్ట పోయిన పలు పంటలకు ప్రభుత్వం తరుపున నష్ట పరిహారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. సోమవారం జిల్లాలోని కుకునూరుపల్లి మండలం మంగోలు గ్రామ శివారులోగల మిషన్ భగీరథ గ్రిడ్ ప్రాంతంలో దాదాపు ఉదయం 11:30 గంటల సమయంలో అనుకోకుండా ప్రీ క్లోరినేషన్ విభాగం లో క్లోరిన్ వాయువు వెలువడడంతో సమీపంలో ఉన్న పలు పంటలపైన ఆ వాయువు పలు ఎకరాల్లో వ్యాప్తి చెంది వరి, పత్తి, ఇతర పంటలు ముడత రావడం జరిగిందని ఆయా పంటల రైతుల ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు బుదవారం జిల్లా కలెక్టర్ నష్టపోయిన పంటలను మిషన్ భగీరథ గ్రిడ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నష్టపోయిన పంట వివరాలు మరియు రైతుల వివరాలను ఫొటోలు, వీడియో తీసి పూర్తి సమాచారం అత్యంత పారదర్శకంగా



సేకరించాలని డిఏఓ స్వరూప రాణి మరియు మండల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎవ్వరు అధైర్య పడవద్దని ... అందరికీ న్యాయం జరిగేలా నష్టపోయిన ప్రాంతం పంట, రైతుల వివరాలు మొత్తం అధికారులకు తెలిపి పేరు నమోదు చేసుకోవాలని... అట్టి పూర్తి వివరాలను పై అధికారులకు అందజేస్తామని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం మంజూరు చేస్తుందని తెలిపారు. మిషన్ భగీరథ గ్రిడ్ లో ఎలా ప్రమాదం జరిగిందో పూర్తి వివరాలను మిషన్ భగీరథ ఏస్ఈ వెంకట్ రెడ్డి కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. మిషన్ భగీరథ అధికారులు ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని ఈలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. అనంతరం మిషన్ భగీరథ కార్యాలయం గ్రిడ్ ద్వారా నీటిని శుద్ధి చేసి ఏ ఏ ప్రాంతాలకు పంపిణి చేస్తున్నారనే విషయాలను అధికారులు కలెక్టర్ కి వివరించారు. ప్రజలకు రోజు స్వచ్ఛమైన తాగు నీరు అందించడం ముఖ్యమైన వీధి అని సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్, ఏంపిడిఓ, పోలీస్, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు ఉన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం






**-కేసీఆర్ బిడ్డ కవిత కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించింది**
**-కాళేశ్వరం స్కాం విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ విధానాలు పాటిస్తోంది**
**-ఫార్ములా ఈ రేస్ స్కాం, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాంపై సీబీఐ విచారణకు సిద్ధమా?**
**-కష్టపడే వాళ్లకు పదవులు దక్కుతాయనడానికి రామచంద్రరావే నిదర్శనం**
**-బీజేపీ అభ్యర్థిని ఎంపీటీసీగా గెలిపించే గ్రామానికి రూ.5 లక్షల నజరానా**
**-బీజేపీ జడ్పీటీసీని గెలిపించే మండలానికి రూ.10 లక్షల నజరానా**
**-9వ తరగతి విద్యార్థులకు కూడా త్వరలోనే సైకిళ్లను ఇస్తా**
**-పంచాయతీలకు నయాపైసా ఇయ్యకుండా 20 నెలలు పాలించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దే**
**-కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు జరపాలనుకుంటున్నారు**
**-కామారెడ్డి డిక్లరేషన్ లో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పనేలేదు**
**-వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతాం.**
**-కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3 :**

ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేసీఆర్ బిడ్డ కవిత కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించిందన్నారు. కాళేశ్వరం విచారణ విషయంలో కాంగ్రెస్ పార్టీ డబుల్ గేమ్ ఆడుతోందన్నారు. అసెంబ్లీలో సీబీఐ విచారణ చేయాలని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం... హైకోర్టులో మాత్రం సరైన వాదనలు విన్పించకుండా బీఆర్ఎస్ కు రిలీఫ్ వచ్చేలా చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు చేసిన స్కాంల విషయంలో ఎడతెరిపి లేని విచారణలతో జాప్యం చేస్తూ దోషులు తప్పించుకునేలా చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై నివేదిక వచ్చినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఈ అంశంతోపాటు ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ కేసు, గొర్రెల స్కాం కేసులను సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు. నక్సలిజం ఫిలాసఫీ అని రేవంత్ రెడ్డి మాట్లాడితే కాంగ్రెస్ కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి దానికి అనుకూలంగా మాట్లాడటం విడ్డూరమన్నారు. నక్సలైట్లు కాల్చి చంపిన కాంగ్రెస్ నేతల కుటుంబ సభ్యులైన శ్రీధర్ బాబు, పర్ణికారెడ్డి నక్సలిజం ఫిలాసఫీని ఆమోదిస్తారా? అని ప్రశ్నించారు. నక్సలైట్ల విషయంలో కేంద్రం వెరీ క్లియర్ గా ఉందని, వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని అంతమొందించి తీరుతామని ఉద్ఘాటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా పగ్గాలు చేపట్టాక తొలిసారి కరీంనగర్ కు విచ్చేసిన నూతన అధ్యక్షులు రామచంద్రావుకు బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా కరీంనగర్ లోని కొండా సత్యలక్ష్మి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపీ స్టేట్ చీఫ్ ఎన్. రామచంద్రరావు పార్టీకి చేసిన సేవలు, త్యాగాలు, ప్రజల కోసం చేసిన పోరాటాలు అనేకం. కష్టపడి పనిచేస్తే పదవులు దక్కుతాయనడానికి రామచంద్రరావు ఉదాహరణ. ఎంతో మంది కార్యకర్తలు అరెస్టైతే కోర్టుల్లో వాదించి వారిని విడిపించిన నాయకుడు రామచంద్రరావు. బీజేపీలో అద్భుతమైన లీగల్ టీం ఉంది. కాంగ్రెస్ కు సరైన లీగల్ టీం లేదు కాబట్టే అన్నింట్లోనూ ఫెయిలవుతున్నారు. రామచంద్రరావు అధ్యక్షుడు కావడం కార్యకర్తల్లో విశ్వాసం ఏర్పడింది. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రామచంద్రరావు నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం. రామచంద్రావు ఆధ్వర్యంలో గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడం తథ్యం.బీఆర్ఎస్ పార్టీ పేరెత్తితే జనం అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీతో కుమ్మక్కై వత్తాసు పలుకుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలిపించి రామచంద్రరావుకు అప్పగిస్తా. పోటీ చేసే అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సింబల్ పై పోటీ చేసే బీజేపీ అభ్యర్థులను గెలిపించండి. ఏ గ్రామంలోనైతే బీజేపీ అభ్యర్థిని ఎంపీటీసీగా గెలిపించుకుంటారో... ఆ గ్రామానికి 5 లక్షల రూపాయలు ఇస్తా. ఏ మండలంలోనైతే బీజేపీ అభ్యర్థిని జడ్పీటీసీని గెలిపించుకుంటారో ఆ మండలానికి 10 లక్షలు ఇస్తా. దీంతోపాటు మొన్నటి దాకా సర్కార్ స్కూళ్లలో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసినం. బీజేపీని గెలిపించిన వెంటనే 9వ తరగతి విద్యార్థులకు కూడా త్వరలోనే సైకిళ్లను ఇస్తా. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 1 నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇస్తా. తెలంగాణలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయి. 20 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క పైసా ఇయ్యని ప్రభుత్వం ఈ దేశంలో తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుంది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సర్పంచులు చేసిన పనులకు కూడా బిల్లులు ఇవ్వకుండా మోసం చేసింది. కేంద్ర నిధుల కోసమే స్థానిక సంస్థలు నిర్వహించాలనుకుంటున్నారు. ఆ నిధులను దొబ్బి పోవడానికే సీఎం ఈ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మోదీ నిధులిస్తున్నారు కాబట్టి ఆయన వారసులుగా పోటీ చేస్తున్న బీజేపీ కార్యకర్తలను గెలిపించాలని ప్రజలను కోరుతున్నా. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చే లేదు. ఇండ్లు లేక జనం అల్లాడుతున్నరు. కేంద్ర నిధులు దారి మళ్లుతున్నాయి. 6 గ్యారంటీలపై చర్చ లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు లేక విద్యార్థులు అల్లాడుతున్నరు. ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయి రోగులు బాధ పడుతున్నరు. ఉద్యోగులు అనేక సమస్యలతో బాధపడుతున్నరు. వీటిపై అసలు అసెంబ్లీలో చర్చలే జరగడం లేదు. ప్రజా సమస్యలపై చర్చించకుండా ప్రజల దారి మళ్లించేందుకు అసెంబ్లీలో కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలాడుతున్నాయి. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాలని మొట్టమొదట డిమాండ్ చేసింది నేనే. 20 నెలలుగా విచారణ చేయకుండా కేసును నీరుగార్చిన చరిత్ర కాంగ్రెస్ దే. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికతో సంబంధం లేకుండా ఎందుకు సీబీఐ విచారణ జరపాలని లేఖ రాయడం లేదు? కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు, అధికారుల ఇండ్లపై దాడుల్లో వందల, వేల కోట్ల రూపాయల ఆస్తులు బయటపడ్డాయి... జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై చర్యలేవి? యాక్షన్ టేకెన్ రిపోర్ట్(ఏటీఆర్) ఏది? సీబీఐకి ఇచ్చి చేతులు దులుపుకుని కోర్టులో సరైన వాదనలు విన్పించకుండా కేసును నీరుగార్చి కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాలనే కుట్రలు చేస్తారా? కాళేశ్వరంపై వాదనలు విన్పించడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలైమంది. కాళేశ్వరం అవినీతి, అక్రమాలపై నేరుగా ఆధారాలు చూపుతూ సీబీఐ విచారణ కోసం లేఖ రాస్తే హైకోర్టులో కేసీఆర్ కు రిలీఫ్ వచ్చేదే కాదు... అట్లా రాయకుండా రెండేండ్లుగా ఎందుకు జాప్యం చేసి కేసును నీరుగార్చారు. ఏదేమైనా కాళేశ్వరం స్కాం బాధ్యులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపైనా జస్టిస్ మదన్ బి.లోకుర్ కమిషన్ నివేదిక ఇచ్చింది కదా? ఆ రిపోర్ట్ పై ఇప్పటిదాకా ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఆ రిపోర్ట్ ను ఎందుకు దాచిపెట్టారు? బీఆర్ఎస్ నుండి ఎన్ని పైసలు తీసుకున్నరు?.. సీబీఐ జరపాలని లేఖ ఎందుకు రాయడం లేదు? కోర్టు ఎక్కడా ఈ స్కాంపై సీబీఐ విచారణ వద్దని చెప్పలేదు కదా? గొర్రెల స్కాంలో సూత్రధారులపై చర్యలేవి? వందల కోట్ల అవినీతి బయటపడ్డా ఇంకా ఎందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదు? వాళ్లను కాపాడుతున్నందుకు ఎన్ని వందల కోట్ల ముడుపులు ముట్టాయి? సీబీఐ విచారణ ఎందుకు జరిపి ప్రజాధనాన్ని దోచుకున్న దొంగలను ఎందుకు జైలుకు పంపడం లేదు? వాళ్ల ఆస్తులను ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదు?,ఫార్ములా ఈ రేస్ స్కాం పేరుతో ప్రతిసారి ట్విట్టర్ టిల్లును విచారణకు పిలిచి డ్రామాలాడుతున్నారే తప్ప చర్యలేవి? తప్పు జరిగిందని, అవినీతి జరిగిందని మీరే అనేకసార్లు చెప్పారు కదా? ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఈ స్కాంలో విదేశీ సంస్థ పాత్ర ఉంది కదా? మరి ఈ కేసును సీబీఐ విచారణ ఎందుకు ఇవ్వడం లేదు? ఫోన్ ట్యాపింగ్ కేసును డైలీ సీరియల్ లా రెండేండ్ల నుండి ఎందుకు డ్రామాలాడుతున్నట్లు? పెద్దాయన (కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్ రావు వాంగ్మూలమిచ్చారు కదా? తండ్రీ కొడుకు కలిసి వేల కుటుంబాల జీవితాలను నాశనం చేశారు కదా? మరి వాళ్లపై చర్యలేవి? ఈ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు, విదేశీ సంస్థలు ఇమిడి ఉన్నాయి కదా? కేంద్ర పెద్దల, జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు మీరే చెప్పారు కదా? మరి ఈ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వడం లేదు? విదేశాల నుండి నువ్వు రాకపోతే ప్రభాకర్ రావు ఆస్తులు జప్తు చేస్తామని కోర్టులో వాదించిన ప్రభుత్వం ప్రభాకర్ రావు వచ్చాక ఎందుకు వదిలేసినట్లు? ఇన్ని స్కాంలు జరిగితే విచారణ చేయకుండా, కాళేశ్వరం అంశాన్ని దారి మళ్లించడానికి కాంగ్రెస్ లోని కొందరు నాయకులు బీఆర్ఎస్ తో కుమ్మక్కై కవిత అంశాన్ని తెరమీదకు తెచ్చి పార్టీ అంతర్గత అంశంపై చర్చ జరిగేలా చేస్తున్నారు... ప్రజలకు కావాల్సింది ఇవా? వాళ్ల సమస్యలు పరిష్కారంపై ద్రుష్టి పెట్టకుండా, బీఆర్ఎస్ స్కాంలపై విచారణ జరిపి దోషులను జైలుకు పంపకుండా కవిత పేరుతో డ్రామాలాడుతున్నారు. ఈ డ్రామాలతోనే స్థానిక సంస్థల్లో పోటీ చేసి గెలవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ చూస్తున్నాయి. కాళేశ్వరం స్కాంపై సీబీఐ విచారణ చేసేందుకు సిద్ధమైందని తెలిసింది. వెంటనే ఆ స్కాంకు సంబంధించిన ఆధారాలు సీబీఐకి అందించాలి. అట్లాకాకుండా బీఆర్ఎస్ ను కాపాడేందుకు కావాలనే కోర్టులో బలహీన వాదనలు చేయడం సరికాదు.. అందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై రామచంద్రరావు ఆధ్వర్యంలో గల్లీగల్లీలో ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నాం.. వరదల్లో కామారెడ్డి కొట్టుకుపోయింది. అట్లాగే కాంగ్రెస్ చేసిన కామారెడ్డి డిక్లరేషన్ కూడా ఆ వరదల్లోనే కొట్టుకుపోయింది. ఎందుకంటే కామారెడ్డి డిక్లరేషన్ లో 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తామనే ప్రస్తావనే లేదు. 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అసెంబ్లీలో మాత్రం 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు చేసి గవర్నర్ కు పంపింది.... ప్రజలకు మీ సంగతి అర్థమైంది. మీకు దమ్ముంటే లోకల్ బాడీ ఎన్నికలు జరపండి. ప్రజలు మీ సంగతి చూసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎన్నికలు తప్పించుకోవడానికే బిల్లుల పేరుతో జాప్యం చేస్తున్నారు. 10.బీఆర్ఎస్ చేసిన అవినీతి స్కాంలన్నింట్లోనూ బాధ్యులుపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్ తో కాంగ్రెస్ పెద్దలు లాలూచీ పడటమే. అందుకే విచారణల పేరుతో జాప్యం చేస్తున్నారు. దొంగలు దొరకకుండా ఆధారాలు మాయం చేసే అవకాశం ఇస్తున్నారు. కోర్టుల్లో సరైన ఆధారాలు సమర్పించకుండా, గట్టిగా వాదనలు చేయకుండా కేసును వీక్ చేస్తూ దోషులను కాపాడుతున్నారు. అందుకు ప్రతిఫలంగా కాంగ్రెస్ 6 గ్యారంటీలు, 420 హామీలపై ప్రజల్లో చర్చ జరగకుండా కాంగ్రెస్ కు సహకరిస్తూ బీఆర్ఎస్ రోజుకో డ్రామాలాడుతోంది. ఇంకెన్నాళ్లీ లాలూచీ డ్రామాలు?.. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. నక్సలిజం ఓ ఫిలాసఫీ (సిద్ధాంతం) అని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి అనుకూలంగా మాట్లాడుతుంటే ఏమనాలి? తుపాకీ పట్టి అమాయకులను, ఆదివాసీ బిడ్డలను చంపడం సిద్ధాంతమా? అడ్డొచ్చిన పోలీసులను మందు పాతరలు పెట్టి చంపడమే నక్సలిజం సిద్దాంతమా? నుదిటిపై తుపాకీ పెట్టి కాలుస్తుంటే వాళ్లతో చర్చలు జరపాలా? కాంగ్రెస్ నేతలను కాల్చి చంపిన చిట్టెం నర్సిరెడ్డి మనవరాలు పర్ణికారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. అట్లాగే శ్రీపాదరావును కాల్చి చంపారు. ఆయన కొడుకు శ్రీధర్ బాబు నక్సలైట్ల ఫిలాసఫీకి మద్దతిస్తారా? రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను తుపాకీ గొట్టంతో కూలుస్తామంటే ఊరుకుందామా? జాతీయ జెండాలను తగలబెట్టి నల్లా జెండాలను ఎగరేసే నక్సలైట్ల ఫిలాసఫీకి మద్దతిస్తారా? ప్రభుత్వంలో నక్సలైట్ల తుపాకీ గొట్టానికి స్థానం లేదు. అందుకే వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతాం. అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ఆదివాసీ గూడెంలకు, తండాలకు, మారుమూల పల్లెలకు అందిస్తాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు మల్క కొమరయ్య, అంజిరెడ్డిలను గెలిపించేందుకు మేమంతా కష్టపడ్డాం. బీజేపీ కార్యకర్తల కమిట్ మెంట్, మొండి పట్టుదల, కసితోనే ఈ గెలుపు సాధ్యమైంది. రామచంద్రరావు ఈ బాధ్యత అప్పగించినా కష్టపడి పనిచేసేందుకు సిద్ధం. మీ నాయకత్వంలో పనిచేస్తూ తెలంగాణలో కాషాయ జెండా ఎగరేసేలా చేద్దాం. నక్సలైట్ల విషయంలో మా లైన్లు వెరీ క్లియర్. వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతాం. అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ఆదివాసీ గూడెంలకు, తండాలకు, మారుమూల పల్లెలకు అందిస్తాం. రామచంద్రరావు ఏ బాధ్యత అప్పగించినా కష్టపడి పనిచేసేందుకు సిద్ధం. మీ నాయకత్వంలో పనిచేస్తూ తెలంగాణలో కాషాయ జెండా ఎగరేసేలా చేద్దాం. కార్యకర్తలారా... మీ అందరినీ గెలిపించుకునే బాధ్యత నాది. అట్లాగే గెలిసే అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తాం. సర్వే చేస్తున్నాం. ఇందులో వర్గాలకు తావు లేదు. అట్లాగే కష్టపడి పనిచేసే కార్యకర్తలు గెలిచే అవకాశం లేకపోతే పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులిచ్చి న్యాయం చేస్తాం. అని అన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**దుబ్బాక, సెప్టెంబర్03(తెలంగాణ పత్రిక):**



మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. సంఘటన సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజిపేట వార్డుకు చెందిన భూరు మల్లేశం (61) పురుగుల మందు తాగి సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దుబ్బాక పోలీసులు తెలిపారు.

## అరూరులో గ్రామంలో. గణేష్ యూత్ సభ్యులకు 5000 రూపాయలు విరాళం అందజేత.

**-డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి విరాళాధాత.**



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 3.**

వలిగొండ మండలం పరిధిలోని ఆరూరు గ్రామంలో కెనరా బ్యాంకు దగ్గర గణేష్ యూత్ సభ్యులకు 5000 రూపాయలు సొంత నిధులు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి విరాళం అందజేసినారు. గణేష్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన అనదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మరియు గణేష్ యూత్ సభ్యులు జాడ నవీన్ చిలకమర్రి శ్రీను రెబ్బాన్ నరేష్ బుర్ర శ్రీకర్ తుమ్మల మురళి నరసింహచారి సాయిబాబ బుర్ర మల్లేశం రాజు బత్తిని నాగేష్ తదితరులు పాల్గొన్నారు. యూత్ సభ్యులు మీడియా ద్వారా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

## ఎస్టీ జాబితా నుంచి తొలగించాలానడం సరికాదు

**-ఏఐబిఎస్ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్.**



**సదాశివనగర్,సెప్టెంబర్3(తెలంగాణ పత్రిక):**

బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కొంతమంది ఆదివాసీ నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం సరికాదని సదాశివనగర్ మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి మాలోత్ విజయకుమార్ పేర్కొన్నారు.బుధవారం అయన మాట్లాడుతూ...ఆదివాసి నాయకులు స్వలాభం కోసం గిరిజనుల మధ్య తగాదాలు పెట్టొద్దని సూచించారు.బంజారా నాయకుల మీద చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని కోరారు.బంజారాలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ ఏఐబిఎస్ ప్రధాన కార్యదర్శి రమేష్,మండల సలహాదారుడు ప్రేమ్ కుమార్,నాయకులు రమేష్ ఉన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

**బిక్నూర్, సెప్టెంబర్ 3 ( తెలంగాణ దినపత్రిక )**



బిక్కనూర్ పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు ఘనంగా జరిగాయి. గణేష్ పూజ పూర్తయిన తర్వాత గణేష్ నిమజ్జన యాత్ర పెద్ద ఎత్తున నిర్వహించారు పిల్లలందరూ కలిసి కోలాటాలతో చిందులు వేస్తూ గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు అందరూ కలిసి పిల్లలతో సందడి చేస్తూ క్రమ పద్ధతిలో గణేష్ నిమజ్జనాన్ని కొనసాగించారు. పిల్లలకు పర్యావరణహితాన్ని బోధిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించే గణేష్ ప్రతిమలను పూజించాలని టీచర్లు పిల్లలకు తెలియజేశారు. గత ఆరు సంవత్సరాలుగా సిద్ధార్థ విద్యాలయ ఆధ్వర్యంలో పర్యావరణహితాన్ని కోరే మట్టి గణపతిని మాత్రమే పూజిస్తున్నామని సమాజంలో మేము కూడా మా వంతు పాత్ర పోషిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, మోహన్ రవి బాబు టీచర్లందరూ పాలుపంచుకున్నారు.

# కరీంనగర్ జిల్లా బీజేపీ అడ్డా

**-బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3:**

కరీంనగర్ జిల్లా పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శుల సమ్మేళనం లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున కార్యకర్తలు రావడం, భారతీయ జనతా పార్టీ పెరుగుతోందనడానికి నిదర్శనమని కరీంనగర్ జిల్లా ఇప్పుడు బీజేపీ అడ్డాగా మారిందిఅన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, జిల్లా పరిషత్ లు, వార్డు మెంబర్లు అన్నింటిలోనూ బీజేపీ విజయం సాధిస్తుందని కరీంనగర్ జిల్లా రాజకీయ చైతన్యం కలిగిన గడ్డ. భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు , మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు , ప్రస్తుతం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లాంటి గొప్పనాయకులను అందించిన గడ్డ అని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఇక్కడి ప్రజలు గమనిస్తున్నారు, అర్థం చేసుకుంటున్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో జాతీయ రహదారులు అభివృద్ధి చెందాయి. కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారి విస్తరణ.. దాదాపు రూ. 2 వేల కోట్లతో జరుగుతోంది.రాష్ట్రంలో రైల్వేలు, రోడ్ల నిర్మాణాల అభివృద్ధి కూడా కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే సాధ్యమైంది. గ్రామీణ ప్రాంతాలకు 73, 74వ సవరణల ప్రకారం కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు అందిస్తోంది.గత 11 ఏళ్లలో మోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సుమారు రూ.12 లక్షల కోట్లు నిధులు ఇచ్చింది.కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ు రెండూ కేంద్రం ఏం ఇస్తోందంటూ తప్పుడు ప్రచారం చేస్తూ, తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అన్నదమ్ముల్లాంటివి%ొా% అవినీతికి కవలపిల్లలు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు



నిర్మాణంలో అవినీతి జరిగిందని, ఆ పార్టీకి చెందిన కుటుంబ సభ్యులే, ఎమ్మెల్సీలే బయటపెడుతున్నారు. అవినీతి సొమ్మును పంచుకోవడంలో విభేదాలు తలెత్తడంతో ఈ విషయాలు చెబుతున్నారు.తెలంగాణ వచ్చిన తర్వాత ఒక కుటుంబం మాత్రమే బాగుపడింది. కానీ కాళేశ్వరం, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టుల నిర్వాసితులకు ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి, జిల్లాకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఏమాత్రం న్యాయం చేయలేదు.శాతవాహన యూనివర్సిటీలో ఎల్ఎల్బీ క్లాసులు మూసేస్తే, స్థానిక ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించి . బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, లా మినిస్టర్‌తో మాట్లాడి, తిరిగి లా క్లాసులు ప్రారంభం అయ్యేలా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితి. కోట్లాది రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. జాబ్ క్యాలెండర్ ప్రకటించినా, ఎక్కడా నోటిఫికేషన్లు లేవు. ఉద్యోగాలివ్వడం లేదు. గతంలో బీఆర్ఎస్ మోసం చేసింది, ఇప్పుడు కాంగ్రెస్ మోసం చేస్తోంది. యువ, రైతు, బీసీ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లు చేశామని కాంగ్రెస్ చెబుతోంది. కానీ అమలు చేయడం లేదు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దారుణంగా తయారైంది. ప్రజల్లో మొహం చూపెట్టలేక.. పార్టీ నాయకులు కాకుండా, రాష్ట్ర ఇంచార్జ్‌లతో పాదయాత్ర చేయాల్సిన స్థితి వచ్చింది.సీఎం రేవంత్ రెడ్డి 50 సార్లు ఢిల్లీకి వెళ్లి వచ్చారు. కానీ తెలంగాణలో పరిపాలనను గాలికొదిలేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతో హైకోర్టులో పిటిషన్ వేసి ఎన్నికలు వాయిదా వేయమని అడిగింది.బీఆర్ఎస్ పార్టీ బండారం బయటపడింది. ఆ పార్టీలో నాయకులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు.గతంలో ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇచ్చారు. కానీ రెండు పార్టీలతోనూ మేలు జరగలేదు. ఇప్పుడు ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. గ్రామాగ్రామాన, పల్లెపల్లెకి వెళ్లి మోదీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 20 వేల మందికి పైగా విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేశారు.తెలంగాణలో అవినీతిరహిత, అభివృద్ధితో కూడిన ప్రభుత్వం కావాలి. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నా, ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది కేవలం బీజేపీ మాత్రమే. బీఆర్ఎస్ పార్టీ దోచుకుంది, ఇక దోచుకోవడానికి ఏమీ మిగల్లేదనేలా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు. తెలంగాణలో ఉద్యోగులకు జీతాలు సకాలంలో రావడం లేదు. డీఏలు, పీఆర్సీ బకాయిలు చెల్లించడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవో 317కు వ్యతిరేకంగా పోరాడి బండి సంజయ్ కుమార్ జైలుకెళ్ళి టీచర్లకు న్యాయం చేశారు. అందుకే ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించారు. బీజేపీ మాత్రమే ప్రజల కోసం పోరాడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, పాలనా లోపాలపై బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుంది.తెలంగాణలో మార్పు రావాలి. బీజేపీ అధికారంలోకి రావాలి. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తెలంగాణలో కూడా రావడం ఖాయం.రాబోయే స్థానిక సంస్థల నుండి మున్సిపల్ ఎన్నికల వరకు, మున్సిపల్ నుండి అసెంబ్లీ ఎన్నికల వరకు ు 2028లో తెలంగాణలో బీజేపీ విజయం ఖాయం. అని అన్నారు.

# రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఉత్తమ్ దంపతులు

**-మొగలాయికోట మాజీ సర్పంచ్ లింగా రాఘవరెడ్డి**

**అనంతగిరి : సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక)**

ఉన్నత ఆశయంతో నిర్మించి తలపెట్టిన రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకంతో ఎంతోమంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లకు రైతుల పక్షాన మొగలాయికోట మాజీ సర్పంచ్ లింగ రాఘవరెడ్డి ఓ ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.54 కోట్ల వ్యయంతో మంగళవారం రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపనతో అనంతగిరి మండల అన్నదాతల కలల సహకారం అవుతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తు,సంబురాలు చేసుకుంటున్నారనీ అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంకల్పం,కృషిని అన్ని వర్గాలు పొగుడుతున్నాయనీ,సంతోషంతో ఉత్తమ్ దంపతులకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ద్వారా అనంతగిరి మండలంలోని 7 గ్రామాలలో సుమారు 5000 ఎకరాలు,కోదాడ మండలంలోని 3 గ్రామాల పరిధిలో 1781 ఎకరాలు మొత్తం 5000 ఎకరాలు తీవ్రకరవు వచ్చిన పాలేరు వాగు నుండి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడం వెనక స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కృషి ఎంతో ఉందని అన్నారు.రైతుల పక్షాన ఉత్తమ్ దంపతులు చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమాలతో ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు.2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉత్తంకుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతి శాంతినగర్ లిఫ్ట్ ని ప్రారంభించారన్నారు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ పనిచేయడం లేదనే నెపంతో నిర్వీర్యం చేసి రైతుల



ఉసురు పోసుకుందన్నారు.రైతుల పక్షపాతి అపర భగీరథుడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిరిగి అధికారం వచ్చిన వెంటనే సాగునీటి కష్టాలు తీర్చి రైతులు సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో రైతులు ఎన్నో ఏండ్లుగా పడుతున్న కష్టానికి రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకంతో ఫలితం దక్కుతుందన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**- వైద్య సేవలపై ఆరా... రోగులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం.**

**- జిల్లా కలెక్టర్ హైమవతి.**

**దుబ్బాక, సెప్టెంబర్03(తెలంగాణ పత్రిక):**

తొగుట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమవతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. 30 కి పైగా ఓపి ఉన్నారని రోజు ఆసుపత్రికి పేషంట్ లు తాకిడి బాగా ఉంటుందని మెడికల్ ఆఫీసర్ రాధా కృష్ణ కలెక్టర్ కి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, సీజనల్ వ్యాధులకు సంబంధించి చికిత్స, ఇంటిలో దోమలు ఉండకుండా జాగ్రత్త చర్యలు తెలపాలని సూచించారు. అనంతరం ల్యాబ్ కు వెళ్లి ఎన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. టీ హబ్ కి పంపిన శాంపిల్స్ రిజల్ట్ గూర్చి ఆరా తీశారు. జ్వరాలు తగ్గని వారికి డెంగ్యూ ఇతర పరీక్షల



కొరకు టి హబ్ కి పంపిస్తున్నామని పంపిన మరుసటి రోజే రిజల్ట్స్ వస్తాయని ల్యాబ్ టెక్నీషియన్ కలెక్టర్ కి తెలిపారు. ఆయుష్ వైద్యాన్ని మెరుగుపరచాలని ఆయుష్ డాక్టర్ నీ ఆదేశించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలని, జిల్లా మొత్తం ఉద్యోగులతో, మెగా ప్లాంటేషన్ డ్రైవ్ రోజు మొక్కలు నాటాలని అధికారులకు తెలిపారు.అనంతరం మండలంలోనీ తుక్కపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన గ్రామ పంచాయతీ ఇంటి



నిర్మాణాలు స్లాబ్ లెవెల్ కి వచ్చాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారు మహమ్మద్ బుజీ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. మరుగుదొడ్డి ఇంటి లోపల కాకుండా బయట నిర్మించుకోవాలని సూచించారు. 600 స్క్వేర్ ఫీట్ మాత్రం మించకుండా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మండలంలో వందశాతం గ్రౌండింగ్ అయిన ఇండ్లు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ శ్రీకాంత్, ఏంపిఓ శ్యామల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గంభీరావుపేటలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**-కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ ద్వారా కోటి 96 లక్షలు అందజేత**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ గాయత్రి ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున తాహసిల్దార్ మారుతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు మండలంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 94 సీఎంఆర్ఎఫ్ 56 మొత్తం ఒక కోటి 96 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఏఎంసీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ మాట్లాడుతూ రాష్ట్రంలో



కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్ లాంటి పలు పథకాలు అమలు చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని తెలిపారు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి కృషి చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్



కేకే మహేందర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిరి శెట్టి తిరుపతి, బిసి సంక్షేమ సంఘ అధికార ప్రతినిధి పర్ష హన్మండ్లు, ఏఎంసి వైస్ చైర్మన్ అంజిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల తో పాటు మహిళలు మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గణేష్ మండపాలను ఏర్పాటు చేసిన యువత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలవాలి

కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 3 ( తెలంగాణ దినపత్రిక )

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా యువత గణేష్ మండపాలను ఏర్పాటు చేసి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాయని అదే విధంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలవాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న గణేష్ మండపాల నిర్వాహకులను యువతను ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ యువత రక్తదానం పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని రక్తదానం చేయడం అంటే ఇతరుల ప్రాణాలను కాపాడడం మాత్రమే కాకుండా మన ప్రాణాలను కూడా కాపాడుకోవడమే అనే విషయాన్ని యువత



గుర్తించాలని అన్నారు.రక్తదానం చేసే వారిలో గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు రావని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేయడం జరిగిందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతులైన యువత రక్తదానం చేయడానికి అవకాశం ఉంటుందని గణేష్ మండపాలను ఏర్పాటు చేసిన యువజన సంఘాలు యువత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని,కనీసం 30 మంది రక్తదాతలు ఉన్నట్లయితే రక్తదాన శిబిరాలను వారి యొక్క గణేష్ మండపం వద్దనే ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను వారి యొక్క యువజన సంఘాల పేరు మీద ఇవ్వడానికి కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలనుకునే గణేష్ మండపాల నిర్వాహకులు 9492874006,88973 49872 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

# గణనాథుల సన్నిధిలో వెలిచాల..

**-అన్నదాన కార్యక్రమాలు.. ప్రత్యేక పూజలు..**
**-గణనాధులకు వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక పూజలు ..**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3:

బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు గణనాధుని సన్నిధిలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరీంనగర్లో పలు వినాయక మండపాలను ఉదయం నుంచి రాత్రి వరకు విస్తృతంగా సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.రాంనగర్లోని శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి అభయ్ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతిష్టించిన విగ్రహం వద్ద ఆలయ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్నీ రాజేందర్ రావు ప్రారంభించారు. అనంతరం బుట్టి రాజారం కాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా అయోధ్య నగర్ లో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూల కృష్ణారెడ్డి బహూకరించిన వంట సామాగ్రిని అయోధ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు రాజేందర్ రావు అందజేశారు. కరీంనగర్ లోని భరత్ టాకీస్ చౌరస్తా, పద్మశాలి వీధిలో వినాయకుడికి రాజేందర్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలి వీధిలో అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం



గాంధీ రోడ్డు లో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరలివచ్చిన భక్తులు మహిళలకు రాజేందర్రావు దగ్గర నుండి భోజనాన్ని వడ్డించారు. శివనగర్ చింతకుంట లో పలుచోట్ల గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయాచోట్ల వినాయక మండపల నిర్వాహకులు స్థానికులు ప్రజలు పెద్ద ఎత్తున వెలిచాల రాజేందర్రావుకు ఘన స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు. చింతకుంటలో షెడ్డు నిర్మాణానికి రాజేందర్ రావు భూమి పూజ.. చింతకుంట లో గణేష్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహం ఏర్పాటు కోసం చేపట్టిన అదనపు షెడ్డు నిర్మాణానికి బుధవారం



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పూజ చేశారు. ఈ సందర్భంగా అక్కడ గణేష్ యూత్ క్లబ్ నిర్వాహకులు షెడ్డు నిర్మాణానికి సహకరించాలని రాజేందర్రావును కోరారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు సానుకూలంగా స్పందించారు. షెడ్డు నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గణేష్ యూత్ క్లబ్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుపు మోహన్, సోమిరెడ్డి సత్యనారాయణరెడ్డి సల్వాజి తిరుపతి, కంకణల అనిల్ కుమార్, శ్రావణ్ నాయక్, గుర్రం సత్యం గౌడ్, శంకర్, రాచకొండ మహేందర్ హరిష, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపూర్ వినాయక మండపం వద్ద కుంకుమ పూజలు

**-ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాదాన్ని ప్రారంభించిన ఎస్సై సాయి కృష్ణ..**
**-భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు..**

చిగురుమామిడి,సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక):

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు.అర్చకులు గంగు మురళీ శర్మ చేతుల మీదుగా కుంకుమ పూజ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పంటలు బాగా పండాలని వర్షాలు సమృద్ధి కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిగురుమామిడి ఎస్ఐ రేణికుంట సాయికృష్ణ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్సైని శాలువా కప్పి నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.శాంతియుత వాతావరణంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా భక్తి మార్గంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని యువతకు ఎస్ఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపం అధ్యక్షులు శ్యామకూర సంపత్ రెడ్డి,మాజీసర్పంచ్ శ్యామకూర



శారద,గోగురి మురారిరెడ్డి,సంపత్ రెడ్డి,సంజీవ రెడ్డి,మాధవరెడ్డి, మూసుకుల రాజిరెడ్డి,రవీందరెడ్డి,సంధి శ్రీనివాస్ రెడ్డి,మలేషం,కిష్టారెడ్డి, మహీందర్ రెడ్డి,బండ సత్తయ్య గుప్తా,బండ సంపత్ గుప్తా,సుధాకర్ గుప్తా,రాజేశం గుప్తా,గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మొద్దుల చెరువు లో గుర్తుతెలియని శవం లభ్యం

మునగాల : సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక)



మునగాల మండలం మొద్దుల చెరువులో గుర్తు తెలియని శవం సుమారు 30బి35 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం మునగాల మండలం మొద్దులచెరువు స్టేజ్ వద్ద గల చెరువు నందు పడి ఉన్నాడు.శరీరం పై బ్లాక్ బ్రౌన్ కలర్ ఫుల్ షర్ట్ దానిపై బ్లూ అడ్డు, నిలువు గీతలు ఉన్నాయ్, లోపల గ్రీన్ కలర్ టీ షర్ట్ కలిగి ఉన్నాడు, మీడియం పర్సనాల్టీ, 5.3 ఎత్తు ఉన్నాడు, కుడి చేతికి తాయిత్త కట్టిఉంది. సుంతి చేసి, చిన్న గడ్డం ఉంది.ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ మునగాల ఎస్సై 8712686048, మునగాల సీఐ87126 86011 లను సంప్రదించగలరని ప్రకటనలో తెలిపారు.

## మానవత్వాన్ని చాటుకున్న రైతన్న

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక 3



అమరచింత మండల కేంద్రంలో బుధవారం యూనియన్ బ్యాంకు లో మేనేజరును పంట రుణమాఫీ పై సమాచారం అడగడానికి వెల్లిన కొండన్నానే రైతుకు ఐదు తులాల బంగారము దొరికింది అందులో భాగంగానే అతడు నేరుగా వెల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ కి రామకృష్ణకు అందజేశారు దొరికిన బంగారాన్ని నిస్వార్థంగా సీసీ కెమెరాల్లో పరిశీలించి నిజమైన యజమానికి అప్పగిస్తామని కొండన్నకు యూనియన్ బ్యాంక్ మేనేజర్ హామీ ఇచ్చారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మునగాల -ప్రతినిది, సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక)



మునగాల మండలం మొద్దులు చెరువు సమీపంలో గల చెరువులో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గుర్తించినట్లు మునగాల ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్థానికులు గమనించి సమాచారం అందించినట్లు తెలిపారు. మృతుని వయస్సు సుమారుగా 40 సంవత్సరాలు ఉండవచ్చునన్నారు. ఈతకు వెళ్ళి మృతి చెందారా, లేక ఎవరైనా హత్య చేసి చెరువులో వదిలి వెళ్ళారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శరీరం పై బ్లాక్ బ్రౌన్ కలర్ ఫుల్ షర్ట్ దానిపై బ్లూ అడ్డు, నిలువు గీతలు ఉన్నాయ్, లోపల గ్రీన్ కలర్ టీ షర్ట్ కలిగి ఉన్నాడు, చేతికి తాయిత్త కట్టిఉంది. సుంతి చేసి, చిన్న గడ్డం ఉందని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు మునగాల ఎస్ఐ - 8712686048, సిఐ - 87126 86011 లను సంప్రదించగలరని తెలిపారు.

## నేడు సీఎం ఎల్లారెడ్డి కామారెడ్డికి రాక

కామారెడ్డి, సెప్టెంబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు బేగంపేట ఎయిర్పోర్ట్ నుంచి హెలికాప్టర్లో బయలుదేరి లింగంపేట మండలం మోతే గ్రామానికి 11:30 కు చేరుకుంటారు. 11:45 కి లింగంపేట మండలం లింగంపల్లి కుర్దు వద్ద ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న ఆర్ అండ్ బి బ్రిడ్జిని పరిశీలిస్తారు. 12:15 కి లింగంపేట మండలం బురిగిద్ద వద్ద భారీ వర్షానికి పాడైన పంటలను పరిశీలిస్తారు. అక్కడి నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెల్లి జి ఆర్ కాలనీలో పర్యటిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు లంచ్ తర్వాత 2:20కి జిల్లా అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తారు. 3:05 కి తిరిగి హెలికాప్టర్లో కామారెడ్డి నుంచి బేగంపేట్ కు బయలుదేరి వెళ్తారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## ఘనంగా కుంకుమ పూజలు అన్నప్రసాద కార్యక్రమం

**-మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ప్రతిష్ఠితమైన వినాయకుడి విగ్రహం వద్ద బుధవారం నాడు మహిళలు కుంకుమ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గణనాధుని ఆశీస్సులు పొందారు.మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు నిర్వహించారు. దాదాపు 100 మంది మహిళలు పురోహితుల నేతృత్వంలో ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, సమృద్ధిగా పంటలు పండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉండాలని మనసారా పూజలు చేశామన్నారు.భక్తి పారవశ్యంలో పూజలు నిర్వహించిన మహిళలు, కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడంలో సహకరించిన సంఘ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంఘ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం మండలంలో ఆధ్యాత్మికతతో నిండిన విశిష్టమైన వేడుకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యవర్గం సభ్యులు యువకులు మహిళలు కుల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## అక్రమంగా అనుమతి లేకుండా పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత

కోదాడ : సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక )

అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఖమ్మం జిల్లాలోని వైరా చుట్టుపక్కల గ్రామాలలో రైతుల వద్ద 10 పశువులను కొనుగోలు చేసి అట్టి పశువులను బొలెరో గూడ్స్ వాహనం టీఎస్ -04-యు బి-6731వాహనములో ఎక్కించుకొని, వాటిని తాళ్ళతో క్రూరముగా బంధించి, ఎలాంటి నీరు, మేత లేకుండా, పశువుల అధికారి ఉత్తర్వులు లేకుండా కోదాడ సంతకు తీసుకొని వెళ్తుండగా బుధవారం తెల్వారుజామున 5, గంటల సమయంలో రామాపురం క్రాస్ రోడ్డు వద్ద పట్టుకొని వాహనంపై, వాహన డ్రైవరు అయిన బాలెబోయిన వీరబాబు తండ్రి విశ్వనాథం , వయస్సు 27 సం, కులం: గౌడ్, వృత్తి , గుడిబండ గ్రామం కోదాడ మండలం అను అతని మీద, పశువులు కొనుగోలుదారుడు ఆవిడ వెంకన్న మరియు వాహనం ఓనర్ పై మరియు పశువుల వ్యాపారి పై కేసు నమోదు చేయడం జరిగిందని కోదాడ రూరల్ ఎస్సై సిహెచ్.గోపాల్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఏ. బ్లాక్ అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ బి .బ్లాక్ నాలుగో గల్లీలో ఏ. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వినాయకుడి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ. ప్రసాద్ రావు. ఎల్లారెడ్డి. ఓబుల్ రెడ్డి. నాయుడు. నరసింహారెడ్డి. దయాకర్.చంద్ర మౌళి. శ్రీనివాస్. గణేష్ యాదవ్. విజయ్ తదితరులు పాల్గొన్నారు..

## మనస్థాపానికి గురై ఒకరి ఆత్మహత్య

ముధోల్,03సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని కోట్ గల్లీకి చెందిన కొడగంటి రాజేశ్వర్ (35) అనే వ్యక్తి మనస్థాపానికి గు రై ఇంటి ఆవరణలో ఉరేసుకు ని ఆత్మహత్య చేసుకున్నట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివ రాల ప్రకారం మృతుడు రాజే శ్వర్ భార్యతో గొడవ పడేవాడు. దీంతో గత మూడు నెలల నుండి భార్య గ్రామంలో వేరే కాలనీలో ఇంట్లో అద్దెకు తీసుకొని ఉంటుంది . భార్య కాపురానికి రాకపోవడంతో మనస్థాపానికి గురై ఉరేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. మృతునికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## వర్మ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

జగిత్యాల పట్టణం,(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 03





జగిత్యాల పట్టణంలో సంతోష్ నగర్ కాలనీ, శ్రీరామ చౌరస్తా నందు గల వర్మ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణకు కార్యక్రమం కు జగిత్యాల పట్టణంలో గల ప్రజలు అధిక సంఖ్యలో పాలొగొన్నారు.వర్మ బాయ్స్ యూత్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నప్రసాద వితరణ కార్యక్రమనికి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని,ఆ గానానాధుడు అందరిని చల్లగా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్మ బాయ్స్ యూత్ సభ్యులు, మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమన్ని విజవంతం చేసారు.

# పత్తిపై 11% దిగుమతి సుఖం తగ్గింపు నోటిఫికేషన్ రద్దు చేయాలి

-రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సరిపడా యూరియాను సరఫరా చేయాలి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 03:

పెబ్బేరు మండలంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా లో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 11 శాతానికి తగ్గించడము ఖండిస్తూ ఈరోజు పెబ్బేరు తాసిల్దారుకి దిగుమతి సుంకాన్ని విధించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇతర దేశాలలో పండించిన పత్తిని మన దేశంలో అమ్ముకోవడానికి దిగుమతి సుంకాన్ని తగ్గించడం పట్ల కేంద్ర ప్రభుత్వం మన దేశ రైతులపై కేంద్ర ప్రభుత్వం కక్షగట్టి మన రైతులు నష్టపోయే విధంగా కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్నది. మన దేశ పత్తి రైతులు గిట్టుబాటు ధరలు లేక ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకుంటే మన బీజేపీ ప్రభుత్వం మన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఇతర దేశాల్లో పండించే పంటలను మన



దేశాల్లో అమ్ముకోవడానికి దిగుమతి సుంకాన్ని తగ్గించడం పట్ల సంయుక్త కిసాన్ మోర్చా తీవ్రంగా ఖండిస్తున్నది వెంటనే దిగుమతి సుఖాన్ని యధావిధిగా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 19 ఆగస్టు 2025న కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11శాతం దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. అమెరికా సామ్రాజ్యవాదుల ఒత్తిళ్లకు లొంగి ఈ నిర్ణయం చేయడం వలన రైతాంగం తీవ్రమైన ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. దీనిని వ్యతిరేకించవలసిన అవసరం ఉన్నది. దీనితోపాటు పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు 10,075 రూపాయలు నిర్ణయించాలి. సంపూర్ణ రుణమాఫీ చేయాలి. రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలి. రైతు సభల్లో చేసిన తీర్మానాల మీద సంతకాలను చేయించి వాటిని స్థానిక గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్/గ్రామ పంచాయతీ కార్యదర్శికు అందజేసాము. ఆ ప్రతులను రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశ ప్రధానమంత్రికి పంపించాలి. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తగినంత యూరియాను పంపకుండా సగం, సగం పంపించడం వల్ల రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడింది కనుక వెంటనే సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం పంపించాలని సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలోసిపిఐ పెబ్బేరు మండల కార్యదర్శి సహదేవు, మండల సిపిఐ నాయకులు శాంతమూర్తి, పెద్ద మౌలాలి, నరసింహ,ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వలుగు మాను బలరాం, కేశవర్ధన్ నాయుడు, మైనద్దీన్, వెంకటయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎస్పి

కామారెడ్డి ,సెప్టెంబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఈనెల 4 వ తేదీ గురువారం నాడు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటించనున్న జిల్లాలోని వివిధ ప్రాంతాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్. తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ వద్ద ముఖ్యమంత్రి హెలిక్యాప్టర్ దిగేందుకు ఏర్పాటుచేసిన హెలిపాడ్ ను పరిశీలించి ఇన్చార్జిలుగా చూసుకోవాలని ఆర్డీవో కామారెడ్డి మరియ తహసిల్దార్ తాడ్వాయి లకు సూచించారు. అనంతరం లింగంపేట్ మండలంలో లో దెబ్బతిన్న లింగంపల్లి కుర్దు వంతెనను పరిశీలించి ముఖ్యమంత్రి వచ్చే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని, వరద వల్ల బ్రిడ్జి కి కలిగిన డామేజ్ ను గా చూపించేలా బాధ్యతలు చూసుకోవాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డికి సూచించారు. లింగంపేట్ మండలం బుడిగిడా గ్రామంలో దెబ్బతిన్న వరి



పంటను పరిశీలించి ముఖ్యమంత్రికి జిల్లాలో నష్టపోయిన పంటల వివరాలు తెలపాలని వ్యవసాయ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కామారెడ్డి పట్టణంలోని జి ఆర్ కాలనీలో పర్యటించి సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి నిర్వహించనున్న జిల్లా అధికారులతో వరదలపై సమీక్ష, ఫోటో ఎగ్జిబిషన్, ఏర్పాట్లను



పరిశీలించి పరిశీలించి ముఖ్యమంత్రి కార్యక్రమం సాఫీగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్,ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దోమకొండలో మురికి కాలువలను శుభ్రం చేయించిన ఎంపీడీవో

కామారెడ్డి, సెప్టెంబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ ఊరడమ్మ వీధిలో మురికి కాలువలు చెత్తాచెదారాన్ని పరిశుభ్రత చేయించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాజీ జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ఊరడమ్మ వీధిలో గత వారం రోజుల క్రితం భారీ వర్షాలు కురవడం వల్ల మురికి కాల్వలో పెరికియున్న చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ సిబ్బందితో పరిశుభ్రత చేయించిన



ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ వారి వెంట మాజీ జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ఉండి వాటిని పరిశీలించి మరియు ఇండ్లు కూలిపోవడం ఇంటిలోకి నీరు వచ్చడం ద్వారా ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కు ఇందిరమ్మ కమిటీ మెంబర్ సీతారాం మధుకు వినతి పత్రం కాలనీవాసులు అందజేశారు. అదే గల్లీలో వినాయకుని ఏర్పాటు చేయడం ద్వారా ఆ వినాయకుని దర్శించుకున్న ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీతారం మధు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# 2.5 లక్షల ఎకరాల్లో పంట నష్టం

-రాష్ట్రానికి వరద సాయం అందించండి : కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

న్యూఢిల్లీ ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా 2.5 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తెలంగాణ వరద నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం నాడిక్కడ కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఈ భేటీలో ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ సెక్రెటరీ రఘునందన్ రావు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ లో రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే తెలంగాణలో ప్రస్తుతం యూరియా కొరత కారణంగా నెలకొన్న పరిస్థితులను తుమ్మల.. కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.తెలంగాణలో ఇప్పటివరకు 71,985 మంది రైతులు 63,567 హెక్టార్లలో పామాయిల్ సాగుచేస్తున్నారన్నారు. 2025-26 సంవత్సరంలో మరో 50 వేల ఎకరాల్లో సాగుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కి తుమ్మల వివరించారు. ఈ నేపథ్యంలో దిగుమతి సుంకం సమస్యగా మారిందని తెలిపారు. అందువల్ల ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపును పున్ణపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ. 25000 కనీస మద్ధతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి కోరారు. తద్వారా రాష్ట్రంలో పామాయిల్ సాగు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని వివరించారు. అలాగే న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ (ఎన్‌బీఎస్) స్కీం కింద ఫాస్పరస్, పొటాషియంపై రాయితీని పెంచాలని కోరారు. యూరియాతో సమానంగా ధరల సమతుల్యత పాటించాలని తుమ్మల నాగేశ్వర రావు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరారు. ఇది రైతులకు ఎంతో మేలు చేస్తుందని.. భూమి సారాన్ని కాపాడటానికి అవకాశం ఉంటుందని వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, ప్రభావాలు రైతులపై పడకుండా ఉండాలంటే.. రాయితీని పెంచడం ఉత్తమమైన మార్గమని అభిప్రాయపడ్డారు. అలాగే తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి జిల్లాలను ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ జిల్లాల్లో రైతులు వర్షాధార పంటలను పండిస్తున్నారని.. పరిమితమైన మౌలిక సదుపాయాల కారణంగా.. తక్కువ దిగుబడి వస్తోందని వివరించారు. ఈ జిల్లాలను పీఎండీడీకేవై పథకంలో చేర్చడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తి పెరగడంతోపాటు.. రైతులకు మేలు జరుగుతుందని మంత్రి వివరించారు. వ్యవసాయ యంత్రాలపై 12 శాతం జీఎస్టీ తెలంగాణ రైతులకు ఆర్థిక భారాన్ని పెంచుతోందని కేంద్రమంత్రికి వివరించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారని మంత్రి వెల్లడించారు. కేంద్రం నిర్లక్ష్యంతోనే దేశమంతా యూరియా కొరత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో దేశవ్యాప్తంగా యూరియా కొరత సమస్యగా మారిందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు విమర్శించారు. యూరియా సరైన సమయానికి రాకపోవడం వల్ల తెలంగాణ రైతాంగం ఆందోళనలో ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. వేరే దేశాల నుంచి సమయానికి తగ్గట్లుగా యూరియా దిగుమతి చేసుకోవడంలో కేంద్ర వైఫల్యం చెందిందని, ఆ ప్రభావం తెలంగాణపైనా ఉందని చెప్పారు. భౌగోళికపరంగా తెలంగాణలో పంటలకు సెప్టెంబర్ 5 లోపు ఎరువులు చాలా అవసరం అన్నారు. ఇందుకు తగ్గట్లుగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కి 11 లక్షలు మెట్రిక్ టన్నులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. అయితే, 9.8 లక్షల మెట్రిక్ టన్నులు ఇస్తామని కేంద్రం తెలిపిందని, అందులోనూ ఇప్పటి వరకు కేవలం 5.20 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందిందని వివరించారు.రాష్ట్రం లో బ్లాక్ మార్కెట్‌కు ఆస్కారం లేదుకేంద్ర ప్రభుత్వం ఆరోపిస్తున్నట్లు తెలంగాణ లో యూరియా బ్లాక్ మార్కెట్ కి ఆస్కారం లేదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. యూరియాకు సంబంధించి జిల్లా కలెక్టర్ల వద్ద పూర్తి సమాచారం ఉంటుందని తెలిపారు. యూరియా సమస్య ఒక్క తెలంగాణలోనే కాదని.. దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉందని కేంద్రం గుర్తించాలన్నారు. చైనా నుంచి ఎర్ర సముద్రం మీదుగా వచ్చే యూరియా రాకపోవడం, దేశీయంగా ఉత్పత్తి పెంచకపోవడం వల్ల యూరియా కొరత ఏర్పడిందని పేర్కొన్నారు. రామగుండంలో నాలుగు నెలలుగా ఉత్పత్తి లేదని, ఇంకా 15 రోజుల వరకు ఉత్పత్తి జరిగే పరిస్థితి లేదని అన్నారు. తెలంగాణాలో భారీ వర్షాల ప్రాథమిక అంచనా ప్రకారం 2.5 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ మంత్రిని కోరతామన్నారు. గత వరదల విషయంలోనూ కేంద్రం సాయం చేయలేదని గుర్తు చేశారు. అలాగే, కొత్తగూడెం ఎయిర్ పోర్టు, ఇతర అంశాలపై కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com